అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

వరంగల్

12 పేజీలు | శనివారం 09 ఆగస్టు 2023 | www.navatelangana.com

నిజాయితీ, నిబద్ధతతే పునాదులుగా పయనం

- ప్రజల దృష్టితోనే వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు
- ప్రజాస్వామ్యం, లౌకికవిలువలకు కట్టుబడే వార్తాకథనాలు
- ఆర్థికంగా, అట్టడుగున్నుప్రజల గొంతుకగా నిలుస్తున్న వెలుగుదీపిక
- నవ వసంతంలోకి నవతెలంగాణ

నవతెలంగాణ - వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి

నేటి పరిస్థితుల్లో మీడియా కొంతపుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు పత్రికలంటే జనం గొంతును వినిపించి.. పాలకుల మెడలు వంచి ప్రజాస్వామ్య, లౌకికవిలువలకు రక్షణ కవచంగా నిలిచాయి. ఆ రోజుల నుంచి గుక్కతిప్పు కోలేనంత వేగంగా, పాత్రికేయత కంటే పెట్టుబడిదే పైచేయిగా మారిన మీడియా రంగం కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. తమ బొక్కసాల్లో మూలుగుతున్న మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మృగ్యం చేస్తున్న రోజులకు తీసుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' అన్న నినాదంతో 40ఏండ్లపైబడి ప్రజల గొంతుకను వినిపించిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 'అనుదినం.. జనస్వరం' అంటూ స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'గా బయలుదేరి జనం గొంతుకగా నిలుస్తోంది. ఆర్థికంగా, అట్టడుగు నున్న ప్రజల గొంతును వినిపిస్తూ నేడు 8 వసంతాలు పూర్తి చేసుకుంది. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరల పైనా పాలకులు టాక్స్‌లు పెంచారు. దీంతో పత్రికలు ముద్రించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగు తుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే 'అనుదినం.. జనం స్వరం' అన్న ధ్యేయంతో 'నవతెలంగాణ' పురోగమిస్తోంది. ఎలాంటి సెన్సేషనలిజానికీ స్పేస్ ఇవ్వకుండా వార్తలను యథాతథంగా ప్రజల దృష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు అందిస్తోంది. ప్రజలు, శ్రేయోభిలాషుల మన్ననలు పొందుతూ 'నవతెలంగాణ' ప్రస్థానం సాగిస్తోంది.

పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలి

నవతెలంగాణ-చెన్నారావు పేట



దేశంలో పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చెన్నారావు పేట మండల కార్యదర్శి నవీన్ల స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఎమ్మార్వోకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరాల ధరలు నియంత్రించడంలో విఫలం అవుతూ ప్రజలపై బారాలుమోపుతున్నాయని ఆయన అన్నారు, రేషన్ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల నిత్యవసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా అకాలవర్షం వల్ల నష్టపోయిన రైతులకు పూర్తయి నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని తక్షణమే మళ్లీ సర్వే చేసి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నిరుద్యోగ నిర్మూలనకు ఖాళీగా ఉన్న ఉద్యోగపోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పేదలందరికీ పార్టీలకతీతంగా గహలక్ష్మి పథకం అమలు చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మొగులోజు శారద, పరికి మధుకర్, పోగుల అశోక్, కుక్కల సతీష్, లెవిల్, కౌసల్య కేసు భద్ర ఆరు ఉషారాణి బస్కి అలివేలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వరంగల్ తూర్పు టికెట్‌కు డాక్టర్ వన్నాల వెంకటరమణ దరఖాస్తు

నవతెలంగాణ-మట్టెవాడ



వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగేందుకు మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు కుమారుడు, బిజెపి నాయకుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఎల్ఏ అభ్యర్థుల దరఖాస్తుల నమోదు కేంద్రంలో వరంగల్ తూర్పు నుండి అవకాశం కల్పించాల్సిందిగా శుక్రవారం దరఖాస్తు సమర్పించారు. చార్మినార్ వద్దగల భాగ్యలక్ష్మీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పార్టీ కార్యాలయానికి వెళ్లి వరంగల్ తూర్పు బిజెపి నాయకులతో కలిసి దరఖాస్తులు సమర్పించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబం మొదటినుండి బీజేపీ పార్టీలో పనిచేస్తొందని, తనతండ్రి వన్నాల శ్రీరాములువర్ధన్నపేట మాజీ ఎంఎల్ఏగా, పార్టీ కోసం వివిధ రాష్ట్రాల్లో ఎంతో కాలంగా సేవచేస్తున్నారని అన్నారు. వరంగల్ తూర్పులో బీసీలు మెజారిటీగా ఉన్నారని, పద్మశాలీలు గెలుపోటములు ప్రభావితం చేస్తారని అదే సామాజిక వర్గానికి చెందిన తనకు బిజెపి తూర్పు అభ్యర్థిగా అవకాశం తూర్పులో కాషాయం జెండా ఎగురవేస్తావని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కనుకుంట్ల రంజిత్, మాదాసు రాజు, మార్టిన్ లూథర్, ఇనుముల అరుణ్, గోవింద్ సింగ్, మోహనాచారి, ఉపేందర్, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని పోలుకమ్మ చెరువు,కొత్త చెరువు, బైరోని కుంట, అవ్వగారి చెరువు లలో శుక్రవారం 1,30,500 ఉచిత చేప పిల్లలను స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు వదిలారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి కేసీఆర్ , వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్ వీరితో పాటు వార్డు సభ్యులు నూనే యాకాంతం, గూగులోత్ వీరన్న, కొండ వెంకటేశ్వర్లు, నీరటి వెంకటేశ్వర్లు, నీరటి పాపయ్య, నీరటి రాజు, అలువాల రాజు, నూనే రాంచందర్, బి అర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఇస్లావత్ హరీష్, యూత్ నాయకులు అజయ్, ప్రశాంత్, భరత్ తదితరులు ఉన్నారు.

పేదవాడి ఆరోగ్యానికి ధీమా సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ-ఖానాపురం



నియోజకవర్గంలోని ప్రతి పేదవాడి ఆరోగ్యానికి అండగా సీఎంరిలీఫ్ ఫండ్ ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం నర్సంపేట క్యాంపు కార్యాలయంలో మండలంలోని దబీర్ పేట గ్రామానికి చెందిన ఆకారపు కిష్టయ్య కు 80 వేల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారిందని అన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చు అని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు (లేదా) ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ఉప సర్పంచ్, తదితరులు ఉన్నారు.

అంతరించిపోతున్న రైతు నేస్తాలు

జీవవైవిధ్యానికి ఎసరు
ఉనికి కోల్పోతున్న కీటకాలు, పక్షిజాతులు
ప్రమాదకరంగా మానవ మనుగడ





నవతెలంగాణ-రాయపర్తి

మారుతున్న మానవ జీవనవిధానంతో జీవ వైవిధ్యానికి ఎసరు వస్తోంది. కొన్ని జాతులు వేటగాళ్ల బారి నుంచి కనుమరుగవుతుంటే మరికొన్ని సహజ ఆవాసాలు క్షీణించడం, మితిమీరిన పురుగుమందులు ఆధునిక సమాచారం వ్యవస్థల కారణంగా కనిపించకుండా పోతున్నాయి. చీమ, పేడ పురుగు, సీతాకోక చిలుక, నక్క, ఉడుము ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో జీవులుమనకు తెలియకుండానే మానవ ప్రయోజనకారులుగా ఉన్నాయి. అంతరిస్తున్న పలు జీవులజాబితా మానవమనుగడకు ముంపు తెచ్చి పెడుతోంది. ఉనికి కోల్పోతున్న జీవజాతులపై ఈ వారం రీతిలో..

క్షీణించబోతున్న వానపాములు..

వానపాములు నాగలిమాదిరిగా భూమిలోపలి సారాన్ని గుల్ల చేసి పోషకాలతో అభివృద్ధి చేస్తాయి. కొన్నినేలపై పొరల్లో ఉండి కంపోస్టును తయారుచేస్తాయి. ఇవినేలను బొరియలు చేయడం వల్ల నీటి నిల్వ చేసుకునే శక్తి గణనీయంగా పెరగడమే కాకుండా గాలి, నీరు సులభంగా ప్రసారమవుతుంది.వానపాము విసర్జనకాలంలో నత్రజని సహజంగా ఉంటుంది. రసాయనిక ఎరువులు,పురుగుమందుల వాడకం పెరిగి నేలలో వానపాములు క్షీణిస్తున్నాయి. తద్వారా నేలకు అవసరమయ్యే జీవ ద్రవ్యం అందక అవి చౌడుబారి గట్టిపడి పోతున్నాయి. భవిష్యత్తుతరాలకు వానపాములను పుస్తకాల్లో చూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

తూనీగా నీ జాడ ఎక్కడా...

ఆకాశంలో నల్లటి మబ్బులు కమ్ము కున్న వెంటనే తూనీగలు గుంపు గుంపులుగాచేరి గాల్లో ఎగురుతూ వ్యవసాయ కూలీలను ఆహ్లాద పరుస్తాయి. నిజానికి ఇవిఆకులను, పుష్పాల్లో మకరందాన్ని తీసుకోవు. ఇవి కీటకాలను తినే మాంసాహారులు గుండ్రటి తల, పొడవాటి రెక్కలు, తోక ఒక రకం హెలికాప్టర్లుఉండే తూనీగలు చూస్తే అందరికీ ఆనందమే. వీటి జీవితంలో ఎక్కువ కాలం నీటిలో సయాడ్ అనే లార్వా రూపంలో ఉంటూ దోమ గుడ్లను ఆహారంగా తీసుకుని దోమలు పెరగకుండా ఇవి అదుపులో ఉంచుతాయి. ప్రౌఢ తూనీగా దోమలను పంటలకు నష్టం కలిగించే శత్రు పురుగులను తిని రైతుకు మేలు చేస్తాయి.

రసాయనిక ఎరువులు, పురుగు మందులు, నీటికాలుష్యంకారణంగా ఇవి ప్రస్తుతం కనిపించకుండా పోతున్నాయి.

పాతతరం ఇంజనీరు గిజిగాడు..

గూడు కట్టుకోవడంలో అన్ని పక్షులది ఒక తీరైతే, గిజిగాడిది మరో ప్రత్యేకం. ఇవి ఇంజనీరింగ్ ప్రతిభతో ఈత, తుమ్మ, తాటి చెట్ల కొమ్మలచివర ఒకటే పొడవు ఉన్న గడ్డి పోచలను ముక్కున కరిచి తెచ్చుకుని అత్యంత నైపుణ్యంతో గుడును కట్టి ఆడపక్షిని ఆకర్షిస్తాయి. గూడు బాగుంటేనే ఆడపక్షి మగపక్షితో జత కడుతుంది.అన్ని పక్షులు గూటిలోకి మార్గం పక్క నుంచో, పైనుంచో గూటిలో ప్రవేశిస్తాయి.కానీ గిజిగాడు గూటికి మార్గం అడుగు భాగం నుంచి ఉంటుంది. ఈ గూడు లోపల వెచ్చగా ఉండడంతో పాటు వాన వచ్చినా తడవక పోవడం ప్రత్యేకత, ఇవి చూడడానికి ఎంతో అందంగా కనిపిస్తాయి.ఇవికూడా ప్రకృతిలో తన పాత్రను పోషించి కీటకాలను అదుపులో ఉంచుతాయి.బోర్లు కుళాయిలు వచ్చాక ఊర్లలో గల బావులను పూడ్చి వేయడం సాగుపేరుతో ప్రతి అంగుళాన్ని వదలని కొందరు ఇవి గూడు కట్టుకుని చెట్లని సైతం నరికి నష్టం కలిగిస్తున్నారు. దీంతో ఇవి విద్యుత్ వైర్లకు గూళ్లు కట్టుకుంటున్నాయి.

అంతరించిపోతున్న ఉడుంజాతి..

అన్ని ప్రాంతాల్లోనూ ఎక్కువగా సంచరించే ఉడుములను శాస్త్రీయంగా 'వెరానస్ బెంగాలెన్సిస్'గా పిలుస్తారు.ఇవి సుమారుగా మూడు అడుగుల పొడవు మూడున్నర కిలోల బరువు ఉంటాయి.భూమిలో బొరియలు చేసి గుడ్లు పెట్టి వాటిని మట్టితో కప్పివేయడం వీటి ప్రత్యేకత. ఇవి కూడా పంటలకు హాని చేసే కీటకాలను ఆహారంగా తీసుకుని వాటిని అదుపులో ఉంచి పంటకు ఎంతో మేలు చేస్తాయి. వీటి మాంసం తినడం వల్ల నడుంనొప్పిని తగ్గిస్తుందని ప్రచారంలోఉంది. వేటగాళ్ల వీటికి ఉచ్చులు వేసి పట్టుకుంటుండడంతో రానురాను ఇవీఅంతరిం చిపోతున్నాయి.

జీవ వైవిధ్యం ఓ వల..

క్రిములను తింటూ పురుగులు బతుకుతున్నాయి. పురుగులపై ఆధారపడి పక్షులు జీవనం సాగిస్తాయి.చెట్లు ఉంటే పక్షులకు నివాసం ఉంటుంది. ఊరిలో చెరువులు ఉంటే కప్పలు బతుకుతాయి.కప్పల కోసం పాములువస్తాయి..ఇలా ప్రకతిలో ఒకదానిపై ఒకటి ఆధారపడిన వల లాంటిది. ఈ వలలో మనిషి, కీటకం, పెద్దపులి ఇలాఅందరూ పోగు లాంటి వారే.ఈ వలలో ఒక పోగు తెగిపోతే (ఒక జీవి అంతరించిపోతే) దాని ప్రభావం మిగిలిన జీవులపై తప్పకపడుతుంది.అందుకే ప్రతి జీవి మానవాళికి సేవ చేస్తుందనే భావన కలిగి మన మందరం పర్యావరణ హితం మనమతంగా స్వీకరించి జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం ఓబాధ్యతగా భావించాలి.

సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచే స్తున్న మల్టీపర్పస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని మండల కార్మికుల సంఘం అధ్యక్షులు కాసు యాకయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారిని సుమన వాణి కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయాలలో మల్టీపర్పస్ సిబ్బందిగా పనిచేస్తున్న వారికి గత కొన్ని నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న సిబ్బందికి వేతనాలు సరైన సమయంలో అందించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని రకాల పనులను చేస్తూ గ్రామాలను పచ్చదనంగా, పరిశుభ్రంగా ఉంచుతున్నామని అన్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు మధ్య వారదిలా పనిచేస్తున్నామన్నారు. అధికారుల స్పందించి గ్రామాల వారిగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కత్తి కుమారస్వామి, దూకుంట్ల రాములు, రాజు, శంకర్, అనిల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికుల గోసను పట్టించుకోండి సారూ...

నవతెలంగాణ-గీసుగొండ

పై చదువుల నిమిత్తం నిత్యం పట్నం పోయే విద్యార్థులకు ,నిత్య అవసరాలకోసం పట్నం పోయే మనుగొండ ,రాంపురం, గీసుగొండ,కొనాయమకుల గ్రామవాసులు బస్ సౌకర్యం లేక నిత్యం ఇబ్బంది పడుతున్నారు. నర్సంపేట డిపో బస్ నల్లబెల్లి నుండి వయా మల్లంపెల్లి, గోపాలపురం, దుగ్గొండి, లక్ష్మీపురం, ఎలుకుర్తి, మచ్చాపురం ఈ గ్రామాల మీదుగా వరంగల్ కి కొంత కాలంగా నడుస్తుంది. కానీ ఏలుకుర్తి హవేలీ నుండి మచ్చాపురం కు బదులు, మనుగోండ, రాంపురం, గీసుగొండ, కొనాయమాకుల, వరంగల్ -నర్సంపేట ప్రధాన రహదారి మీదుగా వెళితే మూడు గ్రామాలు అదనంగా కలవడంతో డిపోకు అధాయం ఇంకా అదనంగా పెరుగుతుంది, ప్రయాణికులు ఆటోలలో పోలేక చాలా ఇబ్బంది పడుతున్నారు.




స్కిట్, కవితలు పాటల రచన పోటీలు

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా జిల్లా లోని ఓటర్లను చైతన్యం పరిచేందుకు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థులకు స్కిట్ , కవితల పోటీలు నిర్వహించి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్కిట్ పోటీలకు 9 నుండి 12 వ తరగతి చదువుతున్న వారు ఒక కేటగిరీగా, డిగ్రీ ఆ పైన చదువుతున్న వారు ఒక కేటగిరీగా నామినేషన్లు తీసుకుంటామని తెలిపారు. పోటీల్లో పాల్గొంటున్న వారి స్కిట్, వీధి నాటకాలు, యువ, పట్టణ ఓటర్లు ఎక్కువగా ఓటింగ్ లో పాల్గొనేలా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నైతికంగా ఓటువేసే విధంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవిగా ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతికి 10 వేలు, రెండవ బహుమతికి 8 వేలు, మూడవ బహుమతి కి 5 వేలు వీటితో పాటు సర్టిఫికేట్ ఇస్తామన్నారు. ఈ స్కిట్ లు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, భాషలలో దేనీలోనైనా, చేయవచ్చునని, జిల్లా స్థాయిలో ఎన్నిక కాబడిన స్కిట్ లను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ బహుమతు అందజేస్తామన్నారు. ఈ నెల 18 లోగా స్కిట్‌కి సంబందించిన ఫోటో లు, వీడియో లను అసిస్టెంట్‌స్వీప్ నోడల్ అధికారి , జిల్లా సైన్స్ అధికారి9848878455 అనే నెంబర్‌కు వాట్సాప్ పంపించాలన్నారు. 9 నుండి 12 వ తరగతి విద్యార్థులకు పద్యాలు, కవితలు, పాటల రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారని అన్నారు. వీటిలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి 5 వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతి కి 4 వేలు, సర్టిఫికేట్, తృతీయ బహుమతి కి 3 వేలు, సర్టిఫికేట్ ఇవ్వబడునని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి కి 10 వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతి కి 8 వేలు, సర్టిఫికేట్, తృతీయ బహుమతి కి 5 వేలు, సర్టిఫికేట్ ఇస్తారని పాటలు, పద్యాలు, కూడా నాలుగు భాషలలో దేనీలోనైనా ఉండవచ్చునని అన్నారు.జిల్లాలోని 9,10 వ తరగతి విద్యార్థులు తమ రచన లని తమ స్కూల్ హెడ్ మాస్టర్ కి అలాగే , ఇంటర్ విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్ కి సెప్టెంబర్ 18 లోపు పంపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.





























రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-చెన్నారావుపేట

వడగళ్ల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల ఎంపికలో భారీగా అవకతవకలు జరిగాయని శుక్రవారం మండల పరిధిలోని నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఆరు కాలంగా కష్టపడి వ్యవసాయం చేస్తూ వడగండ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా కనీసం గుంటభూమి కూడా లేని అధికార పార్టీ నాయకులకు వేలల్లో పంటనష్టపరిహారం అందించడం సిగ్గుచేటు అన్నారు. అధికార పార్టీ శాసనసభ్యుడి ప్రోత్సాహంతో టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే నష్టపరిహారం నమోదు చేయడం రైతులపై రాజకీయం చేయడం కాదని ప్రశ్నించారు. తమ అధికారబలంతో అధికారులను ఒత్తిడికి గురిచేసి తమ పార్టీకి అనుకూలంగా జాబితా విడుదల చేయడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి సమగ్ర విచారణ చేసి రాజకీయ పార్టీలకతీతంగా నిష్పకపాతంగా అర్హులైన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, తప్పెట రమేష్,మండల ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు రుపిక శ్రావణ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, సర్పంచ్ తూటి పావని రమేష్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మల్ల స్వామి, సర్పంచులు ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ చేస్తున్న అభివద్ధి పనులను, సంక్షేమకార్యక్రమాలకు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజక వర్గంలో చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై మండలంలోని తదితర గ్రామాల నుండి, రామతీర్థం గ్రామం నుండి శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు పొదిలా శోభన్, మాజీ సొసైటీ డైరెక్టర్ కామెరా విమల, సీనియర్ నాయకులు పొదిలా అశోక్, శ్రీకాంత్, మధు, రాజేష్, రాములు, వీరన్న, రామన్న ఇతర 15 కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఎదురులేదని మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్, రామతీర్థం సర్పంచ్ కలకోటి కిరణ్, క్లస్టర్ ఇన్చార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలి

నవతెలంగాణ-గీసుగొండ



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యాఅవసర వస్తువుల ధరలు, విద్యుత్‌ఛార్జ్‌లు వెంటనే తగ్గించాలని వీరగోని శంకరయ్య డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కమిటీ పిలుపుమేరకు గీసుగొండ మండలంలోని కోనాయమకుల నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారి వద్ద 200 మంది కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ నెంబర్ విరగొని శంకరయ్య,గుండె భద్రి,మండల సమితి సభ్యులు చంద్ర కల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్య అవసరవస్తువుల ధరలు,విద్యుత్ ఛార్జీలు పెంచడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,వెంటనే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రత్నాకర్ రెడ్డి,సనిగారపు దేవరాజు,తానాల మహేష్, మోకిడే పద్మ రోజ,మమత,శోభ, పాషా పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-గీసుగొండ

పిడిఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరుకాగ కొమ్మాల శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయఅర్చకులు ఎమ్మెల్యే గారికి ఆశీర్వచనం చేశారు.అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీచుకోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొంత మండలంలో వైద్య సేవ చేయడం సంతోషకరం

డాక్టర్ భూక్య వెంకటేష్





నవతెలంగాణ-రాయపర్తి

సమాజంలో అత్యున్నతమైన వైద్య సేవ సాధించాలంటే దాని వెనుక ఎంతో కృషి ఉండాలి. లక్ష్యాన్ని సొంత చేసుకునేందుకు అంకుటిత దీక్షతో శ్రమించాలి. ఈక్రమంలో ఆడ్డంకులు ఎదురైతే నిరాశ.. నిస్పహకు లోనుకాకుండా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి. అప్పుడే మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధిస్తాం. ఇది ఒకసాధారణ గిరిజన కుటుంబంలో జన్మించి వైద్య సేవే లక్ష్యంగా నిర్దేశించుకుని...పట్టుదలతో సొంతం చేసుకున్న డాక్టర్ భూక్య వెంకటేష్ మండలయువతకు స్ఫూర్తిగా నిలిచి సొంత మండలం లోని వైద్యసేవలందిస్తూప్రజలమన్ననను అందుకుంటున్నారు. 'నవతెలంగాణ' వార్షికోత్సవాని పురస్కరించుకొని ఆయన మనోఘూతాన్ని ఈ విధంగా పంచుకున్నారు.

నవతెలంగాణ : డాక్టర్.. మీ కుటుంబ నేపథ్యం ?

డాక్టర్ : మా స్వగ్రామం రాయపర్తి మండలంలోని సన్నూరు శివారు లాక్య తండా.. మా తాతగారైన లాక్యనాయక్ పేరు మీదుగానే తండాకు ఈపేరు వచ్చింది. మా తాతగారు సన్నూరు గ్రామానికి సుమారు 30 సంవత్సరాలు సర్పంచ్‌గా సేవలు అందించారు. ఇక్కడి కుటుంబాలు ప్రస్తుతం సూర్యతండాలో ఉంటున్నారు. తల్లిదండ్రులు భుక్యా రాములు - హచ్చమ్మ.. ఒక అక్క, ఇద్దరు చెల్లెలు ఉన్నారు. వీరి వివాహాలు జరగగా.. ప్రస్తుతం తల్లిదండ్రులు కుటుంబసభ్యులతో ఉంటున్న. మొదటి నుండి వ్యవసాయ ఆధారిత కుటుంబమే..

నవతెలంగాణ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

డాక్టర్ : సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు.

నవతెలంగాణ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు..

డాక్టర్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజంభించే అవకాశం అధికంగా ఉంటుంది. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సురక్షిత మైన నీటిని తాగాలి. చిన్నపాటి జ్వరం వచ్చిన వైద్యులను సంప్రదించడం మంచిది.

నవతెలంగాణ : గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు చేపదుతున్నారు...?

డాక్టర్ : గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోంది. పిహెచ్‌సి, సిహెచ్‌సి వైద్యులము అప్రమత్తంగా ఉన్నాము. తగిన మందులను సరఫరా చేసి అందుబాటులో ఉంచాం. గ్రామాల్లో ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు.

నవతెలంగాణ : ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు ఎలా ఉంది ?

డాక్టర్ : రాష్ట్ర ప్రభుత్వం.. ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. ఆసుపత్రుల ఆధునీకరణ, మౌలికవసతులు ఏర్పాటు చేస్తుంది. అవసరమైనంత మేరకు మెడిసిన్స్ అందుబాటులో ఉంటున్నాయి.. ప్రతి ఆసుపత్రి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారా...?

డాక్టర్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల వైద్య బందం అవగాహన కల్పించడం జరుగుతోంది. ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తున్నాము. తగిన జాగ్రత్తలు తీసుకొని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిలువలు ఇంటి చుట్టూ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాము. ముఖ్యంగా చిన్నపిల్లలు, వద్ధుల విషయాల్లో అత్యంత జాగ్రత్త అవసరం అని తెలిపారు.

ఎడారిలో చెలిమెలా ఎన్నికలు

చేతినిండా పనితో చిత్రకారులు - టెంట్‌హౌజ్, హోటళ్లకు మంచిరోజులు

నవతెలంగాణ-రాయపర్తి





రెక్క ఆడుతేకాని పుటగడవని బతుకులు. కుంచెకు రంగు అటుతేకాని చిగురించని కుటుంబాలు. సమాజంలో చిత్రకళ ఆదరణ కోల్పోయింది అనేది కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. చిత్రకారుల బతుకులు ఎడారిలో పయనిస్తున్న సమయంలో ఎన్నికలు వారికి చెలిమేల దాహంతీర్చింది అంటున్నారు ఆర్టిస్టులు. వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ప్రచారం చేసుకోవడానికే మండల కేంద్రంలో, గ్రామాల్లో, తండాల్లో అభ్యర్థుల పేర్లు వారి గుర్తులు (వాల్ పెటింగ్) వేస్తుడడంతో మూలకు పడ్డ కుంచె రంగులు అలుముకుంది దాంతో ఆర్టిస్టులకు చేతినిండా పనితోసంతోషిస్తున్నారు. ఎన్నికల జోరుతో అంధకారంలో ఉన్న వీరి కుటుంబాలలో వెలుగులునిండాయి. పర్యావరణానికి హానిచేసే ప్లెక్సీలను నిషేదించి చిత్రకారుల బతుకుదేరు కాపాడాలని కోరుతున్నారు కుంచె కార్మికులు.

పాత గోడలు... కొత్తగా

ఎన్నికల వల్ల గ్రామాల్లో పాత గోడలు కొత్తగా తయారవుతున్నాయి ఎమ్మెల్యే అభ్యర్థి పేరు పార్టీకి సంబంధించి సూక్తులు గోడలపై గియడానికి ఆర్టిస్టులు పోటీపడుతున్నారు. దాంతో గ్రామాల్లో ఏ ఒక్క గోడవదిలి పెట్టకుండా పార్టీల అభ్యర్థుల పేర్లను, గుర్తులు వేయడంతో పాత గోడలు కొత్తగా రూపుదిద్దు కుంటున్నాయి. గోడలపై ఎన్ని ఎక్కువ చిత్రాలు వేస్తే అన్ని డబ్బులు వస్తాయి కనుక ఆర్టిస్టులు దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఏదేమైనా ఒక వైపు చిత్రకారులకు ఉపాధి దొరికింది మరో వైపు పాత గోడలు కొత్తగా మారుతున్నాయి.

హోటళ్లకు భలే గిరాకి

మండలంలో బతుకుదేరువు కోసం హెూటళ్లు పెట్టుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రోజు సాధారణ లాభంతో నడిచే హెూటళ్లు ఎన్నికల సమయంలో లాభాల బాటలో నడిచే అవకాశం ఉంది. ప్రభుత్వ అధికారులు, పోలీస్‌స్టేషన్ సిబ్బందితో రోజు ముప్పై మిల్స్‌ప్లేట్లు అమ్ముడు పోవడమే గగనం. అలాటిది ఎన్నికలు హడావుడి మండలంలో మొదలవడంతో వివిధ పార్టీల కార్యకర్తలతో హెూటళ్లలో సందడి నెలకోనుంది. పార్టీల సమావేశాల దీనిలో హోటల్ యజమానులు శుభ కార్యాల మాదిరిగా పెద్ద అండాలలో వంటలు సమయం ఆసనమవుతుంది. మాములు రోజులో పెట్టిన పెట్టు బడి రావడమే ఇబ్బందిగా ఉండేది అలాటిది ఎన్నికల వల్ల హెూటళు మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లు నడువరున్నాయి.

టెంట్ హౌజ్ లకు మంచి రోజులు

టెంట్ హౌజ్ వ్యాపారులకు సైతం ఎన్నికలు కొంత చిరు లాభాన్ని చూపించే అవకాశం ఉంది. పార్టీల మీటింగులో సమావేశాలలో టెంట్లు, కుర్చీలు, లైట్లు, స్టేజి మెటీరియల్స్ వంటి వాటికి గిరాకీ పెరిగిపోతుంది. లక్షల రూపాయలు వెచ్చించి టెంట్ హౌస్ సామాగ్రిని కొనుక్కోని టెంట్ హౌజ్ సెంటర్లను అద్దె భవనాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాము అంటున్నారు టెంట్ హౌజ్ ఓనర్లు. పెళ్లిల సీజన్ లో తప్ప మిగతా రోజుల్లో రూపాయి కిరాయి లేకుండా ఉంటుంది అంటున్నారు వ్యాపారులు. అలాంటిది ఎన్నికల ఊపు మండలంలో మొదలవ్వడంతో వివిధ పార్టీల సభలు సమావేశాల్లో టెంట్ హౌస్ వ్యాపారం బలే జోరుగా సాగనుంది.

ఉచిత మెగా వైద్య శిబిరానికి ఏర్పాట్లు



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజాకవి పద్మభూషణ్ శ్రీ కాళోజీ నారాయణరావు 19వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆల్ బ్రాహ్మన్స్ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కెమిస్ట్రీ భవన్ లో నిర్వహిస్తున్నారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జన్మదిన పురస్కరించుకొని కెమిస్ట్రీ భవన్ లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ వైద్య శిబిరంలో ఫిజీషియన్లు జనరల్ సర్జన్లు, ఆర్థోపెడిక్ సర్జన్లు చిన్నపిల్లల , స్త్రీ వైద్య నిపుణులు, అత్తమాలోజి సర్జరీ అంటే సర్జన్స్ ఫ్యామిలీ సర్జన్స్ డెర్మటాలజిస్ట్, తో పాటు ఐఎంఏ వైద్యులు, జిల్లా వైద్య అధికారులు వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపు నరేందర్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, గౌరవ అతిథిగా వద్దిరాజు గణేష్ లు వ్యవహరిస్తారని అన్నారు. ఉచిత వైద్య మెగా శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు కరపత్రాల ఆవిష్కరణలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వద్దిరాజు రాకేష్ 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమార్, వద్దిరాజు గణేష్, మోత్కూరు మనోహరరావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ల నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం లోని బండఅవుతాపూరం గ్రామానికీ చెందిన బీజేపీ , కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో మరుపట్ల అనిల్, కట్కూరు రాజు, గుండె రాజు, మారుపట్ల రాజు, మరిపట్ల రాములు, బరిగెలస్వామి, మరుపట్ల సోమయ్య మరుపట్ల బుచ్చయ్య, మంద ఉపేందర్, తాటికాయల సుగుణాకర్, మరు పట్ల అజీమ్ , మరుపట్ల మురళి, అల్లాడి శ్రీనివాస్, మరుపట్ల వెంకటయ్య, మంద బాబు, మంద ఏలియా, మరపట్ల కిట్టు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ సాయికుమార్ , మరిపట్ల సురేష్ , పూజారి రఘు, సూరారపు నిరంజన్, ఉప్పలయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పెద్దకొర్పుల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి సర్పంచ్ మహబూబ్ పాషా ఆధ్వర్యంలో పెద్దకొర్పోల్ 80 మంది కుటుంబీకులు బిఆర్ఎస్ లో చేరడానికి ర్యాలీ గా నెక్కొండలోనే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా గులాబీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకొనున్నారు . ఈ కార్యక్రమంలో నెక్కొండ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ , నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, జెడ్పిటిసి సరోజన హరికిషన్ నాయక్, తాటిపెళ్లి శివ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో చదివేందుకే విదేశీ విద్యానిధి

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా నిధి కింద షెడ్యూల్ కులాల కు చెందిన విద్యార్థులు విదేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు చక్కటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, చక్కగా చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అంటున్న షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ జిల్లా అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి తో నవతెలంగాణ ముఖాముఖి

నవతెలంగాణ : వరంగల్ జిల్లాలో మొత్తం హాస్టల్ల సంఖ్య ?

ఎస్సీ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి : జిల్లాలో ఏడు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఏడు ప్రీమెట్రిక్ హాస్టళ్లలో 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

నవతెలంగాణ : ఎన్ని బెస్ట్ అవలబుల్ స్కూల్ ?

డీడీ : ఎనిమిది బెస్ట్ అవలెబుల్ ఉన్నాయి. ఉచితంగా ప్రవేట్ స్కూల్ లోనే చదువు కొనేందుకు అవకాశం ఉంది.

నవ తెలంగాణ : విదేశీ విద్యనిధి గురించి ?

డీడీ: విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు విదేశీవిద్య నిధి కింద సెప్టెంబర్ 30లోపు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. బీఎస్ సీ, అగ్రికల్చర్, బీ టెక్, మెడిసిన్, ఏదైనా డిగ్రీ లో 60 శాతం మార్కులు సాధించాలి. జీఆర్ఏ, టోఫెల్, జీ మ్యాట్ ఉత్తీర్ణత సాధిం చి, 35ఏళ్లలోపు విదేశీ విద్యానిధి కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. స్టేట్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేస్తారు. ఎన్నికైన వారు యూఎస్ఏ, ఆస్ట్రేలియా,యూకే, జపాన్, మొదలైన దేశాలలో చదివేందుకు ప్రభుత్వం ఒక్కరికి రూ.20 లక్షలు అందజేస్తున్నది.

నవ తెలంగాణ : కులాంతర వివాహం చేసుకున్న వారికి ఎలాంటి పథకాలు ఉన్నాయి ?



డీడీ: కులాంతర వివాహం చేసుకున్న వారికి ఒక్క జంటకు ప్రభుత్వం రూ. 2.5 లక్షలు అందజేస్తున్నది. ఈ ఏడాదిలో ముగ్గురికి చెక్కులు అందజేశాము. ఇంకా 70 మదికి పెండింగ్ ఉన్నాయి.

నవతెలంగాణ : విద్యార్థులకు స్కాలర్ షిప్ ఎలా అందజేస్తున్నారు ?

డీడీ : నేరుగా విద్యార్థికి అందజేస్తాం. టూషన్ ఫీజు రీయింబర్స్మెంట్ ను కళాశాల యాజమాన్యం కు అందజేస్తున్నది.

నవ తెలంగాణ : విద్యార్థులకు మీరు ఇచ్చే సలహాలు ?

డీడీ: చదువుకోవడానికి పేదరికం అనేది అడ్డు కాదు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్, విదేశీ విద్యా విధానం వంటి పథకాలు ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం కార్పొరేట్ విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, గురుకులాలు వంటి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నతమైనస్థాయిలో నిలవాలి.

మట్టి మనుషుల బతుకు ఛిద్రం...

ఆరోగ్యానికి మేలు.. ప్రాచీన సంప్రదాయం

తగ్గుతున్న మట్టి పాత్రల వంటకాలు

కుల వృత్తిదారులకు ఉపాధి కరువు



నవతెలంగాణ-రాయపర్తి

మనదేశం అద్భుతాలకు నిలయం.. సంస్కృతి, కళల భాండాగారం. ఆదిమ మానవుడు మట్టినే దేవుడిలా కొలిచేవాడు. మట్టితో చేసిన వస్తువులతోనే జీవనాన్ని వెల్లదీసేవారు. వంట సామగ్రి, కొన్ని నిత్యావసర వస్తువులు మట్టితోనే తయారు చేసుకునేవారు అంటే అతిశయోక్తికాదు. కాలంక్రమంలో మట్టివస్తువుల వాడకం తక్కువైది. స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్, లోహపాత్రలు, వస్తువుల వినియోగం మనిషి జీవితంలో నిత్యకత్యమైంది.వందేళ్ల కింద కేవలం జైళ్లలోనే అల్యూమినియం పాత్రలు వాడేవారు. ఎందుకంటే ఆ పాత్రల్లో వంటచేసినా, ఆహారం నిల్వ చేసినా, తిన్నా ఆహారం విషతుల్యమయ్యేది. స్వాతంత్ర్య సమరయోధులను ఆనారోగ్యం పాలుచేయడానికి బ్రిటిష్ వారు కుట్రతోనే జైళ్లలోనే అల్యూమినిమం పాత్రలు వాడేవారని చరిత్ర తెలుపుతుంది. షుగర్, కీళ్లనొప్పులు, కిడ్నీ, గుండె సంబంధ వ్యాధులు, సమస్యలు పెరిగాయంటే వంటల తయారీలో అల్యూమినియం వాడకమే కారణంగా కొందరు నిపుణులు పేర్కొన్నారు.

మట్టి పాత్ర కథ..

పాత్రలు తయారు చేసే మట్టిని రసాయన భాషలో సిరామిక్ అంటారు. సిరామిక్‌కు వేడి తగలగానే ఇన్‌ఫ్రారెడ్ అనే కంటికి కనిపించని కిరణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది తెలియని విషయం ఏమిటంటే శిశువులు అనారోగ్యంతో, తక్కువ బరువుతో పుడితే వైద్యులు వారిని ఇన్‌క్యూబేటర్ పరికరంలో ఉంచుతున్నారు. ఈ పరికరంలో వాడేది ఇన్‌ఫ్రారెడ్ కిరణాలే. శిశువుల శరీరంలోకి ఆ కిరణాలను ప్రసరింపజేసి శుద్ధి చేస్తారు. కొన్ని గంటల్లోనే శిశువుల ఆరోగ్యాన్ని సరిచేయగల శక్తి ఇన్‌ఫ్రారెడ్ రేస్‌కు ఉంటుంది. పురుగుమందుల అవశేషాలను నిర్వీరం చేయగల శక్తి మట్టి పాత్రలకు ఉంది. అందుకే ఈ పాత్రల్లో చేసిన వంటకు ఎక్కువ రుచి ఉంటుంది. మడ్‌బాత్‌లోనూ



ఇన్‌ఫ్రారెడ్ కిరణాలుంటాయి.

మట్టి పాత్రలు వాడలేరా...

అనారోగ్యం తెచ్చే లోహపాత్రలను వీడి మట్టి పాత్రలను వాడాలని సంప్రదాయ వాదులు ప్రచారం చేస్తున్నారు. డాక్టర్ల సలహాలు, ఔత్సాహికుల ప్రచారం పెరగడంతో నేటి తరం ప్రజల్లో కూడా ఆలోచన కలిగి మట్టి పాత్రల వైపు మొగ్గు చూపుతున్నారు. ధనవంతులు, కాస్త ఉన్న వారు, మధ్య తరగతి ప్రజలు ఎవరైనా స్టార్ హొటళ్లకు, రెస్టారెంట్లకు పోయినపుడు మట్టి పాత్రల్లోవండిన బిర్యానీలు, ఇతర వంటకాలు తినేందుకు ఇష్ట పడుతారు. మరి అవే పాత్రల్లో మన ఇండ్లలోనూ వండుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి కూడా మంచిదే కదా అనే ఆలోచనా వస్తోంది. మట్టి పాత్రల్లో చేసినవంటకాలు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. దీంతో కొందరు చదువుకున్న వారు, మేధావులు మట్టి పాత్రల్లో వంటలు చేసుకోవడానికి ఇష్టపడుతున్నారు.

నామూషీ అని చాలా మంది వాటి వాడకున్నా ఆరోగ్యం, రుచిపై దష్టి పెట్టే వారు కొందరు మట్టి పాత్రకు మళ్లీ జీవం పోస్తున్నారు.

మాదిగ కులస్తులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం తరపున కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగ కులస్తులకే టికెట్ కేటాయించే విధంగా కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లాలని డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు శుక్రవారం హనుమకొండలో స్వర్ణ నివాసంలో కలిసి దళిత ప్రజా సంఘాల తరపున వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర




కార్యదర్శి వర్ధన్నపేట ఇన్చార్జి ఈరెల్లి శ్రీనివాస్, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, దళిత,ప్రజా సంఘాల నాయకులు మరుపట్ల అంజయ్య, గడ్డం కిష్టయ్య పాల్గొన్నారు.



పాకాల సరస్సు.. పర్యాటకులకు కనువిందు

నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలో మానవ నిర్మితమైన పాకాల సరస్సు పర్యాటకులను కనువిందు చేస్తోంది. చెరువు చుట్టూ ఉన్న ప్రకతి, వాతావరణం పర్యాటకులను ఆకట్టుకుంటాయి. చెరువు మధ్యలో కొండ ఉంది. కాకతీయ గణపతిదేవుని కాలంలో (క్రీ.శ.1213 లో) ఈ చెరువు తవ్వినట్టు



చరిత్ర చెబుతోంది. ెరువు వైశాల్యం సుమారు 30 చదరపు కిలోమీటర్లు ఉంటుంది. పాకాల సరస్సు చుట్టూ పాకాల వన్యప్రాణుల అభయారణ్యం ఉన్నది. వివిధ రకాల వక్షజాలం, జంతుజాలం ఇక్కడ చూడొచ్చు. ఈ అభయారణ్యంలో చిరుతపులులు, మానిటర్ బల్లులు, మొసళ్లు, ఎలుగు బంట్లు, కొండచిలువలు మరియు తోడేళ్ళువంటి జంతువులు పర్యాటకుల కన్నుల విందు చేస్తాయి. మొత్తం 839 చ.కిలోమీటర్ల ప్రాంతంలో ఈ అభయారణ్యం విస్తరించి ఉంది. పాకాల సరస్సు విస్తీర్ణం 30 చదరపు కిలోమీటర్లు. వేసవిలోనూ సునాయాసంగా వేల ఎకరాలకు నీరందిస్తుంది. చారిత్రక సంపదగా, రైతన్నల పెన్నిధిగా నిలిచిన ఈ నిండుకుండ.. పర్యాటక కేంద్రంగానూ ప్రసిద్ధి చెందింది. ప్రకతి ఆరాధకులు, పర్యాటక ప్రియులను ఆకర్షిస్తోంది.

ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో



కాలుష్య రహిత సరస్సుల్లో పాకాల సరస్సు ఒకటి. ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో ఉంది. భారతదేశంలో ద్వితీయ స్థానం. ఇక్కడి పర్యావరణ. పాకాల కట్టపై విహరించడానికి బ్యాటరీ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యానవనం సమీపంలోని పాకాల గుట్ట సందర్శనీయ స్థలం. గుట్టపైకి ట్రెక్కింగ్ అవకాశం కూడా ఉంది. ఈ మార్గంలో సరస్సు అందాలను ఆస్వాదించడానికి వ్యూ పాయింట్లున్నాయి. కొండ గొర్రెలు, దుప్పులు, కష్ణజింకలు, కుందేళ్ల, కొన్ని ఎలుగుబంట్లను చూడొచ్చు.

సుమారు 15వేల ఎకరాల ఆయకట్టు..


పాకాల సరస్సు వానాకాలంలో సముద్రంను తలపిస్తుంది. ఈ చెరువు కింద సుమారు 15,000 ఎకరాల ఆయకట్టు సాగులో ఉన్నట్టు సమాచారం. ఈ సరస్సులో బోటు విహారం సరదాగా ఉంటుంది. బోట్లపై సరస్సు మధ్యలో ఉన్న దీవి వరకు వెళ్లొచ్చు. దీవిలోని ప్రతి చెట్టు, పుట్ట, కొమ్మ పక్షులతో కళకళలాడుతూ కనిపిస్తాయి. రంగురంగుల పక్షులు, బారెడు ముక్కున్న విహంగాలు, పోట్లాడుకునే చిలకలు, ఇచ్చికాలడు పిచ్చుకలు.. వలస పక్షులు అతిథులను కువకువరాగాలతో స్వాగతిస్తాయి. ఇక్కడ చెరువులో మొసళ్లు ఉంటాయి. అందుకే సరస్సులోకి దిగడంపై నిషేధం విధించారు. సందర్శకులు తుంగబంధం, సంగెం పంటకాలువల నీటిలో ఈదవచ్చు. సరస్సుకు అవతలివైపు చిలకలగుట్టపై కాకతీయుల కాలంలో నిర్మించిన విడిది మందిరం ఇప్పటికీ కనిపిస్తుంది.

వసతి సౌకర్యం.....


పాకాల సరస్సుకు ఒకవైపు అందమైన ఉద్యానవనం ఉంది. ఇందులో అనేక రకాల పూల మొక్కలు, అరుదైన ఔషధ మొక్కలు ఎన్నో ఉన్నాయి. అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పక్షుల చిత్రాలను చూడవచ్చు. ఉద్యానవనంలోని క్రీడా ప్రాంగణంలో పిల్లలూ, పెద్దలూ ఎంచక్కా ఆడుకోవచ్చు. యాత్రికులు బస చేయడానికి టెంట్ గదులు, సాధారణ, ఏసీ గదులు అందుబాటులో ఉన్నాయి. పర్యాటకశాఖ హరిత హెూటల్ నిర్వహిస్తోంది.

ఎలా వెళ్లాలి ?

వరంగల్ నుంచి పాకాల 45 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. నర్సంపేట నుంచి సుమారు 18 కిలోమీటర్లు. హైదరాబాద్ నుంచి వరంగల్, నర్సంపేటకు బస్సు సర్వీసులు ఉన్నాయి. ఈ రెండు చోట్ల నుంచి పాకాలకు బస్సులో, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లవచ్చు. నర్సంపేట నుంచి పాకాలకు అరగంటకో బస్సు అందుబాటులో ఉంది. జనగామ, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం నుంచి నర్సంపేటకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి.


















విశిష్ట చరిత్ర గల 'వరంగల్ భద్రకాళి' ఆలయం

నవతెలంగాణ-మట్టెవాడ

కోహినూర్ వజ్రం గురించి తెలియని వారుండరు. అయితే వరంగల్ భద్రకాళి అమ్మవారితో కోహినూర్ వజ్రానికి ఉన్న సంబంధం తెలిసిన వారు అతికొద్ది మంది మాత్రమే ఉంటారు. ఈ ఆసక్తికర వాస్తవం తెలుసుకున్నవారు ఆశ్చర్యపడకుండా ఉండలేరు. వరంగల్ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి విశేషమైన చరిత్ర ఉంది. ఎంతో విలువైన కోహినూర్ వజ్రం గురించి విన్నవారు ఇక్కడి అమ్మవారితో ఆ వజ్రానికి ఉన్న సంబంధం తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఈ ఆసక్తికర వాస్తవాలను తెలుసుకునే ముందు భద్రకాళి అమ్మవారి ఆలయ విశేషాల గురించి కాస్త తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ, వరంగల్ నగరాల మధ్య ఓ కొండపై భద్రకాళీ అమ్మవారి ఆలయం ఉంటుంది. ఈ ఆలయంలో ప్రధాన దేవత అయిన భద్రకాళీ అమ్మవారు భయంకర రూపంలో పెద కళ్లు, గంభీరమైన ముఖం, ఎనిమిది చేతులు, వాటికి వేరు వేరు ఆయుధాలతో సింహ వాహనంపై కూర్చుని దర్శనమిస్తుంది. అమ్మవారి విగ్రహం రాతితో చేయబడినా జీవం ఉట్టిపడేలా కనిపిస్తుంది. ఈ అమ్మవారి ఎడమ కన్నుకు కోహినూర్ వజ్రం ఉండేదని చారిత్రక కథనం. క్రీస్తు శకం 625లో చాళుక్య రాజవంశం రాజు 2వ పులకేసి భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని నిర్మించాడు. తరువాతి కాలంలో ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న కాకతీయులు అమ్మవారిని విశేషంగా పూజించేవారు. వారు అమ్మ వారి ఎడమ కంటికి కోహినూర్ వజ్రాన్ని అమర్చారు. ఈ మనోహరమైన వజ్రాన్ని కొల్లూర్ గనులు (గోల్కొండ గనులు) నుంచి వెలికి తీశారు.









తరువాత క్రీస్తు శకం 1310 కాలంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ తన ఆధ్వర్యంలోని డిల్లీ సామ్రాజ్యంలోకి కాకతీయ రాజ్యాన్ని తీసుకువచ్చాడు. ఆ సమయంలో భద్రకాళీ ఆలయాన్ని కూల్చడమే కాకుండా అమ్మవారికి బహుమానంగా అందిన కోహినూర్ వజ్రాన్ని దోపిడి చేసి డిల్లీకు తీసుకువెళ్లారు. ఆ తరువాత ఎంతో విలువైన ఈ వజ్రం ఒకరి చేతి నుంచి మరొకరి చేతికి మారుతూ వెళ్లింది. బాబర్, హుమయూన్ నుంచి షేర్ షా సూరికు, షేర్ షా సూరి నుంచి షాజహాన్‌కు, షాజహాన్ నుంచి ఔరంగజేబుకు, ఔరంగజేబు నుంచి పాటియాలా మహరాజ్ రంజిత్ సింగ్ వరకూ తరతరాలుగా ఈ వజ్రం చేతులు మారింది. మహరాజ రంజిత్ సింగ్ తన ఆఖరి ఘడియల్లో ఈ వజ్రాన్ని జగన్నాథ ఆలయానికి ఇవ్వాలని కోరుకున్నాడు. కానీ అప్పటి బ్రిటిష్ అధికారులు ఆయన మాటలను విస్మరించి ఆ వజ్రాన్ని జగన్నాథ ఆలయానికి ఇవ్వకుండా ఇంగ్లాండ్ రాణికి బహుమతిగా ఇచ్చారు. 1306 నుండి కోహినూర్ వజ్రం ఏ రాజు ఆధీనంలో ఉండేదో అతడు ముందుగానే మరణానికి చేరువయ్యేవాడు. వాస్తవానికి ఈ వజ్రాన్ని మగవారు ధరిస్తే దురదష్టమని, దేవుడు లేదా స్త్రీ మాత్రమే ఎలాంటి హాని లేకుండా ఈ వజ్రాన్ని ధరించగలరని వ్రాయబడి ఉంది. భద్రకాళి అమ్మవారి తరువాత ఈ వజ్రాన్ని ధరించిన మరో మహిళ క్వీన్ ఎలిజిబిత్ 2కు ఎటువంటి హానీ జరగలేదు. కానీ వజ్రం వారి అదుపులోకి వచ్చిన కొన్ని సంవత్సరాల తరువాత బ్రిటిష్ సామ్రాజ్యం క్రమంగా క్షీణతను ఎదుర్కోసాగింది. గతంలో ఈ వజ్రం రాజులకు అందించిన శాపాల దష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోహినూర్ పొదిగిన కిరీటాన్ని ధరించకుండా రాణి పక్కన పెట్టింది.ఈ రోజు మనం చూస్తున్న భద్రకాళీ ఆలయం గతంలో ఎన్నో దాడులను, దోపిడీలను, విధ్వంసాలను ఎదుర్కొంది. 1950 తరువాత ఈ ఆలయాన్ని కొంత మంది భక్తులు, సంపన్న వ్యాపారులు అభివద్ధి చేశారు. ఇప్పుడు ఈ ఆలయంలో నిత్య పూజలతో పాటు ఏడాది పొడవునా భక్తులు విశేషంగా సందర్శిస్తుంటారు.



భద్రకాళీ ఆలయ విశేషాలు...

భద్రకాళీ ఆలయాన్ని దక్షిణ భారతదేశపు స్వర్ణ దేవాలయం అంటారు. చాళుక్యుల కాలం నాటి నిర్మాణ శైలి సందర్శకులను అబ్బురపరుస్తుంది. ఈ ఆలయం సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో బంగారు వర్ణంలో మెరిసిపోతుంది. అందుకే భద్రకాళి ఆలయాన్ని దక్షిణ భారతదేశపు స్వర్ణ దేవాలయంగా పిలుస్తారు. ఈ ఆలయానికి పక్కన ఉండే భద్రకాళి సరస్సును భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. దీని పవిత్రతను కాపాడేందుకు ఈ సరస్సులోకి దిగేందుకు ఎవరినీ అనుమతించరు. ఫోటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారికి ఇది ఒక చక్కని ప్రదేశంగా చెప్పుకోవచ్చు.

ఆలయానికి ఎలా చేరుకోవాలి...

వరంగల్ లేదా కాజీపేట్ రైల్వే స్టేషన్ల నుంచి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సులు లేదా ఆటో రిక్షాల ద్వారా ఈ ఆలయానికి చేరుకోవచ్చు. దేశంలోని వివిధ నగరాల నుంచి వరంగల్ ఎయిర్ పోర్ట్ కు విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయి. వరంగల్ నుంచి దేశంలోని అనేక ప్రదేశాలకు రైలు ప్రయాణ సేవలు కూడా ఉన్నాయి.

ఘనంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నడికుడ

జనం మెచ్చిన నేత, జనం కోసం తపించే నాయకుడు పరకాల నియోజకవర్గ అభివద్ధి ప్రధాత, పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలతకరుణాకర్, స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు బొల్లె బిక్షపతి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు సుధాటి వెంకటేశ్వర్ రావు, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు తిప్పర్తి సాంబశివ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు, బీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, పాడి ప్రతాప్ రెడ్డి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల, గ్రామ యూత్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధ్యక్షకార్యదర్శులు, బిఆర్ ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరకాలలో...



నవతెలంగాణ-డెస్క్ : ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడి కొండ శీను ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధ ర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ పరకాల నియో జకవర్గ ప్రజల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేనటువంటి మంచి మనసు గల ప్రజలని అన్నారు. నా ఒంట్లో శ్వాస ఉన్నంతవరకు నియోజకవర్గ అభివృద్ధికి పోరాడతానని అన్నారు. నియోజకవర్గ పరిధి లోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో నిరుపేదల అభివద్ధి ధ్యేయంగా కషి చేస్తానని ,రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా ప్రత్యేక చొరవ తీసు కుంటానని అన్నారు .రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు క్రమక్రమ పద్ధతిలో అందరికీ అందుతాయని అన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత- రామకష్ణ, పాలకవర్గం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ఘనంగా సత్కరించి సన్మానించా రు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ ఆమోదింప చేయాలి : అఖిలపక్షం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల18నుండి జరుగుతున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపచేయాలని అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్ ప్రతాప్ నగర్ లోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి టిపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు, తెలంగాణ ద్రావిడ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పూసల శ్రీకాంత్, తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18నుండి 22వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశంల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టే విధంగా మాదిగలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, అందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీవర్గీకరణ అమలు చేయాలన్నారు. సమావేశంలో ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇన్చార్జి ఈర్ల కుమార్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లె ఉదయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య, తాళ్ల రమేష్, అబ్బదాసు దినేష్, ఎమ్మెస్పీ నాయకులు కోట రాజు, గంగారపు మల్లన్న, బిర్రు గోపాల్, ఐత క్రాంతి, సందెల లాజర్, ప్రణీత్, శ్రీకాంత్, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మదినిదోచే చారిత్రాత్మక మెట్లబావి





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో కాకతీయ రాజులు పరిపాలించిన కాలంలో పంటలు పండించుటకు చెరువులను తవ్వించడంతోపాటు ప్రత్యేకమైన బావులను కూడా తవ్వించారని ఆనవాళ్లు ఇప్పటికీ కనబడుతున్నాయి ప్రతి చెరువు దగ్గర ఆదేవాలయం ఇప్పటికీ కనబడుతున్నాయి. అదే విధంగా కొన్ని ప్రాంతాలలో భావులను కూడా తవ్వించారు. అన్నింటిలో కెల్లా వరంగల్ జిల్లాలోని శివనగర్ల మెట్లబావి అనేది ఒక ప్రత్యేకత సంతరించుకున్నది. 12వ శతాబ్దంలో కాకతీయ రాజు అయిన గణపతి దేవుడు పరిపాలన కాలంలో వరంగల్ జిల్లాలోని శివనగర్లో మెట్ల బావిని నిర్మించారు. ఈ బావికి రహస్య భావి, శృంగారబావి అనే పేరు, రాజకు టుంబ కులు మాత్రమే స్నానం చేసుకోవడానికి మెట్ల భావిని ఉపయోగించుకు నేవారని, కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భావి కేవలం చెత్తాచెదారంతో నిండిపోయింది చరిత్రకారులు స్థానికుల సహాయంతో 9 ఏళ్ల క్రితమే ఈ మెట్ల బావి వెలుగులోకి వచ్చిందని స్థానికులు చెప్పుతున్నారు. ఆనాడు శిల్పులు చెక్కినటువంటి శిల్పకళా ఇప్పటికీ చెక్కుచెదరకుండా కనిపిస్తుంది. కొందరు నాట్యం చేసినట్లు, కొందరు చప్పట్లు కొట్టినట్లు, కొందరు నిలబడి చూస్తున్నట్లు, కొందరు సంగీతాన్ని వాయిస్తున్నట్లుగా కనబడుతుంది. కాకతీయకాలంలో ఎక్కువగా పేలిన నృత్యాన్ని ప్రదర్శించేవారు.

పేరిణి నాట్యానికి సంబంధించిన ఆకతిలో రాతిబండ పైన చెక్కిన శిల్పాలు కనిపిస్తున్నాయి. రాను రాను ఎవరు పట్టించుకోక పోవడం వల్ల ఈ రాతి స్తంభాలు శిథి లావస్థలోకి చేరాయి. చాలా అద్భుతంగా శిలా సంపద కళ్ళకు కట్టినట్లుగా ఉన్నది. ఆనాడు మెట్లబావి చుట్టూరా దీపాలు పెట్టడానికి, ఈ ప్రాంతంలో వస్త్రాలు దాచుకోవడానికి ప్రత్యేకంగా బావిమధ్య అంతస్తులో నిర్మాణం చేసారు. ఈ మెట్ల బావికి 9 రాతి స్తంభాలతోపై అంతస్తులు నిర్మించారు. అలాగే మధ్య అంతస్తులు నాలుగుస్తంభాలను మాత్రమే నిర్మించారు.

మరొక ప్రత్యేకత రెండు సొరంగ మార్గాలు ఆనాడు కాకతీయ రాజుల నిర్మాణం చేశారని చరిత్రకారులు చెప్తున్నా రు.ఒకటి వరంగల్ కోట నుండి నేరుగా మెట్ల బావి కి సొరంగ మార్గము గుండా ఎవరికి తెలువ కుండా వచ్చి స్నానం చేసే వారట ఇకనుండి మరొక సొరంగ మార్గంను ఈ మెట్ల బావి. నుండి వేయి స్తంభాల గుడి వరకు నిర్మాణం చేశారు.

స్నానం చేసుకున్న తర్వాత రాజకుటుంబీకులు ఎవరికి తెలవకుండా నేరుగా ఈ మెట్ల బావి నుండి సొరంగ మార్గం ద్వారా వేయి స్తంభాల గుడి వద్ద కు వెళ్లి వేయి స్తంభాల గుడి లో ప్రత్యేక దైవారాధన చేసుకునేవారని చరిత్ర కారులు చెబుతున్నారు. ఇంతచక్కటి అందమైన సుందరమైన మెట్లబావి ఉండడంవలన దీన్ని చూసిన వారందరూ మంత్రముగ్ధులు కావాల్సిందే.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి : సీపీఐ

నవతెలంగాణ-నెక్కొండ

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు డిమాండ్ చేశారు. నెక్కొండలో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సంధ్బంగా చెన్నకేశవులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ పాలనలో గ్యాస్, డిజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరగడంతోపాటు నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశానంటాయన్నారు. సామన్య ప్రజల నడ్డివిరిచేలా కేంద్రం ధరల నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్పోరేట్ శక్తులకు కొట్లాడి రూపాయలను కట్టబెట్టి సామాన్యులను బ్రతికించుకునే పరిస్థితి దేశంలో లేకుండా పోయిందాన్నరు.



కార్యక్రమంలో యాకయ్య,నర్సింహ, వెంకటలక్ష్మీ, స్వామి, రజిత, సరిత, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడుచక్రాల స్కూటీ అందజేత



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తనయుడు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆరూరి విశాల్ పుట్టినరోజు సందర్భంగా ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ నుండి మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన కూడికాల యాకాంతం కు శుక్రవారం మూడు చక్రాల స్కూటీ నీ విశాల్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మౌనిక రాజు, మాజీ ఎంపీటీసీ యాలాద్రి, నరేష్, ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

జీపి భవన నిర్మాణానికి స్థల పరిశీలన శంకుస్థాపన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏ బీ తండా గ్రామ పంచాయితీ పరిది లో శుక్రవారం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గాను స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాలోతు ప్రమీల గోపి నాయక్ మాట్లాడారు. ఈ నెల11 న వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఇట్టి భవన నిర్మాణానికి గాను శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామల వెంకట్రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వీరన్న నాయక్, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్ నాయక్ మరియు మండల పార్టీ నాయకులు చీమల బిక్షపతి, గ్రామ పెద్దలు బుక్య హాట్య, మాలోతు నాను, మాలోతు అమర్ సింగ్, మాలోతు ఆలా తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని దేవిలాల్ తండా కు చెందిన ఎన్ పి డి సి ఎల్ జూనియర్ లైన్ మెన్ ఇస్లావత్ భిక్యా విధి నిర్వహణలో కాలుకు విరిగి ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నేపథ్యం లో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు.అలాగే వర్ధినేని ఇందిరమ్మ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు గుగులోత్ వీరన్న, ఇస్లావత్ హరీష్ తదితరులు ఉన్నారు.

అల్లూరి యువసేన సేవసమితి ఆధ్వర్యంలో బియ్యం వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలకేంద్రం అల్లూరికాలనీలో ఉబ్బని వెంకటయ్య ఇటీవల మృతి చెందగా అల్లూరి యువసేన సేవసమితి అధ్యక్షుడు నాగుల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం 50 కిలోల సన్న బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు మాడుగుల అఖిల్, ప్రధాన కార్యదర్శి చీదురు శంకర్, యూత్ సభ్యులు చెనమాల అనిల్, ఏడెల్లి ప్రదీప్, ముద్దన రాహుల్, చెనమాల శివ, తుంగ పద్వి, పటేల్ శ్రీకాంత్, చెనమామ నరసయ్య, ఉబ్బని రజినీకాంత్, లచ్చయ్య పాల్గొన్నారు.




ఇంద్రధనస్సు మిషన్ పై శిక్షణ తరగతులు



నవతెలంగాణ-మట్టెవాడ

రెండవ రౌండ్‌మిషన్ ఇంద్రధనస్సు రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఐ ఎం ఎస్ 5.0 శిక్షణ తరగతులు నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు నుండి 16వ తారీకు వరకు రెండవ రౌండ్ మిషన్ ఇంద్రధనస్సు (వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం) (%క్ష్మీవీక్ష్మీ% 5.0) జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, శిక్షణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్టయితే శిక్షకుల ద్వారా సిబ్బంది తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా యు విన్ పోర్టల్ పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రొటీన్ యుమినైజేషన్ గాని, మిషన్ ఇంద్రధనస్సు సంబంధించి లబ్ధిదారుల పేర్లను యు విన్,పోర్టల్ లో నమోదు చేయాలని, నమోదు చేయడం వల్ల డ్యూలిస్టుని తీసుకోవచ్చుని, డ్యూలిస్టుల ఆధారంగా ప్రతి ఒక్క పిల్లలకు 100% పూర్తి టీకాలను ఇవ్వవచ్చని, అంతేకాకుండా వ్యాధి నిరోధక టీకాలు తీసుకున్న వాళ్లకు సంబంధించి సర్టిఫికెట్ కూడా పొందవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, రెండో విడత మిషన్ ఇంద్రధనస్సు టీకాల కార్యక్రమం కు సంబంధించి, ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి, అందులో పూర్తిగా వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని పిల్లలను, గర్భిణీ స్త్రీలను, (పాక్షికంగా) మధ్యలో టీకాలు తీసుకొని వదిలేసిన పిల్లలను సర్వే ద్వారా లబ్ధిదారులను గుర్తించి ,మైక్రో యాక్షన్ ప్లాన్ ని ఈనెల తొమ్మిదో తేదీ లోపల జిల్లా కార్యాలయానికి సమర్పించాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని లబ్ధిదారుల తల్లి అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో యూనిసెఫ్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ త్యాగరాజన్, డిప్యూటీ డి ఎం ఒ ఎస్, అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి , స్వామి, రవీందర్ వి సి సి ఎం,ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రజల భద్రతే మా లక్ష్యం : ఎస్ఐ విజయ్‌కుమార్



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజల భద్రతే మా లక్ష్యం.. వారి బాగోగులే మాబాధ్యత అని రాయపర్తి ఎస్ఐ దేశిని విజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో నేరాల సంఖ్య తగ్గించేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. దొంగతనాలను అరికట్టడంలో పోలీసులతో పాటు ప్రజల పాత్ర కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకుప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన వెల్ల డించారు. 'నవతెలంగాణ'తో ముఖాముఖి మాట్లాడారు. ఆయన మాటాల్లోనే..

నవతెలంగాణ : నేరాల సంఖ్య తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్ఐ : మండల పరిధిలో 39 గ్రామాలు ఉన్నాయి అన్ని గ్రామాల్లో రాత్రుల్లో పోలీస్ సిబ్బంది ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తున్నారు. ఎక్కడ కూడా ప్రజలు ఇబ్బందులు ఏదుర్కోకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం.బ్లూ కోర్ట్ పెట్రోలింగ్ చేస్తున్నాము.

నవతెలంగాణ : దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్ఐ: వేసవి కాలంలో గ్రామాల్లో దొంగతనాలు జరిగేందుకు వీలు ఉంటుంది. అందుకు గాను పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో రాత్రులు పర్యటిస్తూ, ప్రజలకు దొంగతనాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. ప్రతి రోజు రాత్రులు విస్తతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాము. దొంగతనం నేర చరిత్ర కలిగిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇంకా మరిన్ని చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ : రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తారా..?

ఎస్ఐ: గ్రామాల్లోని ప్రజలకు ప్రత్యేకంగా కళాజాత బందం చేత అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. యువకులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, బైక్‌పై వెళుతున్నప్పుడు హెల్మెట్‌ను తప్పని సరిగా ధరించాలని సూచిస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చెపుతున్నాం. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. వాహనదారులు దానిని గమనించాలని, కారులో వెళుతున్నప్పుడు సీట్ బెల్టు ధరించాలని పలు రకాలు సూచనలు చేస్తున్నాం.

నవతెలంగాణ : బ్యాంకు ఖాతాదారులకు మీరిచ్చే సూచనలు, సలహాలు ?

ఎస్ఐ: ప్రజలు బ్యాంకుల్లో డబ్బు అధిక మొత్తంలో తీసుకున్న సందర్భాల్లో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఏటీఎం కార్డును ఉపయోగించే సమయంలో ఇతరుల సహాయం తీసుకోకుండా ఉండాలి. ఏటీఎం కార్డు సీక్రెట్ నెంబర్‌ను ఫోన్ ద్వారా అడిగినా, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పినా నమ్మకూడదు. ఏమైనా ఇబ్బందుకలు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి తెలుసుకోవాలి. ఏవరైనా అడిగితే పిన్ నెంబర్, అకౌంటు నెంబర్ చెప్పకూడదు.

నవతెలంగాణ : మండల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు ఏవిధంగా చేస్తున్నారు ?

ఎస్ఐ: మండలంలో గతంలోనే 39 గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశాము. అక్కడక్కడా లేని గ్రామాల్లో కూడా సీసీ కేమెరాలు ఏర్పాటు చేయించుకోవాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు సూచిస్తున్నాము. వ్యాపారులను కూడా తమ దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించాం. ఇప్పటికే కొన్ని దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరగాళ్లను పట్టుకోవడం చాలా తేలిక అవుతుంది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోని, దుకాణయజమానులు వెంటనే ఏర్పాటు చేసుకోవాలి.

నవతెలంగాణ : మండల ప్రజలకు మీరిచ్చే సలహాలు సూచనలు ?

ఎస్ఐ : ప్రజలు ఊరికి వెళ్లినప్పుడు ఇంటికి తాళం వేయవలసి వచ్చినప్పుడు బంగారు అభరణాలు ఇంట్లో పెట్టుకోకపోవడం మంచిది. బ్యాంకు లాకర్లో దాచుకోవాలి. బంగారం, డబ్బులు లాకర్‌లోనే దాచుకోవాలి. బ్యాగుల్లో బంగారు అభరణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నప్పుడు బ్యాగును అతి దగ్గరగా పెట్టుకోవాలి. బంగారు ఆభరణాలకు మెరుగు పెడుతామని, పాలీష్ చేస్తామని, తక్కువ ధరకు బంగారం ఇస్తాము అని వచ్చిన వారిని నమ్మి మోసపోవద్దు. తాళం వేసిన ఇంటికి కర్టెన్ వేయరాదన్నారు. ఇంటి ముందు రాత్రి పూట చీకటి ఉండకుండా లైట్ వేసి ఉంచాలి. ఏవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలి.

ఆదర్శ పాఠశాల హాస్టల్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కరువు

కనీస వేతనాలకై అమలుకై వినతిపత్రాలు - పనివేళలు తగ్గించి, వేతనాలు పెంచాలంటూ డిమాండ్



నవతెలంగాణ-నెక్కొండ

కనీస వేతనాలు అమలుకు నోచుకోలేని పరిస్థితుల్లో 24 గంటల పనివేళలతోపాటు పనిభారం అధికమవ్వడంతోపాటు ఉద్యోగ భద్రతకై ఎదిరిచూస్తున్నారు ఆదర్శ పాఠశాల హస్టల్ సిబ్బంది. ఆదర్శ పాఠశాలకు అనుబంధంగా ఉన్న 100 మంది బాలికలకు హస్టల్ వసతిని ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఆ హస్టల్‌లో పనిచేసేందుకు కేర్‌టేకర్, ఏఎన్‌యం, వాచ్‌మెన్‌తోపాటు విద్యార్థులకు ఆహారాన్ని అందించేందుకు ముగ్గురు వంటమనుషులను ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియమించారు. గత ఎనిమిదేళ్లుగా హస్టల్‌లో పనిచేస్తున్న కేర్‌టేకర్, వాచ్‌మెన్, ఏఎన్‌యంలకు 24 గంటల పనివేళలుగా నియమించారు. 24 గంటలపాటు విద్యార్థులో కలిసి హాస్టల్‌కే పరిమితమవుతున్న సిబ్బంది తమ కుటుంబ బాధ్యతలకు పిల్లలకు దూరంగా ఉంటూనే విధులు నిర్వర్తిస్తున్నారు. వారి పిల్లల బాధ్యతలను పక్కనపెట్టి హాస్టల్ బాలికల సంరక్షణ బాధ్యతలే ముఖ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారు హాస్టల్ సిబ్బంది. హాస్టల్‌లో బాలికలను భోజనం, వసతి అందించే బాధ్యతలను చూడడంతోపాటు విద్యార్థులను క్రమ తప్పకుండా మెనూ ప్రకారం టిఫిన్, భోజనం, ఇతర సదుపాయాలు, వైద్యం, అవసరమైన మందులను అందించడం, యోగా, వ్యాయామం లాంటివి చేయిస్తూ విద్యార్థినుల మానసిక, శారీరక దృఢత్వానికి తోడ్పడుతున్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేందుకు చేసే ప్రక్రియలో పరీక్షల సమయాల్లో ఉదయం, సాయంత్రం హాస్టల్‌లో స్టడీఆవర్స్ చేపడుతున్నారు. వీటన్నింటితోపాటు హాస్టల్ నిర్వాహణలో భాగంగా నమోదు చేసే 11రకాల రికార్డులను సైతం నిర్వహిస్తు ప్రతియేటా ఆడిటింగ్ చేయిస్తూ హాస్టల్ సజావుగా సాగేలా ముందుకు వెలుతున్నారు. ఇన్ని పనులు చేస్తున్న ఈ సిబ్బందికి మాత్రం కనీస వేతనాలు అమలు కావడంలేదంటూ తమను ప్రభుత్వం గుర్తించడంలేదంటూ నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ప్రైవేట్ కన్నా తక్కువ వేతనాలకే విధులు నిర్వహిస్తున్నారు. కాని వారు చేస్తున్న పనికి, పని భారానికి తగ్గా వేతనాలు మాత్రం అమలుకు నోచుకోవడంలేదు.

కనీస వేతనాలు అమలుతోపాటు సమస్యల పరిష్కారం మార్గం చూపాలని కోరుతూ పలుమార్లు కలెక్టర్లను, రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్, జిల్లా విద్యాశాఖ అధికారులు కలిసి విన్నవించిన నేటికి పరిష్కారం కనిపించలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్లను, విద్యాశాఖ అధికారులు కలిసి క్రమంలో సానుకూలంగా స్పందిస్తూన్నారే తప్పా సమస్యలకు పరిష్కార మార్గం చూపడంలేదంటూ వారు తమ ఆవేదనను వెల్లుబుచ్చుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 పాఠశాలల్లోని 174 మంది హాస్టల్‌లలో సిబ్బంది పనిచేస్తున్నారు. వరంగల్ రూరల్ జిల్లాలో ఆరు, వరంగల్ అర్బన్ జిల్లాలో మూడు, మహబూబాబాద్ జిల్లాలో ఆరు, జనగామలో ఆరు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నాలుగు, ములుగు జిల్లాలో నాలుగు పాఠశాలల్లో 174 మంది సిబ్బంది కేర్‌టేకర్, ఏఎన్‌యం, వాచ్‌మెన్, ముగ్గురు కుక్‌లు పనిచేస్తున్నారు.

నాలుగేళ్లుగా తమను ప్రభుత్వం, అధికారులు గుర్తించడంలేదని, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలుకు నోచుకోవడంలేదు. ప్రభుత్వం రెండేళ్ల క్రితం జి.ఓ. నెం 14 ప్రకారం వేతనాలు పెంచుతామని ప్రకటించిన నేటికి అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం తమకు కనీస వేతనం రూ.25 వేలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, ఎనిమిది గంటల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నాన్ టీచింగ్ సిబ్బందికి ఆదరణ కరువు :

బి.సుమలత, సంఘం ప్రధాన కార్యదర్శి



ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి ఆదరణ కరువైంది. కనీస వేతనాల కోసం పోరాటాలు చేస్తున్న ఫలితం లేకుండా పోతోంది. పని గంటలు, చట్టపరమైన సౌకర్యాలు, కనీస వేతనాలు లేక సిబ్బంది అల్లాలాడుతున్నారు. సిబ్బంది, కార్మికుల శ్రమకు సరైన ఫలితం, గుర్తింపు లేదు. కనీస వేతనాలను అమలు చేయాలి. ఆదర్శ పాఠశాలల హస్టళ్లలో పనిచేస్తున్న కేర్‌టేకర్, ఏఎన్‌యం, వాచ్‌మెన్‌లు 24 గంటలపాటు హాస్టల్‌కే పరిమితమవుతున్నాం. హాస్టల్ నిర్వాహణలో భాగంగా మా కుటుంబాల బాధ్యతలను మరిచిపోయాం. ఇంటికిదూరంగా ఉంటూ పిల్లల భద్రతే లక్ష్యంగా , చాలీచాలని వేతనాలకు కోసం పనిచేస్తున్నాం. వేసవి కాలంలో సైతం జీతాలు చెల్లించడంలేదు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి:బి. జ్యోతి, వాచ్‌మెన్



ఆదర్శ పాఠశాలల హస్టళ్లల్లో పనిచేస్తున్న సిబ్బందికి కనీత వేతనాలు అమలు కావడంలేదు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. మేము చేసే హాస్టల్ రికార్డుల నమోదు, నిర్వాహణ పనిభారంను ప్రభుత్వం గుర్తించడంలేదు. ఇప్పటికైనా మాకు కనీస వేతనం రూ.25 వేలు అమలు చేయాలి.ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి, వాచ్‌మెన్‌లకు ఉద్యోగ భద్రత కరువైంది. రోజువారి కూలికంటే తక్కువ వేతనాలకు పనిచేస్తున్నాం. ఉద్యోగ భద్రతను కల్పించి సెలవులను మంజూరు చేయాలి.

ఎనిమిది గంటల పనిదినాలు అమలు చేయాలి: మంజుల, ఏఎన్‌యం, సంగెం




ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస పనివేళలు అమలు చేయాలి. 24 గంటలపాటు హాస్టల్‌లోనే విధులు నిర్వహిస్తున్నా. ఎనిమిది గంటల పని వేళలను అమలు చేయాలి. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించడంతోపాటు కనీస వేతన హక్కు చట్టం ప్రకారం వేతనాలను అందించాలి.

ఆకర్షణగా.. వరంగల్ కోట

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరంలో పర్యాటకులను ఆకర్షించేది వరంగల్ కోట. దక్షిణ భారత దేశంలో శిల్పకళకు మచ్చుతునక ఈ కోట. కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడు క్రీ.శ 1199 లో కోట నిర్మాణం మొదలు పెట్టాడు. అతని కుమార్తె రాణి రుద్రమ దేవి 1261లో ఈ నిర్మాణాన్ని పూర్తి చేసింది. ప్రస్తుతం ఈ కోట శిధిలాలను మాత్రమే ఇక్కడ చూడవచ్చు. ఈ కోట నాలుగు పెద్ద ప్రవేశ ద్వారాలు కలిగిఉన్నది. చరిత్ర మరియు పురాతన కట్టడాల మీద ఆసక్తి కలిగి ఉన్నవారికి ఈ కోట సందర్శనీయంమైనది. రాతిపై చెక్కబడిన సింహాల వంటి జంతువులు మరియు స్వాన్స్ వంటి పక్షులు కళాకారుల ఆ నాటి కళాకారుల పనితనానికి నిదర్శనం. కాకతీయుల నాటి పురాతనమైన రాతి కట్టడాలతో పర్యాటకులను కనువిందు చేస్తున్న ఖిలావరంగల్ కోట ప్రాంతాన్ని మరింతగా అభివద్ధి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తరువాత దీనిని ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణా పురావస్తు శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. వరంగల్ మధ్య కోటలోని నాలుగు కాకతీయ కళాతోరణాల మధ్య రూ.4కోట్లతో సౌండ్స్, లైటింగ్, లేజర్‌షోను ఏర్పాటు చేశారు. ఈ కోటను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు సందర్శించవచ్చు. ప్రస్తుతం ఈ కోటలోని శిధిలాలను మాత్రమే దర్శించవచ్చు. దేవ తల విగ్రహాలు, కోట గోడలు, కోటలోని భాగాలను చూడవచ్చు. కోట చుట్టూ కట్టబడిని మట్టి గోడ, రాతి గోడను కూడా చూడవచ్చు. రుద్రమదేవి కాలంలో అసమానంగా వెలుగొందిన ఈ కోట తరువాత రుద్రమదేవి మనుమడు రెండవ ప్రతాప రుద్రుని కాలంలో ఢిల్లీ సుల్తాను అల్లావుద్దీన్ ఖిల్జీ సేనానాయకుడు మాలిక్ కపూర్ లక్ష సైన్యంతో ఈ కోటమీదకు దండెత్తి వచ్చాడు. ఈ ఆక్రమణలో కోట నాశనం చేయబడింది. తరువాత కూడా చాలాసార్లు ఢిల్లీ సుల్తానుల ఆక్రమణలకు ఈ కోట గురైంది. అక్కడనుండి దీని ప్రాభవం కోల్పోయింది.





ఎలా వెళ్లాలి ?


చారిత్రాత్మకమైన ఈ ఓరుగల్లు కోట వరంగల్ రైల్వేస్టేషన్ నుండి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. బస్ లలో లేక ఆటోలలో వెళ్లవచ్చు.















భావితరాల వారసత్వం... వేయి స్తంభాల గుడి





నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ సామ్రాజ్య కళాపిపాసకు మచ్చుతునకగా, భావితరాలకు వారసత్వంగా వేయి స్తంభాల గుడి నిలుస్తోంది. వరంగల్ నుండి సుమారు 5కి.మీ. దూరంలోనూ హనుమకొండ నగరం నడిబొడ్డున ఈ గుడి ఉంది. కాకతీయుల శిల్పకళా శైలితో అలరారే ఈ త్రికూటాలయంలో నక్షత్రాకార పీఠంపై రుద్రేశ్వరుడు ప్రధాన అర్చామూర్తిగా లింగ రూపంలో భక్తుల పాలిట కొంగుబంగారమై కొలువైఉన్నాడు. ప్రధానాలయం తూర్పుకు అభిముఖంగా అధ్భుతమైన వాస్తుకళతో అలరారుతూ చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఆలయ ముఖమండపానికి ఉత్తరాభిముఖమైయున్న నందీశ్వని విగ్రహం నల్లరాతితో మలచబడినదై కళ్యణ మంటపానికి మరియు ప్రధానాలయాలకు మధ్యన ఠీవీగా దర్శనమిస్తుంది. ఉత్తర ప్రాకార ద్వారం గుండా ఆలయ ప్రాంగణంలోనికి ప్రవేశించగానే నిలువెత్తు పానవట్టం లేని లింగాలపై కరవీర వక్షం పుష్పార్చన చేస్తున్నట్టుగా గాలికి రాలే పూవులు సువాసనలు వెదజల్లుతూ లింగాలపై పడే దశ్యం చూసిన పిమ్మట ఈశాన్య దిశలో అలనాటి కోనేటిని దర్శించొచ్చు. ప్రధానాలయం నక్షత్రాకార మంటపంపై రుద్రేశ్వరుడు, విష్ణు, సూర్య భగవానులకు వరుసగా తూర్పు, దక్షిణ, పడమరలకు అభిముఖంగా మూడు ఆలయాలు ఏక పీఠంపై అద్భుతమైన శిల్పకళతో మలచబడినవి. సజీవంగా గోచరమయ్యే నందీశ్వరుడినికి ఎదురుగా ఉత్తర దిశగా ద్వార పాలకులుగా ఉన్నట్లుగా నిలచిన గజ శిల్పాలను దాటి సభామంటపంలోనికి వెళ్ళిన పిదప విఘ్నేశ్వరున్ని అర్చించి భక్తులు రుద్రేశ్వరున్ని దర్శిస్తారు. ఆలయ మంటపంపై లతలు, పుష్పాలు, నాట్య భంగిమలో ఉన్న స్త్రీమూర్తులు, పలు పురాణ ఘట్టాలను శిల్పాలుగా మలచిన తీరు చూపరులను ఆకర్షిస్తాయి. కళ్యాణ మంటపం మరియు ప్రధానాలయాన్ని కలిపి మొత్తం వేయి స్తంభాలతో నిర్మించిన కారణంగానే ఈ ఆలయానికి వేయి స్తంభాల దేవాలయమనే పేరు ప్రసిద్ధి. నీటి పాయపై ఇసుకతో నిర్మించిన పుణాదిపై భారీ శిల్పాలతో కళ్యాణ మండపం నెలకొల్పిన తీరు కాకతీయుల శిల్పకళా చాతుర్యానికి అద్దం పడుతుంది. ఆలయ వాయువ్య దిశలో వాయుపుత్ర అభయాంజనేయ స్వామి, నాగ ప్రతిమలు కొలువైనవి. ఆనాటి రహస్య సైనిక కార్య కలాపాలకొరకై ఓరుగల్లు కోట, ఇతర నిగూఢ కాకతీయ సామ్రాజ్య స్థావరాలను కలుపుతూ భూ



అంతర్భాగం నుండి నెలకొల్పిన మార్గపు ద్వారాన్ని కూడా దర్శించొచ్చు. భద్రతా కారణాల దష్ట్యా మరియు రహస్య మార్గం ధ్వంసమైన కారణంగా ఈ ద్వారం ప్రస్తుతం మూసివేయడం జరిగినది.మాఘ, శ్రావణ మరియు కార్తీక మాసాలలో ఆలయ సందర్శన విశేష ఫలాన్నిస్తుందని నమ్మకం. మహా శివరాత్రి, కార్తీక పౌర్ణమి, గణేశ నవరాత్రుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. మహా శివరాత్రి, కార్తీక పౌర్ణమి పర్వది నాలలో ఇసుక వెస్తే రాలనం తగా భక్త జన సందో హం రుద్రేశ్వం ్సన్ని దర్షి స్తారు. మ ు వ ా న్యా స పుర్వక రుద్రాభి షేకాలు, బిల్వార్చ నలు, శతసహస్ర



దీపాలంకరణలు, నిత్యపూజలు, అన్నరాశితో జరిగే ప్రత్యేక అలంకరణలతో అలరారే రుద్రేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో దర్శించడం దివ్యానుభూతిని మిగిలిస్తుందనడం నిస్సంశయం.ఇంతటి ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి దూరప్రాంతాల వారు కాజీపేట గానీ, వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకున్న పిదప బస్సు లేక ఆటోల గుండా 5 కి.మీ. దూరంలో నున్న హనుమకొండ నగరానికి చేరుకొని ఆలయ వేళల్లో రుద్రేశ్వర స్వామిని దర్శించవచ్చు. (ప్రస్తుతం ఈ ఆలయంలోని శిల్పకళాశోభితమైన స్థంభాలన్ని విడదీసి పునర్ నిర్మాణముకొరకు ప్రక్కన బెట్టారు) వరంగల్లు నుంచి షుమారు 7కిలో మీటర్లుంటుంది.



నాటి నిర్మాణ కౌశల్యానికి మచ్చుతునక...

నాటి ఆహారవిహారాదులను కళ్ళకు కట్టినట్లు కనిపించే జానపదుల బొమ్మలు, తరులతాగుల్మాదులు స్తంభాల కలంకారములుగా శోభిల్లాయి. పువ్వురేకుల మడతల్లోనించి సన్ననితీగ, లేక దారంకూడా దూర్చి తీయవచ్చు. ఈ ఆలయంలో నంది నల్లరాతిలో సొంపుగ చెక్కబడింది. మెడ పట్టెడలు వగయిరాలు బహుసున్నితంగా చెక్కబడ్డాయి. శిల్పములు ఒక ఎత్తయితే రెండోవంక ఆలయం గర్భ గుడిలోకి డబల్ వాల్ సిస్టములో ఎయిర్ కండిషండ్ చేయబడినట్లు చల్లటిగాలి మాత్రం తగినంత మేరకు వచ్చునట్లు ఏర్పాటు చేయబడింది.

దేశంలోనే ప్రసిద్ధి...

వరంగల్ జిల్లా, హనుమకొండలో ఉన్న వెయ్యి స్తంభాల గుడి మన రాష్ట్రంలోనే కాదు, మొత్తం దేశంలోనే ప్రసిద్ధి పొందింది. ఆలయ ప్రాంగణంలో అడుగు పెట్టగానే మహా ఉద్వేగానికి లోనవుతాం. సోపానాల (మెట్లు) దగ్గరి నుండి గోడల వరకూ దేన్ని చూసినా ప్రాణం లేచివస్తుంది. కుడ్యాలమీద తీర్చిదిద్దిన శిల్పాలు దివ్యలోకంలో అడుగుపెట్టిన భావన కలిగిస్తాయి.ఇది చాలా పురాతనమైన గుడి. దీన్ని 12 వ శతాబ్దంలో కాకతీయ రాజు రుద్రమదేవుడు నిర్మించాడు. కాకతీయులు, అనంతర రాజులు ఈ ఆలయానికి వచ్చి నమస్కరించుకుని సేద తీరేవారని చెప్పే కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఇలాంటి ప్రాచీన దేవాలయాలను, అపురూపమైన శిల్ప సంపదను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు అందరిపై ఉంది.

సాధారణ ఎన్నికల నిర్వహణ విధానంపై సమీక్ష

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సాధారణ ఎన్నికల నియమావళి-2023 ఈఎస్‌సీ, ఈఎస్‌పీఎస్‌ల గుర్తింపు కోసం ప్రామాణిక నిర్వహణ విధానంపై సమీక్ష హన్మకొండ ఐడీఓసీలో నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్ సీపీ రంగనాథ్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మునిసిపల్ కమీషనర్ షేక్ రిజ్వన్ భాషా పాల్గొన్నారు. ఈ ఎన్నికల ఎక్సపెన్డిచర్ నోడల్ అధికారులు, రీజినల్ ఇంటెలిజెట్ అధికారి వరంగల్,జాయింట్ కమిషనర్ సేల్స్ టాక్స్,జిల్లా ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రైల్వే పోలీసు ప్రొటెక్షన్ ఫోర్స్ వరంగల్ , మూడు నియోజకవవర్గాల ఈఆర్‌ఓ టీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రంగనాథ్ మాట్లాడుతూ ఎన్నికల వ్యయం నివేదికలు క్యాష్ సిజ్, లిక్కర్, జ్యువలరీసీజ్ చేసినప్పుడు అబ్జర్వర్లు కమిటీ ద్వారా సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఏదేని ఆరోగ్య ఖర్చులకు, పెళ్లి ఖర్చుల కోసం ఎక్కువ మొత్తం డబ్బుకు తీసుకు వెళ్లినట్టైతే అందుకు తగిన వివరాలు వారి వద్ద ఉండేలా చూడాలని అన్నారు. అట్టి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల వ్యయం వివరాలు సేకరణలో బాగంగా ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం తోన్నిటింగ్ ఏర్పాటు చేసి వారి నివేదికలను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ గత ఎన్నికల నియమ నిబంధనలను అనుసరిస్తూ రానున్న ఎన్నికలలో నియోజక వర్గాల వారీగా ఎన్నికల ఖర్చులు, గుర్తించాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 20 న మళ్ళీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, నియోజక వర్గాల వారీగా వర్నలేబుల్ పోలిగ్ బూత్ లు, సమస్యాత్మక పోలింగ్ బూత్ లను గుర్తించి నివేదికలు సమర్పించాలని అన్నారు. గత ఎన్నికల నివేదికలను బట్టి రానున్న ఎన్నికల దిశ నిర్దేశం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వన్ బాషా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించు నివేదికల ఆధారంగా ప్రస్తుత ఎన్నికలు నిర్వహణకు ఉపయోగపడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకా డే,నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి , సంబంధిత ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురు ఇన్స్‌పెక్టర్లు, ఐదుగురు సబ్ ఇన్స్‌పెక్టర్ల బదిలీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్‌పెక్టర్లను, ఐదుగురు సబ్ ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. సిసిఎస్‌లో ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న కె.సూర్యప్రసాద్‌ను మహిళా పోలీసుస్టేషన్ 1కు, వీఆర్‌లో ఎండి.ఉస్మాన్ షరీఫ్‌ను స్పెషల్ బ్రాంచ్‌కు, విఆర్‌లో వున్న ఓ రమేష్‌ను స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీచేస్తూ ఉత్తర్వులిచ్చారు.

మామునూరులో ఎస్సైగా పనిచేస్తున్న ఎన్. క్రిష్ణవేణిని కాజీపేటకు, పరకాలలో పనిచేస్తున్న ఎం. రమేష్‌ను కాజీపేటకు, ఇంతేజార్ గంజ్‌లో పనిచేస్తున్న జి.వెంకన్నను మిల్స్‌కాలనీకి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పనిచేస్తున్న బి. హరిక్రిష్ణను మిల్స్ కాలనీకి, కాజీపేటలోని ఎండి తాజ్ మహ్మద్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండకుచెందిన పుల్లూరి సత్యవతికి ఆర్థిక సహాయంగా మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.2 లక్షలు చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సరోజనహరికిషన్,ఎంపీపీ రమేష్‌నాయక్, సొసైటీ ఛైర్మన్ మారం రాము, మండల పార్టీ అధ్యక్షు లు సూరయ్య,బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌యాదవ్, మాజీ సొసైటీ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ గుంటుక సోమయ్య,శివకుమార్, నరేందర్‌రెడ్డి, సారంగం పాల్గొన్నారు.

నేను రైతుబిడ్డను...మాజీ ఎమ్మెల్యేలు కాంట్రాక్టర్లు





రైతులను కడుపుపెట్టుకుని కాపాడుకుంటా

ఏజెండా లేని ప్రతిపక్షాలకు మిగిలింది జెండే

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ

నర్సంపేటలో నాపై పోటీ చేద్దామనుకున్న మాజీ లిద్దరూ కాంట్రాక్టర్లేనని నేను మాత్రమే రైతు బిడ్డను, బ్రతికినంత కాలం రైతుబిడ్డగానే పాలనందిస్తానన్నారు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి. ఏపాటి కష్టమొచ్చిన రైతులను కడుపునపెట్టుకుని కాపాడుకుంటానన్నారు ఎమ్మెల్యే పెద్ది. శుక్రవారం రెడ్లవాడ రైతు వేదికలో పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ సొసైటీ ఛైర్మన్ జలగం సంపత్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది హాజరయ్యారు. సర్పంచ్ రావుల శ్రీలతప్రసాద్, ఎంపీపీ రమేష్, జెడ్పిటిసి సరోజనహరికిషన్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, ఉపాధ్యక్షులు ఆవుల శ్రీనివాస్‌లతోకలిసి రైతులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని రెడ్లవాడ, గొట్లకొండ రెవెన్యూ గ్రామాల్లో 860మంది రైతులకు గాను 808 ఎకరాలకు రూ.80.80 లక్షలు చెక్కులు మంజూరు జరిగిందన్నారు. తెలంగాణలో సీఎం కేసిఆర్‌రాజకీయాలకు సంబంధం లేకుండా 9 పని దినాల్లో సర్వేచేసి ఆన్‌లైన్ చేయించారన్నారు. గ్రామగ్రామాన ఐదారు గురుమాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు కానట్లయితే అలాంటి రైతులకు న్యాయంచేసేందుకు రూ.10వేలు తప్పిపోతే ఒక్కో రైతుకు రూ.20వేల సబ్సిడీ ఇప్పంచే బాధ్యత నాదని ప్రభుత్వ పరంగా ప్రకటన చేసామన్నారు. ఏఈఓలతో రీసర్వే చేయించి రైతుకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలు అందించే బాధ్యతనాదన్నారు. గ్రామాల్లో ఒక్కరిద్దరికి మిస్సయితే ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధికి రాద్ధాంతాం చేస్తున్నాయని, నా దిష్టిబొమ్మ మొట్టమొదటిసారి కాలబెట్టి నాపైఉన్న దిష్టిని తొలగించినందుకు కృతజ్ఞతలన్నారు. రైతు వివరాల సేకరణ నాకు సంబంధం లేదని తెలిసిన కాంగ్రెస్ నాయకులు మొదడులేని అర్ధరహిత ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. చెక్కులు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ఈ ధర్నాలో నాబొమ్మ కాలబెట్టి నియోజకవర్గంలో నాపైనున్న ఆధరాభిమానాలు,ఆశీర్వచనాలు వస్తున్న క్రమంలో దిష్టితీసేందుకు చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఘర్షణ పెట్టుకోవడం లేదని, నవ్వుతూనే ఉంటానని, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు. నియోజకవర్గంలో 50 వేల మంది రైతులకు పంటల నష్టం నమోదైతే 40 వేలమందికి చెక్కులు మంజూరు చేయించిన ఘనత నాదేనన్నారు. రూ.75 కోట్ల యంత్రాలు 50 శాతం సబ్సిడిపై ఇవ్వాలని పైపులు, మోటార్లు,వ్యవసాయ యంత్రాలను ప్రతి గిరిజన, దళిత, బడుగుబలహీనవర్గాల ఇంటింటికి చేర్చుదామన్నారు.

నర్సంపేటలో ప్రతిపక్ష పార్టీలకు జెండే మిగిలిందని ఏజెండా లేకుండా పోయిందన్నారు. నామీద పోటీ చేస్తానన్న ఇద్దరే నాయకులున్నారో మాజీలు కాంట్రాక్టర్లు, నాలెకాక్క రైతు బిడ్డలు కాదన్నారు. రైతుల గురించి నాకు తెలిసినంతా వాళ్లకు తెలియదని వాళ్ళిద్దరూ ఎప్పటికి కాంట్రాక్టర్లే, నేనెప్పటికి రైతు బిడ్డనే. నేను బ్రతికున్నంతకాలం నియోజకవర్గ ప్రజలకు రైతు బి డ్డగానే పాలనచేస్తానన్నారు. బడీడు వయస్సులోనే నేను మోటకొట్టి వ్యవయసాయం చేసిన రైతుబిడ్డను. రైతులపట్ల నాకున్న ఆందోళన ఎదుటోళ్లకు లేదు ఉండదనేది ప్రజలేగుర్తించాలి.నిండుగా రైతుల ఆశీర్వాదంతో బ్రతికున్నంతకాలం సేవ చేస్తామని, రా ష్ట్రంలో ఉన్న పథకాలు, కేసిఆర్ ఆశీర్వాదంతో గొట్లకొండ రైతులకు లిఫ్ట్ పెట్టాలని, ఆ జీవో పట్టుకొస్తానని హామీనిచ్చారు. ఒకేసారి తండాకు బీటీ రోడ్డు, ప్రతీఇంటి వరకు సీసీ రోడ్డు వేసే అవకాశమిచ్చిన ప్రజలకు, కేసిఆర్‌తోపాటు 30 ఏళ్లఅధికారంలో ఉండి చేయలేని పనులన్నింటిని చేసిపెట్టే అవకాశం కల్పించిన గతపాలకులైన బిజెపి, కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త పథకాల ను నర్సంపేటలో పంపిణీ చేసిన పేరు, ఖ్యాతి, ఫలాలు ఇంటింటికి వచ్చేలా పనిచేస్తానన్నారు. రాజకీయ ఘర్షణలతో అభివృద్ధి జరుగదని, అధికారులు పనిచేయరని, తప్పు జరిగితే పాలన పరంగా నిలదీయాలన్నారు. దాడులు చేస్తే చెక్కులు నిలిపేయాలనే కుట్రలు పన్నుతున్నారన్నారు. చెక్కులొచ్చిన బిజెపి, కాంగ్రెస్‌నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.వ్యవసాయ యంత్రీకరణ పరికరాలకు దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

కార్యక్రమంలో సొసైటీఛైర్మన్లు మారంరాము,గంట దామోదర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పూర్ణ, సుబ్బారెడ్డి,సోమయ్య, బాలక్రిష్ణ, సారంగం, చెన్నకేశవరెడ్డి, వీరభద్రయ్య వెం కన్న, శ్రీనివాస్, జయరాం, శివకుమార్, హరిలాల్, వీరన్న కిషన్, వేణుగోపాల్, దేవేందర్, ఏడీఏశ్రీనివాసరావు, ఏఓ నాగరాజు,రాజీవ్‌లోచన్,అరుణ్,నాగరాజు, వినేకర్, రంజిత్ పాల్గొన్నారు.

ప్రతీఓటరు వివరాలు పక్కాగా ఉండాలి

ఏఆర్ఓ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

ప్రతీఓటర్ వివరాలు పక్కగా ఉండాలని ఏఆర్ఓ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధానకార్యాలయం కౌన్సిల్‌హాల్‌లో 106 నియోజకవర్గంలోని వరంగల్, ఖిలావరంగల్ ఏఈ ఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో ఓటరు జాబితాలోని ఏఎస్‌డిపై తీసుకుంటున్న చర్యలపైసమీక్షించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జారీచేసిన ఎస్ఎస్ ఆర్‌లో నియోజకవర్గంలోని ఓటరు జాబితాలలోని బీఎల్ ఓల ద్వారా చేసిన పరిశీలించి ఏఎస్‌డిల పరిశీలన చేసి రిమార్క్‌లతో కూడిన చెక్‌లిస్ట్ జాబితాను వెంటనే అందజేయాల్సిందిగా సూచించారు. ఒకేవ్యక్తి రెండు అంతకు మించి వేరు వేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైనట్లుగా ఉన్నట్లయితే అందులో ఓటరు నిర్ణయం మేరకు ఒక్క పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగాఉంచి మిగిలిన స్థానాలనుండి తొలగించాలని సూచించారు.

ఈ సమావేశంలో బల్దియా సెక్రటరీ విజయలక్ష్మి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వరంగల్, ఖిలా వరంగల్, తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా ?



సీపీ రంగనాథ్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావు సవాల్

ఈనెల12న వరంగల్ జిల్లా బంద్‌కు పిలుపు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో గాయాలైన విద్యార్థులను దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే మధవనేని రఘునందన్ రావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీపీ రంగనాథ్ కేయూ విద్యార్థుల కేసును తప్పుదోవ పట్టించారని విమర్శించారు. కేయులో జరిగిన ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని వరంగల్ సీపీ రంగనాథ్‌కు సవాల్ విసిరారు. ఈ విషయంపై వరంగల్ సీపీ తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలన్నారు. విద్యార్థులను అరెస్టు చేస్తే పోలీస్‌స్టేషన్ తరలించాలలేగానీ.. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలోకి ఎందుకు తీసుకెళ్లారని ప్రశ్నించారు. విద్యార్థులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారా? లేదా గుండెపై చేయి వేసుకొని చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో సీపీ ప్రవర్తన సరిగ్గా లేదని, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్సార్ పాలనలో కూడా ఇన్ని దౌర్జన్యాలు జరగలేదన్నారు. దీనిపై హెచ్ఆర్సీని ఆశ్రయిస్తామన్నారు. ఈ ఘటనపై న్యాయ పరంగా పోరాడతామని రఘునందన్‌రావు వెల్లడించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరికిని రసనగా సెప్టెంబర్ 12న వరంగల్ జిల్లాబంద్‌కు పిలుపు నిస్తున్నట్లు ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రకటించారు.

ఆగ్రహించిన అన్నదాత - నిర్బంధంలో అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కనీసం గుంట భూమి కూడా లేని వారికి వేళల్లో పంట నష్టం అందిస్తూ, వ్యవసాయం చేస్తూ వడగళ్ల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆగ్రహించిన అన్నదాతలు వ్యవసాయ అధికారులను నిర్బంధించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం మండల పరిధిలోని తోగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల రైతులు పాసుబు క్కులతో వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులను నిర్బంధించారు. ఈసందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ, రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా అర్హత ఉండి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందలేదన్నారు. రైతులకు పంట నష్టం అందే వరకు అధికారుల తీరుపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. హుటి హుటిన ఎస్సై తోటమహేందర్ తన సిబ్బందితో వ్యవసాయ కార్యాలయానికి చేరుకొని నష్ట పరిహారం అందని రైతుల పేర్లు వివరాలను నమోదు



చేసుకోవాలని అధికారులకు సూచించడంతో దీంతో ఆందోళన సద్దుమణిగింది.

వెంటనే అధికారులపై ఫిర్యాదు ....



వ్యవసాయ అధికారులు ఏ డి ఏ, ఏవో, ఏ ఈ ఓ ల పై చీటింగ్ కేసు నమోదు చేసి వారిపై విచారణ నిర్వహించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో తోగరు చెన్నారెడ్డి, ఆధ్వర్యంలో రైతులు ఫిర్యాదు చేశారు.

హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

మున్సిపల్ పారిశుధ్య కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11న నిర్వహించతలపెట్టిన మున్సిపల్ పారిశుధ్యకార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం గ్రేటర్ 2, 66వ డివిజన్ పరిధిలోని హసనపర్తి, గుండ్లసింగారం గ్రామాలలో పారిశుధ్య కార్మికుల పాయింట్లలో కలిసారు. అనంతరం సీఐటీయూ టీఎమ్మార్పీఎస్ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లోలాగా ఇక్కడ కూడా రూ.21 వేల కనీస వేతనం అమలు చేయాలని, 452 మంది కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనం ఇవ్వాలని, స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని, ఈఎస్ఐపిఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చనిపోయిన పారిశుధ్యకార్మికుల కుటుంబాలకు దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని, రూ.25 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, 8 గంటల పని గంటలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికుల అడ్డాలలో డిమాండ్స్‌తో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల సెప్టెంబర్ 11న వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు జరుగు ధర్నాలో వేలాదిగా కార్మికులు తరలిరావాలని, సెప్టెంబర్ 30న హైదరాబాదులో జరుగు మహాధర్నా లో 60 వేల మంది కార్మికులు తరలిరావాలని సీఐటీయూ టీమ్మార్పీఎస్ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, వేల్పుల ధర్మరాజు, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, జావాన్ల భిక్షపతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఐక్యం చేసిన భారత్ జోడోయాత్ర : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ అగ్రనేత గౌరవనీయులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర భారతదేశ ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిందని దేశాన్ని మరింత ఐక్యం చేసిందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ గారి భారత్ జోడోయాత్ర చేపట్టి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఏఐసిసి మరియు పిసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్రలో భాగంగా ఈ రోజు హన్మకొండ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్లో లష్కర్ సింగారం (రంగ్‌బార్) దగ్గర నుండి ప్రారంభమై గంగపుత్ర కాలని, గోపాల్ పూర్ క్రాస్, సంమయ్య నగర్, మాధవ నగర్, విజయనగర్‌కాలనీ, వినాయక టెంపుల్ (టి.బి.హాస్పిటల్ వెనక వైపు) మీదుగా సాగి ఆదర్శ కాలని వద్ద ముగిసింది. ఈ సందర్భంగా పాదయాత్రలో నాయిని రాజేందర్‌రెడ్డి తనను కలిసిన చిరు వ్యాపారులు, పాదాచారులు, కాలని వాసులతో మాట్లడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలను ఆదుకున్నాం.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎం.ఎల్.ఏ. అనుచరులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయి.దళిత బందు గృహలక్ష్మి పథకాలు నిజమైన లబ్ది దారులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ ఎం.ఎల్.ఎ.లకు. మంత్రులకు తొత్తులుగా వారి చెప్పు చేతల్లో ఉండే వారికీ మాత్రమే అందుతున్నాయి. ఎస్,సి, బి.సి. మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇప్పటి వరకు ఇవ్వలేదు.నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ కలగానే మిగిలింది. ఇప్పటి వరకు ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు తొమ్మిదినర ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో సుమారు ఆరు సంవత్సరాలు గా పూర్తి చేసి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఎందుకు ఇవ్వలేదో ఎం.ఎల్.ఎ. ప్రజలకు జవాబు చెప్పాలి. నగర అభివృద్ధిపై ఎంఎల్ఏ వినయ్ భాస్కర్ కి బిఆర్ఎస్ నాయకులకు ఒక పక్కా ప్రణాళిక లేదు. 100 ఫీట్ రోడ్ లో నిర్మిస్తున్న డ్రైనేజి పనులు నత్త నడకన సాగుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడంలో స్థానిక ఎంఎల్ఏ బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.గోపాల్ పుర్ చెరువు ఆక్రమణకు గురికావడం వల్ల మొన్నటి వర్షాలకు వరద నీరు పోవడానికి ఆటంకం ఏర్పడి డివిజన్లోని లోతట్టుప్రాంతాలు మొత్తం నీట మునిగాయి. ఆక్రమణ దారు లపై మరి మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు? వేల కోట్లతో నగరాన్ని అభివద్ధి చేశాం అంటున్న ఎమ్మెల్యే మరి మొన్నటి వర్షాలకు హన్మకొండ నగరమంత ఎందు కు జలమయమయింది? ఇదేనా మీ ప్రగతి ? అభివృద్ధి ? అభివద్ధిపై నిలదీస్తే మా పార్టీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారు.

పోలీసులను అడ్డం పెట్టుకొని మంత్రులు ఎంఎల్‌లు ప్రతిపక్ష నాయకుల గొంతులను నొక్కుతున్నారు. బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ, రైతుకు వెన్నెముకగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ.మనం ఏదైనా సాధించుకోవాలన్న, దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివద్ధి జరుగుతుంది పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు బంద్రు శోభారాణి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ రియాజ్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షుడు బాబాభాయి, ఎర్ర మహేందర్, ఎర్ర కావ్య, చేపురి శ్యాం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మిర్జా అజీజు ల్లాబేగ్, అధ్యక్షుడు కూర వెంకట్, జిల్లా మహి ళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, పల్లకొండ సతీష్, రోహీ మున్నిసా బేగం, సీనియర్ నాయకులు నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, డివిజన్ అధ్యక్షులు, యూత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యతోనే గొప్ప భవిష్యత్తు : కిట్స్ ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ అశోకిరె డ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్ ఫర్ ఎస్ఐ హెచ్-2023 క్యాక్రమాన్ని ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 6మంది విద్యార్థులతో 85 టీములు చురుకుగా పాల్గొన్నాయని, వారి ఆవిష్కరణలను ప్రదర్శించారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సి-ఐ స్క్వేర్ అర్‌ఈ) కింద ఇంటర్నల్ హ్యాకథాన్ ఫర్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023 (యస్ఐహెచ్) అనే ప్రోగ్రాం విద్యార్థుల సాంకేతికంగా నైపణ్యాభివద్ధి సామర్థ్యల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అభివద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఈ రకమైన విద్యార్థుల సాంకేతిక వేదికలను ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అలవర్చుకుంటున్నారన్నారు. అంతర్గత హ్యాకథాన్ థీమ్‌లు, స్మార్ట్ ఆటోమేషన్, ఫిట్‌నెస్, స్పోర్ట్స్, హెరిటేజ్, కల్చర్, మెడ్‌టెక్/బయోటెక్/హెల్త్ టెక్, అగ్రికల్చర్ ఫుడ్ టెక్, రూరల్ డెవలప్‌మెంట్, స్మార్ట్ వెహికల్స్, రోబోటిక్స్ డ్రోన్స్, ట్రాన్స్‌పోర్టేషన్ లాజిస్టిక్స్, స్మార్ట్ ఎడ్యుకేషన్, క్లీన్, గ్రీన్ టెక్నాలజీ, వ్యవసాయం, ఆహార సాంకేతికత, గ్రామీణాభివద్ధి, బ్లాక్‌చెయిన్, సైబర్ సెక్యూరిటీ, పునరుత్పాదక, స్థిరమైన శక్తి, విపత్తు నిర్వహణ, బొమ్మలు, ఇతరాలు. సంస్థ ఐస్క్వేర్‌ఆర్‌ఈ సంస్కతిని పెంపొందించడానికి విద్యార్థుల వర్క్‌షాప్‌లు, ఫలవంతమైన చర్చా సమావేశాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ స్క్వేర్ అర్‌ఈ సెంటర్ హెడ్, ప్రొఫెసర్ కె.రాజానరేందర్‌రెడ్డి, ఐఐసి, కిట్స్ ప్రెసిడెంట్, డాక్టర్ సునీల్ ప్రతాప్‌రెడ్డి, సీఎస్ఈ-ఎస్ ఇంఛార్జి హెడ్ ప్రొఫెసర్ వి.శంకర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్ కుమార్ దోర్తి, డాక్టర్ యస్.కిరణ్, కె.అజిత్‌రెడ్డి, ప్రణవ్‌చంద్ర, వషిక, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్‌లకు సన్మానం

నవతెలంగాణ-కాజీపేట



లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే సందర్భంగా కడిపికొండ గ్రామం లోని లయన్స్ భవనంలో జర్నలిస్టులు నరేందర్, అచ్యుత్, పాల రవి కుమార్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఆర్ కె బాలకష్ణ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులు,అన్యాయాలను నిర్భయంగా వివిధ సమాచారాన్ని మీడియా ద్వార ప్రజలకు చేరావేస్తున్న విలేకరుల కషి గొప్పదాన్నరు . ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అమరనాథ్, ట్రెసరర్ రాజేందర్, సభ్యులు బెలిదె కిషన్, దొంతుల ప్రవీణ్, దయాకర్ రెడ్డి, హరినాథ్, డోలి రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
14
హనుమకొండ
శనివారం || సెప్టెంబర్ 09, 2023 || www.navatelangana.com

ఘనంగా లక్కాకులమ్మ జాతర

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని గట్ల నర్సింగాపూర్ కొండలపై లక్కాకులమ్మ జాతర అత్యంత వైభవంగా శుక్రవారం జరిగింది లక్కాకులమ్మ దేవస్థాన దర్శనం అనంతరం సందర్శకులు ప్రకతికి రమనీయంగా ఉన్నటువంటి కొండ కోనల్లో ఎత్తైన గుట్టలు వాగులు లోయ లను వీక్షించి సేదా తీరారు దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కమూడి ప్రభుదాస్ ఆధ్వర్యంలో సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు ముల్కనూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

12 వరకు దళిత బంధు దరఖాస్తుల స్వీకరణ

ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత అందజేస్తున్న దళిత బంధు పథకానికి ఈ నెల 12 వరకు దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న రెండో శనివారం, 10న ఆదివారం కావడంతో కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడానికి ప్రభుత్వ సెలవులు ఉండడంతో, లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజులు అదనంగా అవకాశం కల్పిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ అవకాశాన్ని దళిత బంధు దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలి

ఐదవరోజుకి చేరిన కేయూ రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-కెయుక్యాంపస్

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని లి లియూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్ గారులి డిమాండ్ చేశారు శుక్రవారం వారం నాడు కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం సలహాదారులు డాక్టర్ ఈ అంజన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గత 130 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ లిడాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులని రెగ్యులరైజ్ చేయాలని చెప్పింది కాబట్టి అ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ అనిల్ కుమార్, వాణి, సంతోష్ కుమార్ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, జరుపుల చందులాల్, డాక్టర్ వీణ, అర్థి ప్రసాద్, మధుకర్ రావు, రాజన్ బాబు, తూర్పాటి వెంకటేష్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ బ్రహ్మయ్య, సలోని ఫాతిమా డాక్టర్ శ్రీదేవి, మంజుల, డాక్టర్ కల్పన, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సత్యజాల, డాక్టర్ చంద్రశేఖర్, ఈ రాజేశ్వరి, నాగేశ్వరరావు, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ సంగీత్ కుమార్, అమరేందర్ రెడ్డి ,దయాకర్, రమేష్ ,సాహితీ, చీకటి శ్రీనివాస్, స్వప్న, వాణిశ్రీ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి: టీపీటీఎఫ్



నవతెలంగాణ-హన్మకొండ

విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన స్కేలు అమలు చేయాలని టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత 11 రోజులుగా ఏకశిలా పార్క్ వద్ద వరంగల్,హన్మకొండ జిల్లా ల అద్వర్యములో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో వివిధ హోదాల్లో 22,000 పైగా కాంట్రాక్టు ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారు అని, అన్ని అర్హతలు ఉన్నప్పటికీని వారిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా కనీసం సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా వారితో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పుజారి మనోజ్, అశోక్ లు మాట్లాడుతూ విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తూ రాష్ట్ర విద్యాభివద్ధికి పాటుపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.వారి న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేదాకా ఉద్యమం కొనసాగించవలనని వారికి టి పి టి ఎఫ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ పూర్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ ,తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల హన్మకొండ జిల్లా అధ్యక్షులు మొగిలి చర్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్,వరంగల్ జిల్లా అధ్యక్షులు శశిధర్,ప్రధాన కార్యదర్శి స్వాతి,శ్రీదర్ గౌడ్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోషణపై ర్యాలీ

నవతెలంగాణ-ఐనవోలు



ఉడుత గూడెం అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడి టీచర్ ప్రణీత ఆధ్వర్యంలో పోషణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ నెల పోషణ మాసం సందర్భంగా దానికి సంబంధించిన నినాదాలు చేస్తూ, గ్రామంలోని అన్ని వీధులు తిరగడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సరియైన పోషక విలువలు కలిగిన ఆహారం తినాలని అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా బరిగెల రాధిక, తోట రాజు ,ఆకులపల్లి రవి, వంశీ, రాకేష్,చింటూ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాకవి కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించాలి: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ



ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో హరిత హోటల్‌లో శుక్రవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. కాళోజీ చరిత్రను తెలిపేలా కార్యక్రమాలు రూపొందించాలని, సాంస్కతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు నిర్వహించాలని సూచించారు. కాళోజీ చిత్రమాలికలతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. కాళోజీ నారాయణ రావు అవార్డు అందజేత కార్యక్రమాన్ని అన్ని హంగులతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కాళోజీ ఫౌండేషన్ సభ్యులు అంపశయ్య నవీన్, విద్యార్థి, అశోక్, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

ట్విట్టర్‌కు స్పందించిన ఎమ్మెల్యే ఆరూరి



దివ్యంగురాలికి బ్యాటరీ వీల్ చైర్ అందజేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ట్విట్టర్ పోస్టుకు అనూహ్యంగా స్పందించారు. వికలాంగురాలి దీన స్థితిని చూసిన ఆయన వెంటనే బ్యాటరీ వీల్ చైర్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీలత పుట్టుకతోనే వికలాంగురాలు. అయినా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా గ్రామంలో బట్టల షాప్ నిర్వహిస్తూ స్వయం ఉపాధి పొందుతోంది. అయితే ఆమె ఇంటి నుండి షాప్‌కు, షాప్ నుండి ఇంటికి వెళ్లేందుకు ఇబ్బంది అవుతుండడంతో ట్విట్టర్ వేదికగా మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే అరూరి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డికి ట్యాగ్ చేస్తూ తనకు వీల్ చైర్ అందించాలని కోరింది. దింతో వెంటనే స్పందించిన బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, వికలాంగుల అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డితో మాట్లాడి జెట్టి శ్రీలతకి బ్యాటరీ వీల్ చైర్‌ను అందించారు. దీంతో జెట్టి శ్రీలత మంత్రి కేటీఆర్‌కి, ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి, వికలాంగుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మెన్ వాసుదేవ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు జనగాం ధనలక్ష్మీకిరణ్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కు రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బండి రజనీకుమార్, వీసం సురేందర్‌రెడ్డి, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన భగీరథ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

నవతెలంగాణ-హసన్‌పర్తి



వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను శుక్రవారం భగీరథ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రమేష్ అభినందించారు. వాకర్స్ ఆరోగ్యం కోసం మిషన్ భగీరథ కార్యాలయ భవన సముదాయం అవరణలో ప్రత్యేకంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం నియోజకవర్గ అభివద్ధి నిధులను మాజూరి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగీరథ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోడెం వెంకటశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి చంద్రమోహన్, కోశాధికారి పోతరాజు సారంగపాణి, గౌరవ సలహాదారులు మండల బిక్షపతి, మద్ది బిక్షపతి, పాపిశెట్టి కోటిలింగం, ఉపాధ్యక్షులు గాజుల మోహన్, గాలిబు రాజేందర్, ఇనుగాల పెద్దిరెడ్డి, కొప్పాల సూర్య ప్రకాష్, అమిరిశెట్టి సత్యం, తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్, వీసం రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు అడితల సంపత్ రెడ్డి, మేకల సునీల్, పొట్లబత్తిన రాజన్న, చిదర రఘు, చింతల విశ్వేశ్వర్, బందెల సారంగపాణి, తాడ రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులు బీటా అశోక్, తోట కష్ణమూర్తి, గట్టు జ్యోతి, ఏరుకొండ సంతోష్ కుమార్, వీసం కరుణాకర్ రెడ్డి, పెద్దమ్మ శ్రీనివాస్, పరకాల కమలాకర్, రంగరబోయిన మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, పితిమి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం ధరకాస్తు చేసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాకేష్ రెడ్డి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన రాజస్తాన్ బిట్స్ పిలాని నుండి ఎం ఎస్ ఎం ఎం ఎస్ జంట డిగ్రీ పట్టా పొందారు. కాలేజీ రోజుల్లో రాజస్తాన్ బిట్స్ పిలాని విద్యార్థి సంఘం ఎన్నికల్లో జనరల్ సెక్రటరీ గా అత్యధిక మెజారిటీ తో గెలుపొందినారు. రాకేష్ రెడ్డి 2013 లో బీజేపీలో చేరారు. అంతకుముందు అమెరికాలో ఫేస్బుక్, జెపి మెర్గాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలో ఉద్యోగం చేశారు, అలాగే బెంగళూరు సిటీ బ్యాంక్ మేనేజర్ గా చేసి ఉద్యోగానికి స్వస్తి పలికి ప్రజా సేవ మీద మక్కువతో రాజకీయాల్లోకి వచ్చినారు. అనతి కాలంలోనే వారి శక్తి సామర్థ్యాలను గమనించిన పార్టీ బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ గా, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గా 2016 లో పార్టీ పట్ల నిబద్ధత, విషయ పరిజ్ఞానం గ్రహించి బీజేపీ రాకేష్ రెడ్డి కి రాష్ట్ర అధికార ప్రతినిధి గా బాధ్యతలు ఇచ్చింది. నాటినుండి నేటివరకు గత 7 సంవత్సరాలుగా రాష్ట్ర అధికార ప్రతినిధి గా పార్టీకి సేవలందిస్తున్న నేపథ్యంలో ఈ సారి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ధరకాస్తు చేసుకోవడం జరిగింది అన్నారు. శుక్రవారం రోజు భద్రకాళి అమ్మవారి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, బీజేపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ కాన్వాయ్ తో నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది అన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీజేపీ మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

అఖిల పక్ష పార్టీల డిమాండ్

నవతెలంగాణ-హనుమకొండ



శుక్రవారం హరిత కాకతీయ హెటల్లో ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పి ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు మరియు కుల , ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించి ఇచ్చిన మాటకు బీజేపీ కట్టుబడి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అందరూ ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు వర్గీకరణపై పార్లమెంట్లో గలమెత్తాలని గుర్తు చేస్తూ గౌరవ శ్రీ మందకష్ణ మాదిగ గారు ఇచ్చిన పిలుపు మేరకు దీక్షలు నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి , లంబడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్ , గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ , ఎంఎస్పిపార్టీ జిల్లా ఇంఛార్జి అంబాల చంద్రమౌళి మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎమ్మెస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి బొచ్చు తిరుపతి మాదిగ , ఎంఎస్పి జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ , ఎమ్మెస్పి జిల్లా కో కన్వీనర్ రాజారపు భిక్షపతి మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు అంకిళ్ళ రాజు మాదిగ , బొడ్డు శాంతి సాగర్ మాదిగ , డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపక రవి , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిల్లేల మురళీ మాదిగ , చీలువెరు సంపత్ మాదిగ , శానిగరపు రవీందర్ మాదిగ ,చేతాల్ల శివ మాదిగ , తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణాకు శ్రీరామ రక్ష

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ లో భారీ చేరికలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అబద్దాల ప్రతిపక్ష పార్టీలను లను నమ్మ మంటూ బీఆర్ఎస్ లో చేరికలు. నవతెలంగాణ ఎల్కతుర్తి. అబి.వద్ధికి ఆకరితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి, దామెర, గోపా లపూర్, దండేపల్లి,, జగన్నాధపూర్, గ్రామాలలోని వివిధ పార్టీలకు చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదిన అభివద్ధి చెందిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యామని అన్నారు. ఆయన వెంట జెడ్పి చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలని బావుపేట సర్పంచ్ దాట్ల రాము అన్నారు. శుక్రవారం అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో, చింతలపల్లి బావుపేట గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు పోషకాహారాలు తీసుకున్నట్లయితే పాప హెల్దీగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మేకల సరిత, సుఖినే మాలతి, విజయలక్ష్మి, చింతలపల్లి ఉప సర్పంచ్ సంతాజి, కార్యదర్శి సతీష్ తదితరులు ఉన్నారు.

వ్యాసరచన పోటీల్లో వర్ధన్నపేట విద్యార్థికి ప్రథమ స్థానం

గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం నగదు బహుమతి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళసై సౌదర్య రాజన్ నూతన విద్యా విధానం-2020 పై నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలో వర్ధన్నపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్ బై.పి.సి రెండవ సంవత్సరం చదువుతున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల విద్యార్థి మాస్టర్ ఆర్. విష్ణువర్ధన్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందినాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్ లో శుక్రవారం రోజున రాష్ట్ర గవర్నర్ తమిళ సై చేతుల మీదుగా ప్రశాంస పత్రంతో పాటు రూ.10,000/- నగదు బహుమతి పొందడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి ఆర్. విష్ణువర్ధన్ కు హన్మకొండ జిల్లా సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాల రీజినల్ కో ఆర్డినేటర్ విద్యారాణి , వర్ధన్నపేట గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఖుర్షీద్ , గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందనలు తెలుపుతూ గురుకుల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణంగా భావిస్తున్నామని, విష్ణువర్ధన్ లాగే గురుకులంలోని ఇతర విద్యార్థులను కూడా ఉత్తమంగా తీర్చిదిద్ది వర్ధన్నపేట గురుకులానికి మంచి పేరు తెస్తామని వారు అన్నారు, విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించడానికి ఆసక్తి చూపించి గురుకులానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులందర్ని కోరారు అలాగే విద్యార్థులతల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు

పత్తిపాకలో మేకల చోరీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన చల్ల రాజయ్యకు చెందిన 6 మేకలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పత్తిపాక గ్రామానికి చెందిన చల్లా రాజయ్య గొర్ల కాపరిగా జీవిస్తున్నాడు. తనకున్న 30 మేకలను గురువారం సాయంత్రం తన ఇంటి వద్ద గల దొడ్డిలో ఉంచి చుట్టూ తడకలు వేశాడు. రోజువారిగానే మేకలను మేపడానికి శుక్రవారం ఉదయం చూడగా మేకల మందలో నుండి 6 మేకలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించారు. రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

అనుమతి లేకుండా ధర్నాలు రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-హనుమకొండ

వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు గాని ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హనుమకొండ ఇన్స్పెక్టర్ ఎస్ కరుణాకర్ తెలిపారు. సామాన్యమైన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజాశాంతికి, జనజీవనానికి ఆటంకం కలిగించరాదని, ప్రజలతో పాటు , వాహనదారులను ఇబ్బందులకు గురిచేసే విధంగా చట్ట వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆకస్మికంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు నిర్వహించే మరియు పాల్గొన్న వ్యక్తులపై చట్ట పరంగా కేసులను నమోదు చేసి తగు చర్యలు తీసుకోనబడుతాయి.ఏదైనా పైన తెలిపినటువంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా దరఖాస్తులు చేసుకొని సంబంధిత రెవెన్యూ మరియు పోలీసు అధికారుల నుండి అనుమతులు పొంది వారు తలపెట్టిన కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చని అన్నారు. అదేవిధంగా ధర్నాలు నిరసనలు రాస్తారోకోలు ర్యాలీలు చేసే వారు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవడమే కాకుండా తలపెట్టిన కార్యానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని పొందు పరచవలసి ఉంటుందని అట్టి కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టం (డిజే) లేదా బాణాసంచా కాల్చడానికి కూడా అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని అలా కాకుండా ఎవరైనా డీజే మ్యూజిక్ లేదా లౌడ్ స్పీకర్లు వాడినట్లయితే అవి ఏర్పాటుచేసిన సంబంధిత యాజమాన్యంపై కూడా కేసు నమోదు చేసి వాటిని సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ నిబంధనలను ఎవరు ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మా పోలీసువారి విజ్ఞప్తిని అన్ని రాజకీయ పార్టీలు మరియు ఇతర సంఘాలు పాటిస్తారని కోరుకుంటున్నామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

అధ్యాపక అవార్డు గ్రహీత డాక్టర్ రేణుకకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లి పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) మైక్రో బయాలజీ విభాగాధిపతి అయిన డాక్టర్ జి. రేణుకకు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకురాలికి అవార్డు వచ్చిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు లెఫ్టినెంట్ ఆచార్య బి చంద్రమౌళి శుక్రవారం రోజున కళాశాలలో ఒక సమావేశం ఏర్పాటు చేసి అధ్యాపకులందరికీ సమక్షంలో డాక్టర్ రేణుకను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలోని అధ్యాపకులందరూ డాక్టర్ జి. రేణుకను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కేవలం పాఠ్యాంశాల బోధననే కాకుండా కళాశాలకు సంబంధించిన సాంస్కతిక సామాజిక అంశాలలో కూడా అధ్యాపకులందరూ ముందుండాలని అన్నారు. శ్రీమతి రేణుక మాట్లాడుతూ తాను ఈ కళాశాలకు వచ్చినప్పుడు పీజీ విద్యార్థుల సంఖ్య కేవలం ఏడూ ఉండేదని నేడు ఆ సంఖ్య 50 కి చేరిందని తెలియజేశారు. మైక్రో బయాలజీ విభాగం అభివద్ధితోపాటు కళాశాలలో జరుగుతున్న అన్ని అభివద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నఅందుకే రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు వచ్చిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి.రామకష్ణ అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. పార్వతి మరియు అధ్యాపకులందరూ పాల్గొన్నారు.

శివ మార్కండేయ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

నవతెలంగాణ- శాయంపేట



మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ వేదమంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఆల యాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-జఫర్‌గడ్

చరిత్రకు అనవాళ్లుగా ఊరు చుట్టు ఉన్నా కాలువ కట్ట మట్టిని పట్టపగలు అందరూ చూస్తుండగా అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంజనేయులుకు గ్రామస్తులు వినతి పత్రం అందించారు. మండల కేంద్రం చుట్టూ ఊరు రక్షణ కోసం పూర్వం రాజులు ఊరు చుట్టూ పెద్ద పెద్ద కాలువలు తీసి మట్టి గోడలు నిర్మించడం జరిగింది. ఊరు చరిత్రకు సజీవ సాక్షాలుగా ఉన్న చరిత్ర కట్టడాలను కొందరు అక్రమార్కులు ధ్వంసంచేస్తూ మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిని అక్రమంగా తరలించకుండా చూడాలని వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈకార్యక్రమంలో తాటికాయల రాజేందర్, మామిడి సీనయ్య, నంచర్ల కోటి, సురేందర్ తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితాలో పొరపాట్లకు తావుండదు

నవతెలంగాణ-జఫర్‌గడ్



ఓటరు జాబితాలో పొరపాట్లకు తావుండకుండా, ఓటరు నమోదైన చూడాలని బి ఎల్ వో లకు స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి సూచించారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లతో ఓటరు నమోదు పరిశీలించి, బి ఎల్ వో ల సమావేశంలో మాట్లాడుతూ ఎవరైనా మరణించి ఉంటే కుటుంబ సభ్యుల నుంచి మరణ ధ్రువీకరణ పత్రం పా రం -07 ద్వారా నమోదు చేయాలని బి ఎలువలకు సూచించారు. ఒకే ఇంట్లో ఎక్కువ ఓట్లు ఉన్న స్వయంగా వెళ్లి పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా అర్హులంతా ఓటరుగా నమోదయల చూడాలని బి ఎల్ ఓ లకు తెలియజేశారు. ఓటర్ నమోదు చేర్పులు మార్పులు తొలగింపులను జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని బి ఎల్ ఓ లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజనేయులు, ఆర్ ఐ అనిల్ బాబు, బిఎల్వోలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది



నవతెలంగాణ-బచ్చన్నపేట

సాంకేతికతలో ఎన్ని మార్పులు వచ్చినా ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం లేదని ,ఉపాధ్యాయ వత్తి ఉన్నతమైనదని బచ్చన్నపేట్ ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మండలస్థాయిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మండల నోడల్ అధికారి డీవీఎల్ఎస్ మూర్తి అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వత్తి ఉన్నతమైనదని ,సమాజంలో ఎన్ని మార్పులువచ్చినా ఉపాధ్యాయుని స్తానం మారదని ,ఉత్తమమైన సమాజ నిర్మాణానికి నిరంతరం అలుపెరగకుండా శ్రమించేవారే ఉపాధ్యాయులు అని అన్నారు.ఎంపీటీసీ మసూద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలోనే మంచి సమాజనిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మండల స్థాయి లో ఉత్తమలు గా ఎంపికైన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ విభాగం నుండి ఎ. అన్నపూర్ణ , వి.రాజేందర్ రెడ్డి ,మల్లా రెడ్డి ,మండల పరిషత్ విభాగం నుండి ఎం. నవీన్, సత్తి రెడ్డి ,రమా కుమారి ,మోడల్ స్కూల్ నుండి సుధాకర్ , కేజీబీవీ నుండి సుమలత లను ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంక్షేమ నిధి శాశ్వత అధ్యక్షులు వేముల బాల రాజు ,జిల్లా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఎల్లారెడ్డి ,చంద్రశేఖర్ రావు ,లక్మయ్య యాదయ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కష్ణవేణి, మండల శాఖ బాధ్యులు సంతోష్, కృష్ణమూర్తి ,అంకూషా వలి,, పరుషారామన్ తో పాటు కనకయ్య , నర్సింహా రావు, లక్మారెడ్డి, సతీష్‌తో పాటు మండలంలోని 100 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన అంబటి అంజయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంలో బాల్యమిత్రులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఓనమాలు నేర్చుకున్న బడిలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ అదే వత్తికి వన్నెతెచ్చేలా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిట్ల వెంకటేశ్వర్లు,నడిదె సీతారామిరెడ్డి, నీలారపు వెంకన్న,యేల వీరాస్వామి, రామ చారీ, బుర్ర ప్రభాకర్,నల్ల లక్ష్మీపతి,ఉపాధ్యాయులు ఉమారాణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికైన ప్రభాకర్



నవతెలంగాణ-దేవరుప్పుల

సెప్టెంబర్ ఐదు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.ప్రభాకర్ ఎంపికైన విషయం తెలిసిందే . ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హెూం మంత్రి మహమూద్ అలీ ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ చేతుల మీదుగా ప్రిన్సి ప్రిన్సిపల్ ఆర్ ప్రభాకర్ రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు ప్రశంస పత్రంతో పాటు రూపాయలు 10 వేల చెక్కును అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ ను అధ్యాపక అధ్యాపకేతర బందము విద్యార్థులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తన బాధ్యత మరింత పెరిగిందని సర్వీసులో ఉన్నంతకాలము విద్యార్థుల అభివద్ధి కోసం వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుద్దామని అన్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థినివిద్యార్థులు,కాంట్రాక్ట్ లెక్చరర్స్ గా ఉండి రెగ్యులరైజ్ అయినా అధ్యాపకులు శ్రీ కె భాస్కర్, జి అరుణాకర్, జి గణేష్, పి రాధిక ,బి హరిత కుమారి,చైతన్య, రహీమున్నీసా, గార్లు కళాశాలకు సుమారుగా లి30వేల రూపాయల విలువచేసే డిజే మైక్ సెట్ ను బహుమతిగాలి అందించారు.వారికి ప్రిన్సిపల్ అభినందనలు తెలిపినారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పూర్వ విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన ఆలకుంట్ల కొమురయ్య ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకోగా శుక్రవారం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొమురయ్య వద్దకు వెళ్లి అధైర్య పడొద్దు నేను మీకు అండగా ఉంటా...అని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మంచి వైద్య సేవలను అందించాలని అక్కడి వైద్యులను ఆదేశించారు.ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని నీర్మాల గ్రామంలో ఇటీవల మరణించిన లేగ అహల్య దేవి, కాడబాయిన మీనమ్మలను, నల్లకుంట తండాలో నునావత్ దశ్రు కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గం టిపిసిసి సెల్ కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి శుక్రవారం పరామర్శించారు .ఈకార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపిపి యాక సోమయ్య, మండల వైస్ ఎంపిపి జి.యాకన్న, రాజేందర్, కూస భాస్కర్ రెడ్డి, సింగరపు నర్సింగరావు, గండిపెల్లి యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాల నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం జనగామ పట్టణం షామీర్పేట్ రోడ్డు లోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ లో ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాముఖ్యత పై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్న వారు ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగం పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సోషల్ మీడియా పాటల రూపంలో ప్రత్యేక వాహనాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలతో కలెక్టర్ ఓటు అవగాహనపై చిట్ చాట్ చేస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్



నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, జనగామ ఆర్డీవో మురళీకష్ణ,సాధిక్ ఫౌండేషన్ సాధిక్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ రజిత, ఏఈఆర్ఓ శేఖర్,విద్యార్థినీ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఈనెల 10న తమ్మినేని రాక .. జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారిచిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాడు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ విప్లవ రైతంగ సాయుధ పోరాట కేంద్రంగా పాలకుర్తి నిలిచిందని విస్నూర్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను ఎదిరించగా ఇక్కడ ప్రజలు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఎర్రజెండాలు చేతబూని పోరాటాలు కొనసాగించారని అన్నారు. అలుపెరుగక సాగిన పోరాటంలో చిట్యాల ఐలమ్మ ముందు వరుసలో ఉండి, ప్రజలకు ధైర్యం చెప్పి దొర ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. భూమిలో పండిన పంటను భూస్వాములు లాక్కొని వెళ్తుంటే ఎదురొడ్డి నిలిచి పోరాడిన ధీశాలి చాకలి ఐలమ్మని అన్నారు. నేటి యువత ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, ఇప్పగూడెం ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, సీనియర్ నాయకులు, శాఖా కార్యదర్శులు పోలాసు కిష్టయ్య, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు: కలెక్టర్

30 వరకు పోషణ మాసోత్సవాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పోషణమాస ఉత్సవాల్లో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల, బాలింతల, చిన్నారులను గుర్తించి వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పోషణమాస గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు పోషణ మాసోత్సవాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రక్త హీనతతో బాధపడుతున్న గర్భినీలు, పాలిచ్చే తల్లులు, చిన్నానరుల్లో తీవ్ర పోషణ, అతి తీవ్ర లోపంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, బిడ్డ జన్మించిన మొదటి గంట లోపు ముర్రుపాల ప్రాముఖ్యత, పిల్లలకు ఆరు నెలల వయసు వరకు తల్లి పాలను మాత్రమే ఇవ్వడం, రెండున్నర సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించేలా అవగాహనన కల్పించాలన్నారు. చిరు ధాన్యాలు, తృణ ధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, పిల్లలకు రక్తహీ



నత పరీక్షలు నిర్వహించడం, తగు జాగ్రత్తలు తీసుకోవడం తదితర వాటిపై వివరించి అవగాహన కల్పించాలని ఆయన అధిరులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా సంక్షేమం సాధ్యం



పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

నీళ్ల, నిధులు నియామకాల కోసం బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ ఐ విలవిలలాడుతుందని టీపీసీసీ సభ్యురాలు, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల శివం గార్డెన్ లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి యూత్ సమావేశంలో ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో వేల మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని తెలిపారు. ఉద్యమంలో యువకులే ముందుండి కొట్లాడి ప్రాణార్పణ చేసుకున్నప్పటికీ యువతకు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి, గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి తప్ప , తెలంగాణలో ఒక నిరుద్యోగి కూడా ఉద్యోగం రాలేదన్నారు.కేజీ నుండి పీజీ ఉచిత విద్య ఇస్తామని, నిరుద్యోగులకు 3016 ఇస్తామని చెప్పి విద్యార్థిని, విద్యార్థులను, యువతి, యువకులను మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు క్యాలెండర్ విడుదల చేస్తామని భరోసా ఇచ్చారు.యువత కోసం యూత్ కమిషన్ ఏర్పాటు చేసి పది లక్షల మందికి వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ అందజేస్తామని స్పష్టం చేశారు.రాబోవు ఎన్నికల్లో పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని, యువతి, యువకుల తో పాటు ప్రతి ఒక్కరూ సైనికుని వలె పనిచేయాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తరువాత,నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గ అభివద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ఎలాంటి భయ భ్రాంతులకు గురిచేసిన ఏ ఒక్కరు కూడా అధైర్య పడుద్దని మీ అందరికీ నేను అండగా ఉండి కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి శివం గార్డెన్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయక్, రామ్ రెడ్డి, పెద్ది కష్ణమూర్తి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, బైరు భార్గవ్, అభిరామ్, హరికష్ణ, వం శీకష్ణ, మహమూద్, అనిల్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష: జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

మూడోసారి సీఎంగా గెలిపించుకుందాం

నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిపించుకుందామని. గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాకాల సంపత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి రాంబాబు మారుజోడు అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో తరిగొప్పుల నర్మిట్ట మండలాలలో బీఆర్ఎస్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి సీనియర్ నాయకులు పెద్ది రాజిరెడ్డి అధ్యక్షత వహించారు... ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఈసారి జనగామ టికెట్ ఎమ్మెల్సీ పల్లరాజేశ్వర్ రెడ్డికి వస్తదని దీమాతో నియోజకవర్గ వ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అందుకు చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగుతుందని వారు వివరించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. పనిచేసే ప్రభుత్వానికి ఒకరు అండగా నిలవాలని



కోరారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ లో ఎమ్మెల్సీ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు ఎమ్మెల్సీ పిలుపుతో కార్యకర్తల్లో జోష్ పెరిగింది. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు పల్లరాకేష్ రెడ్డి..మహేందర్ రెడ్డి, గౌస్, కమలాకర్ రెడ్డి, ఆడేపురవి, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని మాదాపురం గ్రామంలో జెట్టి యాదగిరిబి-ధనమ్మ దంపతుల కుమారుడు జెట్టి అనిల్-ప్రవలిక వివాహానికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య, సీనియర్ నాయకులు బస్వ మల్లేశ్, రాంసింగ్, సుడిగేల హనుమంత్, కోతి ప్రవీణ్, నాయకులు, పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన కడియం



నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

మంత్రి కేటీఆర్ ను శుక్రవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియం మాట్లా డుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలు 2023లో జరగనున్న నేపథ్యంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కేటా యించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులను అందరిని కలుపుకొని నియోజక వర్గ కేం ద్రంలో భారత రాష్ట్ర సమితి గులాబీ జెండా, ఇటు నియోజక వర్గంలో, రాష్ట్రంలో ఎగురవేస్తామన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సభను జయప్రదం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రైతాంగ సాయిదా పోరాట వారోత్సవాల సందర్భంగా ఈనెల 10న పాలకుర్తిలలో జరిగే ప్రారంభ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కోరారు. శుక్రవారం జఫర్గడ్ మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా దోపిడి క్రీడల నుండి వెట్టిచాకిరికి విముక్తి కల్పించాలని ఆనాడు కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు నడిపారని అన్నారు. ఆ పోరాటంలో కమ్యూనిస్టులు 4000 మంది ప్రాణా తర్పణం చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని. ఈ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ మతవిద్వేషాలు రెచ్చగొట్టడం కోసం ప్రయత్నం చేస్తుందని దీనిని ప్రజలందరూ ప్రతిఘటించాలని బిజెపి ఆటలు సాగనివ్వొద్దన్నారు. ఈ సభకు సిపిఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు, నాయకులు నక్క యాకయ్య ఉప్పునూతల మల్లయ్య, వేల్పుల రవి, ఉప్పునూతల సోమయ్య, వేల్పుల పెదరాములు, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించరాదు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహించరాదని, అనుమతులు లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాల కుర్తి సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూసామాన్యమైన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజాశాంతికి, జనజీవనానికి ఆటంకం కలిగించరాదని, ప్రజలతో పాటు , వాహనదారులను ఇబ్బందులకు గురిచేసే విధంగా చట్ట వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆకస్మి కంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు నిర్వహించే వ్యక్తులపై చట్ట పరంగా కేసులను నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిరసన, రాస్తారోకో, ధర్నాలు, సభలు నిర్వహించాలంటే ముంద స్తుగా దరఖాస్తులు చేసుకొని సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారుల నుండి అనుమతులు పొంది కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచి ంచారు.ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు చేసే వారు ముందస్తుగా అనుమతి తీసుకోవడమే కాకుండా తలపెట్టిన కార్యానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని పొందు పరచవలసి ఉంటుందని, కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టం (డిజే), బాణాసంచా కాల్చడానికి అనుమతులు తప్పనిసరిగా ఉం డాలని తెలిపారుఉండాలని తెలిపారు. ఎవరైనా డీజే మ్యూజిక్ , లౌడ్ స్పీకర్లు వాడి నట్లయితే సంబంధిత యాజమాన్యంపై కేసు నమోదు చేసి సీజ్ చేస్తా మని సీఐ విశ్వేశ్వర్ హెచ్చరించారు. నిరసన కార్యక్రమాలు, సభలు, ధర్నాలు, సమావేశాలకు రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలని కోరారు.

రజక సంఘం అధ్యక్షుడిగా రెడ్డిరాజుల నర్సయ్య



నవతెలంగాణ-దేవరుప్పుల

కామారెడ్డి గూడెం గ్రామ నూతన అధ్యక్షుడుగా రెడ్డిరాజుల నర్సయ్య ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా రెడ్డిరాజుల కిరణ్ ,రెడ్డిరాజుల లాలయ్య,రెడ్డిరాజుల కష్ణ,బోనగిరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిరాజుల క్రాంతికుమార్, రెడ్డిరాజుల యాదగిరి, కార్యదర్శిగా పోడాకంటి సత్తయ్య, రెడ్డి రాజుల లాలయ్య భువనగిరి నాగయ్య, రెడ్డి రాజుల రమేష్, సంయుక్త కార్యదర్శులు రెడ్డి రాజుల లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా రెడ్డిరాజుల నర్సయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పగించినందుకు ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు .రజక వత్తిదారులను ఆర్థికంగా ప్రభుత్వాలు ప్రోత్సహించి వారి ఆర్థిక అభివద్ధికి కషిచేయాలని అన్నారు .అనంతరం సంఘ సభ్యులు నర్సయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .

వధూవరులను ఆశీర్వదించిన ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్ లో కోల సోమయ్య-యాదలక్ష్మి దంపతుల కూమారుడు కుమార్-మమతల వివాహం జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.యన్.సుధాకర్ రావు. పాల్గొన్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య ,సీనియర్ నాయకుడు బస్వ మల్లేశ్,మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంత్,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,సర్పంచ్ వర్రె మధు, మండల నాయకులు కోతి ప్రవీణ్,తీగల సత్యనారాయణ, బస్వ సోమ నర్సయ్య, సత్తయ్య,వీరస్వామి, బిక్షపతి,బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గూడూరు



ఆర్టికల్ 224 (1) అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో యజమాన్యాల వారీగా ఉపాధ్యాయులకు మైదాన, ఏజెన్సీ ప్రాంతాలలో విడివిడిగా బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ ట్రైబల్స్‌కు మాత్రమే ఇప్పించాలని , మరి కొన్ని డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు మహబూబాబాద్ జిల్లా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పేనుక ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో ఆనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి గట్టి శ్రీనివాస్, మండల అధ్యక్షులు మూాయబోయిన వెంకన్నలు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు



కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గిం చాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాళ్ళ తిలక్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడి చింతల రాజుకు సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఇసంపేల్లి సైదులు. బోల్లం ఎల్లయ్య. ఎండి దస్తగిరి. వెంకన్న. తోట యాకయ్య. గణపురం ఎల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి: ఎస్పీ



నవతెలంగాణ-మహబూబాబాద్/నర్సింహులపేట

ప్రజల మందనలు పొందేలా పోలీసులు విధులు నిర్వహించాలి అని మహబూబాబాద్ ఎస్పీ గుండేటి చంద్రమోహన్ అన్నారు శుక్రవారం ఎస్పీ జిల్లాలోని తొర్రూరు, మరిపెడ , దంతలపాల్లీ, పెద్ద వంగర పోలీస్ స్టేషన్ లను సందర్శించి తనిఖీ చేసి మాట్లాడారు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ను, పరిసరాలను, రికార్డ్స్ ను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ అవరణ, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, లాక్ అప్, మెన్ రెస్ట్ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

కాంగ్రెస్ యూత్ జిల్లా కార్యదర్శుల నియామకం



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మాది రాజేష్ ను మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన చిన్న బోయిన శ్రీనివాసులు కార్యదర్శిగా నియమక పత్రాన్ని జిల్లా యూత్ అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి నియామక పత్రాలు అందించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ తెలిపారు శుక్రవారం వారికి నియామక పత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు కాంగ్రెస్ పార్టీలో కొన్ని రోజుల నుంచి క్రియాశీలకంగా పార్టీ అభివద్ధి కోసం పని చేసినందుకు వారిని గుర్తించి ఇచ్చామని అన్నారు నూతన కార్యదర్శులు మాట్లాడుతూ పార్టీ అభివద్ధికి చేసిన పని తనని గుర్తించి మాకు ఈ పాతవి అప్పజెప్పిన మండల జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు వాటి అభివద్ధి కోసం ప్రజల పక్షం నిలబడి ప్రతి సమస్య భావించి పార్టీ గెలుపు కోసం కషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాకయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్మాయిల్ పిడుగు రాము తదితరులు పాల్గొన్నారు.

మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మాంకాళి రామ్ నియామకం



నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ ఆదేశాల మేరకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మాంకాళి రాము (సలీం) ను నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందా రెడ్డి జిల్లా, నాయకులు మురళి నాయక్ చేతుల మీదుగా శుక్రవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంకాళి రామ్ (సలీం) విలేకరులతో మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత గల పదవిని నాపై నమ్మకంతో ఇచ్చి సహకరించిన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి భరత్ చందా రెడ్డి ,మురళి నాయక్ మరియు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, ఎంపిటిసి తమ్మడ పల్లి రజిని కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి , ఇస్లావత్ చందు ,జిల్లా నాయకులు .గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 38వ వర్ధంతి సభలను గ్రామ గ్రామాన, వాడవాడనా నిర్వహించి జయప్రదం చేయాలని తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అమరవీరుల యాదిలో సెప్టెంబర్ 10 నుండి 26 వరకు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని కరపత్రాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పున్నం సారయ్య, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లూరి రామలింగంతో హాజరై మాట్లాడుతూ అమరవీరుల యాది లో వీరనారి చిట్యాల ఐలమ్మ, విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన సత్తెనపల్లి రావకృష్ణ లను స్మరించుకుంటూ గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ర్యాలీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని అన్నారు. ఇటీవల రజక వత్తిదారుల సంఘం నిర్వహించిన ఆందోళన, పోరాటాల ఫలితంగా ఇస్త్రీ షాపుల దుకాణాలకు బొగ్గును ప్రత్యేకంగా ఉచిత విద్యుత్ అందించే విధంగా చట్టాలను సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, సహాయ కార్యదర్శి చింతల మధు, నాయకులు కొండ్రాతి రామకష్ణ, మడిపెద్ది కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం అవుతాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి నోచుకోలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాతనే తెలంగాణ అభివద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తతస్థాయిలో ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలు కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై



బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని, పార్టీ చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు: ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-ఇనుగుర్తి

సీఎం కేసీఆర్ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రం నుండి వివిధ పార్టీ బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య నాయకత్వంలో 50 మంది యువకులు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బి ఆర్ ఎస్ లోకి చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా నాని వచ్చే సాధారణ ఎన్నికలలో సీఎం కేసీఆర్ ను మూడోసారి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కే సముద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, గండు నాగన్న, ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, అయ్యగారి పెల్లి సర్పంచ్ మామిడి శోభన్ బాబు, సిన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ర నాయక్, పింగిలి శ్రీనివాస్, మధు ,ప్రవీణ్, యాకన్న గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సింగారం, కొత్తపేట, నామాలపాడు, కిష్టాపురం గ్రామాల్లో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామ కమిటీలను, బూత్ కమిటీలను యాక్టివేట్ చేస్తూ ముఖ్య కార్యకర్తలను కలిసి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ..ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆంల్ ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తూ గతంలో ఎన్నడూ ఎవ్వరు తీసుకురాని నిధులను, అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాను తీసుకొచ్చానని అన్నారు. ప్రజలకు కనీస వసతులు ఏర్పాటు చేయలేని దుస్థితిలో గతపాలకులు పాలన అందించారని అట్లాంటి వాళ్ళు నేడు మళ్ళీ వస్తున్నారని వారిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. అభివద్ధి అంటే తమదని ప్రతి గ్రామ పంచాయతీకి కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో 90 శాతం సిసి రోడ్లు, 100 శాతం బీటీ రోడ్లు పూర్తయ్యాయి అన్నారు. మరోమారు కేసీఆర్ సర్కారుకు అండగా ఉండాలని, ఎమ్మెల్యేగా తనని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తాను అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోత్



హరిసింగ్ నాయక్, మండలం ఎంపీపీ చేపూరి మౌనిక, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, ఆత్మ కమిటీ జిల్లా నెంబర్ బానోత్ శీను, యూత్ మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, తోట్టి కష్ణ, శివాజీ, ఏనుగుల ఐలన్న, బానోతు లక్ష్మణ్, బానోత్ శీను, రావూరి శరత్, ఆరూరి ఐలయ్య, తమ్మిశెట్టి వెంకటపతి, ఇస్లావత్ వీరన్న, నిమ్మల రామారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి: ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకురుస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలో యాదవ్ కులస్తుల 36 మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్లను అందజేశారు. గ్రామస్థులు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కి భారి ర్యాలితో ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే శంకర్ నాయక్ వారితో కలిసి డాన్స్ వేశారు.లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేసి వారితో మాట్లాడటం జరిగింది. అనంతరం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రతి పేద కుటుంబానికి సహాయ సహకరలు అందిస్తూ అందరినీ అధుకుంటున్న గొప్ప సీఎం కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,పార్టీ కార్యకర్తలు యాదవ కుల స్తులు పాల్గొన్నారు.

మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం: కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు .శుక్రవారం ఐడిఓసి లో స్కూల్ ఎర్త్ క్లబ్స్ ప్రోగ్రాం పురస్కరించుకొని అధికారులు స్వచ్ఛంద ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల కు మొక్కల విశిష్టతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలన్నారు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని తెలియజేశారు. మొక్కల వలన వాతావరణం లో కలిగే మార్పులను క్రమబద్ధీ కరిస్తుందని చెప్పారు. వాతావరణ మార్పులతో వాతావరణం కాలుష్యం పెరిగిపో తున్నదని దీన్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాధ్యతలను విస్మరిస్తే భావితరాలు ఇబ్బందుల్ని ఎదుర్కొంటాయని భవిష్యత్తు అగమ్య గోచ రంగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులచే ఉపాధ్యాయులచే మొక్కలను నాటింప చేయించారు . ఈకార్యక్రమంలో జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, ఉద్యాన శాఖ అధికారి



సూర్యనారాయణ , మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, విద్యా శాఖ అధికారి రామారావు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఎర్త్ క్లబ్ ప్రతినిధులు లీలా లక్ష్మారెడ్డి వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు రవీంద్రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని టీపీసీసీ సభ్యురాలు, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని బీసీ, వంపు తండాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆమె కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో నియామకాలు, జీతాల కోసం ప్రాణాలర్పించాల్సిన దుస్తితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ మూడు నెలల కాలంలో ఎంతో కీలకమని, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రంగు మురళీ గౌడ్, మండల నాయకులు కనుకుంట్ల నరేష్, పన్నీరు వేణు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయడంతో పీడిత ప్రజల విముక్తి



నవతెలంగాణ-బయ్యారం

నేడు ప్రపంచంలో పెట్టుబడిదారీ శక్తులు రాజ్యమేలుతున్నాయని, ప్రపంచ ప్రజలందరిని మూకుమ్మడిగా వీరు దోపిడీ చేస్తున్నారని, పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద శక్తులను ఓడించకుండా పీడిత ప్రజల విముక్తి సాధ్యం కాదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు బయ్యారం పార్టీ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ క్లాసులలో జాతీయ అంతర్జాతీయ పరిణామాలు అనే అంశాన్ని చిట్టిపాటి వెంకటేశ్వర్లు బోధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బడా బూర్జువా, భూస్వామ్య శక్తులు ప్రపంచ పెట్టుబడీ దారులతో కుమ్మక్కయ్యారని, కార్మిక కర్షక ఐక్యతతో వీరిని ఓడించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ క్లాసులకు పార్టీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకష్ణ, జడ సత్యనా రాయణ, ఊకె పద్మ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు బూర్క వెంకటయ్య, ఆగబోయిన నర్స కృ, గుజ్జు దేవేం దర్, శివారపు శ్రీధర్, యస్కే మదార్, సనప పొమ్మయ్య, గుజ్జు క్రిష్ణవేణి, తుడుం వీరభద్రం, బోనగిరి మధు, నేతకాని రాకేశ్, రామగిరి భిక్షంలు పాల్గొన్నారు.

ఠాణాకు వచ్చే ప్రజలకు సత్వర న్యాయం చేయాలి: ఎస్పీ

నవతెలంగాణ-పెద్దవంగర



న్యాయం కోసం ఠాణాకు వచ్చే ప్రజలకు సత్వర న్యాయం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గుండేటి చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం పెద్దవంగర ఠాణాను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు కేసుల పురోగతి వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసులు భరోసా కల్పించాలన్నారు. బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే స్థానిక ఠాణాలో సంప్రదించేలా సూచనలు చేయాలన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలు కొనసాగితే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల కోసమే పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు బాగుందని, ఠాణా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, ఏఎస్సై విజయ్ రాజు, కానిస్టేబుళ్లు మోహీన్, మహేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలు పాలకుల పాపమే



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకుల విధానాల మూలంగానే ధరలు పెరిగిపోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. శుక్రవారం సీపీఎం మహబూబాద్ మండల పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేసి తహసిల్దార్ ఇమ్మానుయేల్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి చేపూరి గణేష్ నాగేల్లి సురేష్ ఎండి యాకూబ్ ఎస్.కె ఇమ్రాన్ బిచ్చ నాయక్ బంటు జగన్ దూది మెట్ల కుమారస్వామి ఇంకా మిగతా కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అంటే పట్టింపు లేదా..?

కార్యాలయంలో అడుగుపెట్టని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ పార్టీలో వర్గాల జోరు కొనసాగుతుంది అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు స్తబ్దతలో పడిపోతున్నారు శుక్రవారం గూడూరు మండల కేంద్రానికి వచ్చిన మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అడుగు పెట్టకపోవడం చర్చగా మారింది. మండల కేంద్రంలో మహబూబాబాద్ రోడ్డు లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఎదురుగా ఓ కాంగ్రెస్ కార్యకర్త గృహప్రవేశానికి హాజరైన హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పార్టీ కార్యాలయంలోకి వస్తారని ఎదురు చూస్తున్న కమంలో కార్యకర్తలకు ఊహించని పరిణామం చోటు చేసుకుంది కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న డాక్టర్ మురళి నాయక్ మరి కొందరి నాయకులతో కలిసి నేరుగా వెళ్లిపోయారు ఇటీవల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మండల పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ గౌరవంగా ఆహ్వానించినప్పటికీ ప్రారంభోత్సవానికి హాజరు కాలేదు. మహబూబాబాద్ జిల్లాకు బాధ్యత గల జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మండల పార్టీ కార్యాలయానికి రాకపోవడంపై కార్యకర్తల్లో చర్చ మొదలైంది. తదుపరి జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గూడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యాలయానికి వెళ్లి అక్కడి కార్యకర్తలతో మాట్లాడారు. కార్యాలయానికి మొదటిసారిగా రావడంతో యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో జనారెడ్డి భరత్ చందర్ రెడ్డిని సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అడుగు పెట్టకుండా? యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి వెళ్లడంపై మండలంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య అయోమయానికి గురిచేస్తుంది. అసలు కాంగ్రెస్ పార్టీ గ్రూపులను ఎవరు ప్రోత్సహిస్తున్నారు ? మండలంలో ఏమి జరుగుతుందో అనేది కార్యకర్తలు సందిగ్ధంలో ఉన్నారు. కాంగ్రెస్ ఏఐసీసీ , టీ పీసీసీ కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి గ్రూపులు లేవని స్పష్టత ఇచ్చినప్పటికీ జిల్లా పార్టీ అధ్యక్షులు గూడూరు మండల పార్టీ కార్యాలయంలోకి అడుగు పెట్టకపోవడంపై పలు రకాల సందేహాలకు దారి తీస్తున్నాయి త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రూపు లేకుండా ఐక్యతగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారా లేక ?ఏమి జరుగుతుందో చూడవలసిన పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా ఏఐసీసీ ,టీపీసీసీ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నిర్వాకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకుంటే పార్టీకి తీవ్ర నష్టం జరిగే పరిణామాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పరిశీలకులు చర్చించుకుంటున్నారు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునికి సన్మానం

గూడూరు మండల కేంద్రంలోని మండల యూత్ కాంగ్రెస్ కార్యాలయానికి మొదటి సారిగా విచ్చేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టి వెంకన్న, అర్రేమ్ వీరస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి మహబూబాబాద్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ కమలాకర్, వార్డు సభ్యులు హెచ్చు శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధారవత్ కిషన్ సీనియర్ నాయకులు పూజారి శంకర్, గోపగాని మహేందర్ గౌడ్, కిషన్ రెడ్డి రాజబాబు చందూలాల్ తదితరులు పాల్గొన్నారు

గుండెపూడి మీదుగా బస్సు నడపాలి

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండపూడి మీదుగా బుర హాన్‌పురం నుండి సూర్యాపేట మహబూబాబాద్ బస్సులు నడిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన వీరబాబు అన్నారు. శుక్రవారం మహబూ బాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్ కుమార్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి సూర్యప్రకాష్, సింహాద్రి ,అమీర్ తదితరులు ఉన్నారు.

జీఓ-58 కింద పట్టా సర్టిఫికెట్లు మంజూరు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో 4గురికి (కాళేశ్వరం-2, మహాదేవపూర్-1, సురారం-1) జీవో 58 కింద పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగింది. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో సురారం గ్రామానికి చెందిన తూటిచెర్ల దుర్గయ్యకు తాసిల్దార్ లక్ష్మీరాజయ్య పట్టా సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కృష్ణ సురారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



10వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలో రెవెన్యూ సాధన కోసం యాదవ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 10వ రోజుకు చేరాయి. మండల యూత్ అధ్యక్షులు పిడుగు బాపు గౌరవ అధ్యక్షులు పాత్రికేయ మిత్రులు కాట్రేవుల లచ్చయ్య పర్శవేన ఐలయ్య ఉపాధ్యక్షులు కాటవేణి రాజయ్య, కోడిపాక మల్లేష్ మేకల చందు మేకల ఉమేష్‌తో పాటు రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కోఆర్డినేటర్ బెల్లంపల్లి సురేష్ ఓ కన్వీనర్లు నల్లబాగ ధర్మయ్య చూడు చెర్ల దుర్గయ్య మోతే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంస్కృతీ సాంప్రదాయాలకు పెద్దపీట

వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం
గర్వించదగ్గ విషయం
మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతీసాంప్రదాయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడుతోందని, జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దంపతుల సహకారంతో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం గర్వించదగ్గ విషయమని, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతుల సహకారంతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలో శుక్రవారం ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితులు ఎన్వి మోహన రంగాచార్యుల పండిత బృందం స్వామి వారికి ప్రాణప్రతిష్ఠ



చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రణాళికా బద్ధంగా ఆలయాల అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ యాదగిరిగుట్ట క్షేత్రాన్ని రూ.1,200 కోట్లతో పునర్నిర్మించారని, వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు చేశారన్నారు. కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి రూ.500కోట్లు ప్రకటించారని తెలిపారు. రూ.50 కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, రూ.100కోట్లతో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం, రూ.25 కోట్లతో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ఆలయాలకు సీఎం కేసీఆర్ పునర్జీవం పోశారనీ కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా 3,645 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం వర్తింపజేయగా, కొత్తగా 2,796 దేవాలయాలను చేర్చారన్నారు. ఈ పథకం ద్వారా అర్చకుల వేతనాలను 6వేల నుంచి 10 వేలకు పెంచుకున్నామన్నారు. హిందువులు అని చెప్పుకునే వారు, వారు చేసే పనులకు సంబంధం లేదన్నారు. సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి నడుస్తున్నారు. ఈరోజు ఇంత ఖర్చుపెట్టి గొప్ప ఆలయాన్ని నిర్మించారన్నారు. సర్వాంగ సుందరంగా వెంకటేశ్వర స్వామి వారు దర్శనమిచ్చారని ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే.వాసుదేవ రెడ్డి, అధికారులు, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఛాంబర్‌లో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసగిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రెండు నెలలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించేలా చూడాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు రూ.12 లక్షల దళిత బంధు, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్ బండ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇస్తామని భరోసా ఇచ్చారు. రానున్న అన్ని ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. దేశ భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేన్నారు.

భూ సేకరణ వేగవంతం చేయాలి

తాడిచెర్ల ఓసీపీకి డేంజర్ జోన్ 500 మీటర్ల దూరంలో ఉన్న 2.652 ఇండ్లు,329.23 ఎకరాల భూములకు వెంటనే పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని జెన్కో,రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. నిర్వాసితుల కమిటీ,కాంగ్రెస్ పార్టీ పోరాటాలతోనే ప్రిలిమరి నోటిఫికేషన్ వేసి చేతులు దులుపుకొన్నారని మండిపడ్డారు. అధికారులు వెంటనె పిఎన్ ట్రాఫ్ట్ నోటిఫికేషన్ వేసి మూడు వారాల్లో పరిహారం ఇవ్వకుంటే నిర్వాసితుల తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, కేశారపు చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, రాజయ్య, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గోదావరి కరకట్టను పరిశీలించిన సీఈఓ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని రామన్నగూడెం గోదావరి నది తీరం వెంబడి ఉన్న కరకట్టను జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి స్థానిక అధికారులు, ప్రజాప్రతిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. గోదావరి ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి క్రమేనా పెరిగే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. గోదావరి వరద వల్ల కరకట్ట కోతకు గురైన స్థలంలో గతంలో చేపట్టిన మరమ్మతులను పరిశీలించారు.అక్కడ ఉన్న పరిస్థితిని పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కరకట్ట మరమ్మతుల పూర్తి విషయాన్ని తెలుసుకున్నారు. గేట్ల లీకేజీలు, నీటి ప్రవాహం ఎంత మేరకు రావచ్చు అని చర్చించారు. అంతేకాకుండా కొండాయి, ఎలిశెట్టిపల్లి వద్ద వాగు ఉదతితో రాకపోకలు నిలిచిపోవడం వల్ల అక్కడ ఉన్న పంచాయతీ కార్యదర్శులు సందీప్, సతీష్‌లను అడిగి తెలుసుకున్నారు. రాంనగర్ వద్ద గైడింగ్ వాల్ పనులపై ఆరా తీశారు. ఆమె వెంట రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీడీఓ కుమార్, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఇరిగేషన్ సిబ్బంది బుచ్చిమల్లు పాల్గొన్నారు.

ముర్రుపాలతోనే తల్లి, బిడ్డకు శ్రేయస్కరం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తల్లి శిశువుకు జన్మనిచ్చిన మూడురోజులపాటు ముర్రుపాలు పట్టిస్తేనే తల్లికి,బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని అంగన్ వాడిల మండల సూపర్ వేజర్ సరస్వతి అన్నారు.పోషణ్,తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కొండంపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ హాజరై మాట్లాడారు. ముర్రుపాల ప్రాధాన్యత, అంగన్‌వాడీల్లో లభ్యమైయ్యే పోషకాహారాలు, బాలామృతంపై వివరించారు. కిశోర బాలి కలకు కిశోరామృతం అందించారు. 14 నుంచి 180ఏండ్ల పిల్లలకు ఒక్కొక్కరికి 3 కిలోలన్నర కిశోరామృతం అందిస్తారని అన్నారు. అనంతరం చిన్నారులకు హ్యాండ్ వ్యాష్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు,ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం : తహసీల్దార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైందని తహసీల్దార్ వై శ్రీనివాస్ అన్నారు. స్వీప్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటును మండలంలోని అందుబాటులో ఉన్న బీఎల్ఓ పోలింగ్ బూత్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రలోభాలకు తలొగ్గకుండా, ఓటు విలువ తెలుసుకొని ప్రజలకు సేవలందించే సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటగుళ్ళకు వెండి చెంబులు బహూకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల కు శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గణపురం మండల కేంద్రానికి చెందిన కసిరెడ్డి సృజన, వెంకటరమణారెడ్డి దంపతుల కుమారుడు కసిరెడ్డి సీతారాంకుమార్, సుస్మిత, కూతురు హిమబిందు, అల్లుడు వంశీధర్ రెడ్డి దంపతులు రూ.21 వేలతో ఐదు వెండి చెంబులను ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వెండి చెంబులను బహూకరించిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

రెండోసారి మత్తడిపడుతున్న గణప సముద్రం చెరువు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు రెండవసారి మత్తడి పడుతోంది. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో మళ్ళీ చెరువు మత్తడి పడుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో 22 ఫీట్‌లో ఉన్న ఘనప సముద్రం చెరువు ఒక్కసారిగా భారీ వర్షాలతో అతలాకుతలం కాగా రాత్రికి రాత్రే చెరువు మత్తడి పడింది. నెల రోజులపాటు పడిన మత్తడి మళ్ళీ మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో మరోసారి మత్తడి పడుతోంది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన వేముల సుగుణకు శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, ఘనపూర్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతిగౌడ్, యూత్ నాయకులు గాజర్ల చింటూ, దౌడ్ రమేష్, దివి వంశీ నాయుడు, కంచర్ల ఐలయ్య,ఘనపూర్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -మహాముత్తారం

మంథని నియోజకవర్గం లోని మహా ముత్తారం మండలం బీఎస్పీ మండల అధ్యక్షులు రామగిరి రాజు ఆదేశానుసారం మండల కేంద్రలోని బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు జనగామ మహేష్ ఆధ్వర్యంలో నిమ్మగూడెం గ్రామ కమిటీ అధ్యక్షునిగావెంకటేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్న హాజరయ్యి బీఎస్పీ బూత్ కమిటీల నిర్మాణం చేయాలని బహుజన రాజ్యాన్ని సాధించేవరకు కష్టపడి పని చేయాలని తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటి, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఎమర్జెన్సీ క్యాజువాలిటి, జనరల్ వార్డు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ లక్షణాలున్న వారికి పరీక్ష చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది విధులు ఖచ్చితంగా నిర్వర్తించాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్, ఆర్తో వైద్య నిపుణులు డాక్టర్ శ్రీపాల్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్



సతీష్, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్, గైనకాలజిస్ట్ జి రఘు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

ఓటర్ జాబితాలో నమోదైన ఫోటో సిమిలర్ ఎంట్రీలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా లోని మండలాలు, గంగారం, కొత్తగూడ ఎన్నికల అధికారులతో ఓటరు జాబితాలోని ఫోటో సిమిలర్ ఎంట్రీల పై తీసుకునే చర్యలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని క్లస్టర్ల వారిగా ఓటరు జాబితాలోని ఫొటో సిమిలర్ ఎంట్రీలను పరిశీలన చేసి రిమార్క్‌లతో కూడిన చెక్ లిస్ట్ జాబితా బీఎల్ఓలకు ఇచ్చి ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివేదికను రూపొందించి అందజేయాలని సూచించారు. ఒకే వ్యక్తి రెండు అంతకు మించి వేరువేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైనట్లు ఉంటే అందులో ఓటరు నిర్ణయం మేరకు ఒక్క పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉంచి మిగిలిన స్థానాలనుండి తొలగించాలని సూచించారు. ఈ ప్రక్రియ రేపు(శనివారం) సాయంత్రానికి పూర్తికావాలని ఆదేశించారు. ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, ఆర్డీఓ కే సత్యపాల్‌రెడ్డి, ఎలక్షన్ డీటీ విజయ్‌కుమార్, ఈడీఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండల ఏర్పాటుకు సర్పంచులు, ఎంపీటీసీల మద్దతు

నవతెలంగాణ- ములుగు

మల్లంపల్లి మండల ఏర్పాటుకు జేఏసీకి 10 గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు శుక్రవారం పూర్తి మద్దతును తెలిపారు. మల్లంపల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో 10 గ్రామపంచాయతీ సర్పంచులను, ఎంపీటీసీలను కలిసి మండల ఉద్యమ కార్యాచరణను వారికి వివరించారు. ఈ సందర్భంగా దేవనగర్, శ్రీనగర్, రామచంద్రపూర్ ముద్దనూరు తండా, కొడిషల కుంట, భూపాలనగర్, శివ తండా, మహమ్మద్ గౌస్‌పల్లి, గుర్తుర్ తండా, ఆయా గ్రామాల మల్లంపల్లి జాక్ మండలం ప్రయోజనాలను ఆయా గ్రామ పంచాయతీ నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, నాయకులనుండి అపూర్వ స్పందన లభించింది. మండల



జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి వారి పూర్తి మద్దతు తెలియచేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం సర్పంచులు, ఎంపీటీసీలు మాట్లాడుతూ 2018లో ముఖ్యమంత్రి మండల హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు అమల్లోకి రాకపోవడం బాధాకరం, కొద్ది రోజులుగా అనేక జిల్లాలలో కొత్త మండలాలు ప్రకటిస్తూ స్వయాన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఆయన మల్లంపల్లి మండలం ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. మల్లంపల్లి మండలం అయితే తమ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, విద్య, వైద్యం, వాణిజ్యపరంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని మల్లంపల్లి మండలం ప్రకటించాలని కోరారు లేదంటే 10 గ్రామ పంచాయతీల నుండి అధిక సంఖ్యలో మండల సాధన ఉద్యమంలో పాల్గొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, సమన్వయ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సాధించిన ప్రగతి... ప్రధాన ఎజెండా

సీఎం మాటను నిలబెట్టాలి
జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు
ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

ములుగు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చొరవతో వివిధ వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి,స్వరాష్ట్ర పాలనలో సాధించిన ప్రగతిని ఎజెండాగా తీసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని జెడ్పీ చైర్‌పర్సన్, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలోని ఆమె చాంబర్ ములుగు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. నియోజవర్గంలో ఏ



సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎన్నడూ లేని విధంగా 39వేల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, దళిత బంధు, బీసీ బందు, బీసీ, మైనార్టీలకు అందిస్తున్న పూర్తి సబ్సిడీ రుణాలు, తాగునీరు వంటి వాటిని ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకోవాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రజలు బిఆర్ఎస్ వెంటే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు, నియోజకవర్గంలోని కార్యకర్తలు సమన్వయంతో వుండి ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చిన్న విజయ్, కన్నాయిగూడెం సర్పంచ్ అల్లం సదానందం, ఆత్మ చైర్మన్‌లు దుర్గం రమణయ్య చందా చక్రపాణి, వెంకటాపూర్, పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి బుర్ర సమ్మయ్య, సీనియర్ నాయకులు మల్క రమేష్, కన్నాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యాలయాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రమైన మంగపేటతో పాటు, కమలాపురం గ్రామంలోని ఇందిరా కాలనీకి చెందిన పలువురు శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన



వారికి ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఎఈఆర్ఓ, బిఎల్ఓ సూపర్‌వైజర్లతో ఓటరు జాబితా సవరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాల వద్ద మనకు ఫిజికల్‌గా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని, ఆన్ లైన్ లో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు దరఖాస్తులను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు కేటాయించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా 6 ఓట్ల కంటే అధిక ఓటర్లు ఉన్న ఇండ్ల వివరాలు అందించడం జరిగిందని, దీనిని క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల వివరాలు, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి పేర్లు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ తొలగించాలని అన్నారు. ఓటరు జాబితా లో మల్టిపుల్ ఎంట్రీలు, ఫోటో సిమిలర్ ఎంట్రీ, లాజికల్ ఎర్రర్స్ తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నోటీసులు అందించాలని, ప్రతి తొలగింపు సంబంధించి ఫైల్ నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, నూతన ఓటరు నమోదులో మహిళా ఓటర్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీఓ రమాదేవి ,తాసిల్దార్లు బిఎల్వోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

సీడీపీఓ మల్లీశ్వరి

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రతి తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యమే ఐసీడీఎస్ లక్ష్యమని ఐసీడీఎస్ తాడ్వాయి ప్రాజెక్టు అధికారి సీడీపీఓ మల్లీశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్ హైస్కూల్‌లో శుక్రవారం పోషణ మాసోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సీడపీఓ మల్లీశ్వరి పాల్గొని మాట్లాడారు. శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పటినుండే తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యానికి, ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. అందరూ చిరుధాన్యాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లలు, మహి ళలు పోషణలోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు, అంగన్‌వాడీ సెంటర్‌లో వచ్చే పోషకాహారం తీసు కోవాలని తెలిపారు. కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, పాలు తీసు కోవాలన్నారు. అనంతరం చిరు ధాన్యాలపై పిల్లలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రావణి, అంగన్‌వాడీ టీచర్లు జమున రాణి, ఆదిలక్ష్మి, రజిత, రుక్మిణి, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్ళపై నిల్చొని వినూత్న నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న నిరాహార దీక్ష శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఉన్నతాధికారులు స్పందించి విద్యాశాఖలో కీలకంగా విధులు నిర్వహిస్తున్న టి ఎస్ ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జాక్ జిల్లా అధ్యక్షురాలు గోళ్ళ విజయ వసంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి తోకల వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ చాంద్ పాషా, కార్యవర్గ సభ్యులు సుదర్శన్, చంద్రకళ, సంపత్, నాగరాజు, కుమార్, కనకలక్ష్మి, రజిత, భాగ్యలక్ష్మి, షహనాజ్ భేగం, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భారత్ జాగృతి విద్యార్థి విభాగం లోకి చేరికలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థి సంఘాల నుండి విద్యార్థులు యువకులు బీజేఎస్ ఎఫ్ లో లో చేరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి హజరై చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. జాగృతి సంస్థ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కవితక్క నాయకత్వం బలపరిచేవిధంగా పని చేయాలని తెలిపారు. రాబోయే ఎన్నికలో భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్రవెంకటరమణారెడ్డి గెలుపు కోసం జాగృతి నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీజేఎస్ఎఫ్‌లో చేరిన వారిలో బద్దెల శ్రీకాంత్, ఈశ్వర్, పిట్టల చందు, భాను ప్రకాష్, పవన్ సాయి, సూరి వినోద్‌కుమార్, రిషి, సాయి, అరుణ్, సతీష్, రాజు, సుదిష్, సంపత్, భారత్, అరవింద్, నరేష్, గణేష్, 50 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ నేత, సందీప్ గౌడ్, సాయి కుమార్, వినయ్, ప్రశాంత్, నరేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని కుదురుపల్లి, రాపల్లికోట గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 54 మందిని పరిక్షించి అనారోగ్యం కలిగిన వారిలో అరుగురికికి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి రక్త నమూనాలు సేకరించారు. వివిధ ఆరోగ్య సమస్యలు కలిగిన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్య మహిళా కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత, దోమలు విజృంభించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి. డ్రై డే నిర్వహించారు. సర్పంచులు కోట లక్ష్మిసమ్మయ్య రాజక్క, సమ్మయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, విజయ్ కుమార్, సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం శైలజ, గ్రామ కార్యదర్శి ఇందిర, ఆశా వర్కర్స్ శైలజ, రుద్ర , మల్లేశ్వరి శారద పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
18
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | సెప్టెంబర్ 10, 2023 | www.navatelangana.com

పౌష్టికాహార లోపంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి

నవతెలంగాణ-మహదేవపూర్



పౌష్టికాహార లోపంతో పిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కుదురుపల్లి, బెగులూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. పోషకాహార లోపంతో పిల్లలు రక్తహీనత, బరువు తగ్గడం లాంటి అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. వీటి బారిన పడకుండా తల్లిపాలతోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల కార్యక్రమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నిర్మల, సుజాత, నాగలక్ష్మి, సరస్వతి శంకరమ్మ కిశోర బాలికలు తల్లులు పాల్గొన్నారు

ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలి

ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టెం ఉపేందర్

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలని శుక్రవారం జిల్లా కేంద్రంలో తుడుం దెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత కష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుడుం దెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి ములుగు జిల్లా కేంద్రంగా సమ్మక్క సారక్క జిల్లా చేయాలని 8 సంవత్సరాలుగా ముంజల భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగినాయన్నారు. కానీ, కేసీఆర్ ఉద్యమాలకు తలవంచి ములుగు జిల్లా చేసి సమ్మక్క సారక్క పేరు నామకరణం చేయ లేదని అన్నారు. జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం ఉద్యమం ఉధృతంగా నడుస్తున్నందున నాలుగు సంవత్సరాలుగా మేడారం జాతరకు కెసిఆర్ రాలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ సమ్మక్క సారక్క దయవల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ములుగు కేంద్రంగా సమ్మక్క సారక్క జిల్లా చేస్తానని హామీ ఇచ్చి మరిచి పోయారని అన్నారు. ఈ ఎన్నికల్లోపు, వచ్చే జాతరలోపు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు లంబాడ హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, బుర్కా యాదగిరి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు తగదు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో 50 మంది చేరారని, కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారని, వారిని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడడం సరికాదని భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు అన్నారు. శుక్రవారం బుద్దారం గ్రామంలో బీఆర్ఎస్ లో చేరిన వారితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ లో చేరిన వారిని కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి వారిని, వారి కుటుంబ సభ్యులని బెదిరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసే అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరితే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు, వైస్ ఎంపీపీ అశోక్ స్థానిక నాయకులు వారిని భయాందోళనకు గురి చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే గండ్ర 10 లక్షల రూపాయల సీసీ రోడ్లు మంజూరు చేసి ప్రొసీడింగ్ ఇవ్వగా స్థానిక సర్పంచ్‌తో తీర్మానం ఇవ్వకుండా అభివద్ధిని అడ్డుకున్నాడన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు అంబటిపల్లి సంపత్‌రావు, కొయ్యల భద్రయ్య, యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, దాయిద రంజిత్, కట్ల పవన్, నరేష్, రహీం, ప్రసాద్, రియాజ్, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు..

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పల్లవేనా మల్లయ్య ముదిరాజ్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం ముదిరాజ్ మహాసభ నాయకులు పరామర్శించి 50కిలోల బియ్యం అందించారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, ముదిరాజ్ మెపా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి పబ్బ రవీందర్ గౌడ్ ముదిరాజ్ మహాసభ గ్రామ కమిటీ అధ్యక్షులు మాల రమేష్, కుల పెద్దమనిషి మాల రవి, ముదిరాజ్ యూత్ నాయకులు మూడేడ్ల నవీన్, నిరటి పెద్ద రమేష్, మలవేణి చిన్న ప్రశాంత్, పిట్టల శివ, పిట్టల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

11న మహాధర్నను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి. ఇందులో భాగంగా రెవెన్యూ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన మహాధర్నకు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా మహా ధర్నా కు కదిలి వచ్చి మహాధర్నలో పాల్గొని మండలాన్ని అభివృద్ధికి సమహకరించాలని పిలుపునిచ్చారు. కోఆర్డినేటర్ బెల్లంపల్లి సురేష్ కన్వీనర్ వెంకటేశ్వర్లు గడ్డం స్వామి నల్లబూగ దుర్గయ్య, తోడుచెర్ల దుర్గయ్య ,సాగర్ల రాజు, వీర గంటి రాజు, పిడుగు బాపు, కాల్నేని రాములు, మాడే కుమార్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు(శనివారం) 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు మహాదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్తు ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు మండలంలో జెడ్పీ చైర్మన్‌ల పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ మద్దుల పల్లి గ్రామంలో పర్యటిస్తారని, మహాదేవపూర్ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు జిల్లా పరిషత్ చైర్మన్‌ల పర్యటనలో పాల్గొనాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం కోరారు. మహాదేవ పూర్ మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు బాల్నే చిన్న బాపురెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబాన్న పరామర్శిస్తారన్నారు.

ఉత్సవమూర్తుల పల్లకి సేవ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన రామాలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, దేవస్థాన ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడీ రామ్ రెడ్డి, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, ఎంపీటీసీ రేవెల్లి మమత, దేవస్థాన సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, వేద పండితులు, అర్చక స్వాములు, సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు అభ్యసన అభివృద్ధి సమితి ఏర్పాటు

నవతెలంగాణ -మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలుగు అభ్యసన అభివృద్ధి సమితి కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో నియమించారు. కార్యవర్గ కన్వీనర్ గా బైరి నరసింహ స్వామిని, కో కన్వీనర్లుగా ఎస్ మురళి ,పి రాములు ,ఏ ప్రతాప్ మరియు సురేష్ ని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా జాటోత్ రాంసింగ్, డి రాజబాబు, భుజేంద్ర చారి సదయ్య, కట్ట స్వామి ,పావని, రాధిక గౌరవ సలహాదారులుగా గడ్డం లక్ష్మయ్య, చీకోటి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అనంతరం బైరి నరసింహ స్వామి మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాళోజి జయంతి, భాషా దినోత్సవం నిర్వహిస్తున్నామని, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని అన్నారు. చైతన్య మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో కార్యక్రమాలు ఉంటాయని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కార్మికులకు ఏరియర్స్ ఒకే దఫాలో చెల్లించాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముందు ఒక్కరోజు దీక్ష

నవతెలంగాణ -కోల్ బెల్ట్



సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన 11వ వేజ్ బోర్డు 23 నెలల ఏరియర్స్ డబ్బులను వెంటనే ఏక మొత్తంగా చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలో ని జీఎం కార్యాలయం ముందు ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఏఐటియూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పి శ్రీనివాస్‌కు పూలమాలవేసి వేసి నిరాహార దీక్షను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ హాజరై మాట్లాడారు. 11 వేజ్ బోర్డు 23 నెలల ఏరియర్స్ అమౌంట్ ను కోల్ ఇండియాలో ఇస్తున్న విధంగా ఏక మొత్తంలో వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆగస్టులో సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని గనుల డిపార్టుమెంటులో ఆందోళన పోరాటాలు నిర్వహించామన్నారు. యాజమాన్యం దీనిపై స్పందించకపోవడంతో అన్ని ఏరియాల జీఎం కార్యాలయాల వద్ద ధర్నా, నిరాహార దీక్షలకు కార్యాచరణ ప్రకటించి, ఉద్యమం ప్రారంభించామన్నారు. యాజమాన్యం దిగివచ్చి రెండు దఫాలుగా ఏరియర్స్ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు తేదీలను కూడా ప్రకటించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఏరియర్స్ లాభాల్లో వాటా 35శాతం ఒకేసారి చెల్లిస్తే కనీసం ఐదు నుండి ఏడు లక్షల వరకు కార్మికులకు లబ్ధి జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి వేజ్ బోర్డు 23 నెలల ఏరియర్స్ ను ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలకు కార్మికులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి .శ్రీనివాస్, ఎం.విజేందర్, ఎస్. కష్ణమూర్తి, నారాయణ, ఎం .శ్రీనివాస్, తాళ్ల పోశం, గణేష్, ఏం. రమేష్, ఎండి కరీముల్లా, కొమురయ్య, దోర్నాల తిరుపతి, శంకర్, రాజేందర్, శంకర్, కష్ణ, చేరాలు, రాంబాబు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రీఫేస్ విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలి

: ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోడు భూములకు పట్టాలు పొందిన రైతుల పొలాల్లో త్రీఫేజ్ విద్యుదీకరణపై ఐటీడీఏ పీఓ అంకిత్ సంబం ధిత అధికారులతో శుక్రవారం ఏటూరునాగారం కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కొత్తగా పంపిణీ చేసిన పోడు పట్టా గ్రామాలకు త్రీ ఫేజ్ విద్యుదీకరణపై ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పంచాయతీ అధికారులు, ఎన్‌పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, డిఆర్‌డిఎల అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్లతో చర్చించారు. ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ములుగు జిల్లాలో 172 గ్రామాలు, భూపాలపల్లి జిల్లాలోని 109 గ్రామాల్లోని గిరిజన రైతులకు పోడు పట్టాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ గ్రామాలలో సీఎం గిరి వికాసం పథకం అమలును విస్తరించడానికి, ఈ గ్రామాల్లో సీఎంజీవీ పథకాల అమలు కోసం ఇప్పటికే మూడు దశల విద్యు ద్దీ కరణ ఉన్న గ్రామాలకు ప్రాథమికంగా బడ్జెట్ అంచనాలను సిద్ధం చేయాలని డీఆర్‌డీఏల డీపీఓలు, ఎన్‌పీడీసీఎల్ డీఈలు, ఏపీడీలను కోరారు. సీఎం గిరివికాసం పథకం తదుపరి మంజూరు కోసం ప్రతిపాదనను వారంలోపు ఐటీడీ ఏకు సమర్పించాలని ఆదేశించారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ జె.వసంత రావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీ ఎం. రాజ్‌కుమార్, ములుగు, జయశంకర్ భూపాల పల్లి డీఆర్‌డీఏల ఏపీడీలు, డీపీఓలు, డీఏఓలు పాల్గొన్నారు.

దళితుల్ని అయోమయానికి గురి చేస్తున్న పుట్ట మధు : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బహుజన ఐక్య సమితి పేరుతో దళితులను పెద్దపల్లి జెడ్పి చైర్మన్, పుట్ట మధుకర్, భూపెల్లిరాజు అయోమయానికి గురిచేస్తున్నారని, వారి మాటలు దళితులు ఎవరు నమ్మవద్దని, దళితులపై చిత్తశుద్ధి ఉంటే దొరల పార్టీ నుంచి బయటకు రావాలని కాంగ్రెస్ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో దొరల సిద్ధాంతాలతో,దొరల పార్టీలో దొరకు బానిసలుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. బహుజన ఐక్య సమితి అనే పేరుతో దళిత బహుజనులను మభ్యపెడుతూ వివిధ పార్టీలలో ఉన్న నాయకులకు కరపత్రాలు ఇచ్చి వారితో ఫోటోలు దిగి తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. దళితుల ఓట్లతో మళ్ళీ అధికారం పొందాలని యత్నిస్తున్నారని అన్నారు. మంథని ప్రాంతంలో దళితుల మీద దాడులు,దళిత భూములు లాక్కోవడం లాంటివి జరుగుతూనే ఉన్నాయన్నారు. రుద్రారంలో దళితలపై దాడి,జాడి కవిరాజు,రెవెల్లి రాజబాబు,మంథని మధుకర్,శీలం రంగయ్య పై దాడులు హత్యలు ఇందుకు నిదర్శనం అన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ సమావేశం జయప్రదం చేయాలి : క్రాంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో 10న నిర్వహించ తలపెట్టిన మండల యూత్ కాంగ్రెస్ సమావేశాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతాక్రాతి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చింతాక్రాతి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ మాట్లాడారు. మండల కేంద్రంలోని కాకతీయ కమ్మ సేవ సంఘంలో సమావేశం ఉంటుందని, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ హాజరవుతున్నారని విజయవంతం చేయాలని సీతక్క కోరారు.

బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ దరఖాస్తు

నవతెలంగాణ- ములుగు

అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేల దరఖాస్తు స్వీకరణలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు స్వీకరణ ఇన్చార్జిల ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదివాసీ నాయకపోడు సామాజిక వర్గానికి చెందిన కొత్త సురేందర్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కొత్త సురేందర్ మాట్లాడుతూ 2004 నుండి ఏబీవీపీ లో పని చేస్తూ భారతీయ జనతా పార్టీలో యువ మోర్చా మండల అధ్యక్షులుగా, బిజెపి ములుగు మండల అధికార ప్రతినిధిగా, యువమోర్చా ములుగు జిల్లా అధ్యక్షులుగా పనిచేశానన్నారు. గత సంవత్సరం పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ములుగు కన్వీనర్ గా పనిచేసినట్లు తెలిపారు. 20 సంవత్సరాలుగా బిజెపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నానని అన్నారు .ప్రతిసారి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంబాడి సామాజిక వర్గా నికి, కోయ సామాజిక వర్గానికి బిజెపి టికెట్ ములుగు నియోజకవర్గ నుండి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆదివాసి నాయకపోడ్ సామాజిక వర్గం కోట్లు 15 వేల నుండి 20వేల ఓట్లు ములుగు నియోజకవర్గంలో 76 గ్రామపంచాయతీలో నాయక్‌పోడ్‌లు ఉన్నారని అన్నారు . ఈసారి తమ వర్గానికి అసెంబ్లీ నుండి అవకాశం ఇవ్వాలని అన్నారు.



ఘనంగా ఉట్ల పండగ

నవతెలంగాణ-గణపురం

ప్రఖ్యాతిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉట్ల పండుగను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల సురేష్, బటిక స్వామి, శంకర్, దేసు, ప్రదీప్, హర్షవర్ధన్, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామానికి చెందిన బొబ్బ మల్లారెడ్డి, రాంనగర్ పంచాయతీ ఎల్బీనగర్ గ్రామానికి చెందిన సనప రాజ్యలక్ష్మి ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, మండల ఇంఛార్జి కొంపెల్లీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రసపుత్ సీతారాంనాయక్, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూడి సత్తిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షురాలిగా స్వరూప



నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణ మాల మహా నాడు ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన పుత్రి స్వరూపను నియమిం చినట్లు తెలంగాణ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబాబు తెలిపారు. అనంతరం స్వరూప మాట్లాడుతూ.. తనమీద నమ్మకంతో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించడం సంతోషంగా ఉందని అన్నారు. మాల మహా నాడు సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకంకు సహకరించిన జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా నాయకులు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ నాగరాజుపై చర్యలు తీసుకోవాలి

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షుడు కుమార్ యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన వీఓఏ మహిళాపై ఐకెపి సిసి నాగరాజు వాట్సాప్‌లో అసభ్యకరమైన మెసేజ్ పెట్టి,ఆ మహిళ మనోబాలను దెబ్బతీశాడని, అతనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రములో మాట్లాడారు. మెసేజ్ చేసిన వాట్సాప్ గ్రూపులో ఇదే శాఖకు సంబంధించిన మండల ఐకెపి ఎపిఎం తోపాటు జిల్లా ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ చోద్యం చూశారే తప్పా సిసి నాగరాజుపై చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా విచారణ చేపట్టి చర్యలు తీసుకోకుంటే మానవ హక్కుల మండలి తరుపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఉన్నారు.

కొయ్యూర్ పోలీసులకు ఫిర్యాదు

తనపై ఐకెపి వాట్సాప్ గ్రూపులో అసభ్యకరమైన పదజాలంతో మెసేజ్ లు పెట్టిన ఎడ్లపల్లి గ్రామానికి చెందిన ఐకెపి సిసి నాగరాజుపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని తాడిచెర్ల గ్రామానికి చెందిన బాధితురాలు చల్లా పద్మ శుక్రవారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. తన విధులు తాను సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికి ఈ నెల 5న రాత్రి 8 గంటలకు వాట్సాప్ గ్రూపులో తనపై అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆ గ్రూపులో మండల, జిల్లా ఐక్రెపి అధికారులు ఉన్నప్పటికీ వారు ఎలాంటి స్పందన కానీ, చర్యలు కానీ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. సిసి అరాచకాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ విజ్ఞప్తి చేసింది.

జంగిడి శ్రీనివాస్‌కు దుద్దిళ్ల పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన జంగిడి శ్రీనివాస్ (కాంగ్రెస్ రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి) కొద్దీ రోజులుగా డెంగ్యూ జ్వరంతో భూపాలపల్లి జిల్లా కేంద్రములోని సురక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు శుక్రవారం పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ రెడీపీ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,వొన్న తిరుపతి రావు,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌ను పరామర్శించిన చల్లా..

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం యామన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ కల్వచర్ల తిరుపతి అనారోగ్యంతో భూపాలపల్లిలోని యోధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

బానిసత్వంలో ఎవరూ ఉండొద్దు : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-ములుగు

ఎన్నికల ప్రక్రియలో ఎవరూ మరొకరి బానిసత్వంలో ఉండొద్దని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. శుక్రవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఓటర్ల హక్కును కాపాడే బాధ్యత పోలిస్‌శాఖ పై ఉందన్నారు. పోలీస్ స్టేషన్ వారీగా తమ పరిధిలో ఇబ్బంది పెట్టే వారిని బైండ్ ఓవర్ చేయడం, అక్రమ మద్యం, మత్తు పదార్థాల రవాణా అడ్డుకట్ట వేయడం తదితర వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, సీఐలు రంజిత్ కుమార్, శంకర్, ఎస్ఐ లు ఓంకార్ యాదవ్, వెంకటేష్, తాజుద్దీన్, మస్తాన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఏబీవీపీ గూండాల దాడిని ఖండించాలి

నవతెలంగాణ- ములుగు

సంగారెడ్డి లో ఎస్ఎఫ్ఐ నాయకత్వంపై ఏబీవీపీ గుండాల దాడిని ఖండించాలని కోరుతూ ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ ఈ నెల 8, 9 ,10 తేదీల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల సందర్భంగా గురువారం రాత్రి సంగారెడ్డి లో ఎస్ఎఫ్ఐ నాయకత్వం తోరణాలు, జెండాలు కడుతున్న సమయంలో ఏబీవీపీ గుండాలు అర్ధరాత్రి వచ్చి దాడి చేశారన్నారు. సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్ జిల్లా నాయకత్వం పె దాడి చేశారని అన్నారు. ఎస్ఎఫ్ఐ చేపడుతున్న కార్యక్రమాలు చూసి ఓర్వలేక దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. దాడికి పాల్పడిన వాళ్లందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు బైరేష్,స్వామి, బాలు, రవితేజ, శివ, ఉగేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ కార్యాలయం భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం బీఎంఎస్ యూనియన్ బ్రాంచ్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కీర్తిరెడ్డి సత్యపాల్ హాజరై మాట్లాడారు. కార్మిక హక్కుల ప్రయోజనాల కోసం ఈ కార్యాలయం వేదిక కానుందని, కార్మికులకు అండగా బీఎంఎస్, బీజేపీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్-రమాదేవి దంపతులు, రెణికుంట్ల మల్లేష్- వరలక్ష్మి ,ఈర్ల సదానందం- మల్లిక , బోయిన వెంకటస్వామి -సునీత ,రంగనాయకుల జనార్ధన్- పద్మ దంపతులు, బీజేపీ రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి పాపయ్య ఎరుకల గణపతి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,మధుసూదన్ పట్టణ అధ్యక్షులు , దొంగల రాజేందర్ ఓబీసీ బీజేపీ జిల్లా అధ్యక్షులు, నాంపల్లి కుమార్ పాల్గొన్నారు.

గ్రామంలో ఇంటింటి సర్వే

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో 58, 59 ప్రకారం ఇంటి స్థలం ఉన్నవారు పట్టా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా శుక్రవారం తాసిల్దార్ లక్ష్మీరాజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బహుజన ఐక్య వేదిక గ్రామశాఖ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుల భూపెల్లి రాజు ఆదేశాల మేరకు మహాదేవపూర్ బహుజన ఐక్యసంఘం మండల అధ్యక్షులు మోతె సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కుదురుపల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బహుజన ఐక్య వేదిక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏకగ్రీ వంగా నూతన గ్రామశాఖ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సల్లం వెంకట య్య, ఉపాధ్యక్షులుగా తలారి, తిరుపతి ప్రధానకార్యదర్శిగా గోగుల సమ్మయ్య, కార్యదర్శిగా గోమాసు కుమార్ కోశాధికారిగా లెంకల వంశి, కార్యవర్గ సభ్యులుగా గోగుల చిన్నమల్లయ్య, గోగుల పెద్దమల్లయ్య కోర్తే పోశంను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బహుజన ఐక్య సంఘం రాష్ట్రకార్యదర్శి మేరుగు శేఖర్, దళిత నాయకులు వేమునూరి, జక్కయ్య లింగాల,రామయ్య, కుదురుపల్లి గ్రామస్తులు, మాజీ సర్పంచ్ తలారి, గట్టయ్య కావేరి,దుర్గయ్య సల్లం,సమ్మయ్య, రాజం, నాగయ్య గోగుల, రాజబాపు గోగుల,అశోక్, వెంకటయ్య పాల్గొన్నారు.

బహుజన ఐక్య వేదిక మల్లారం గ్రామ కమిటీ ఎన్నిక:

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిసి,ఎస్సి,ఎస్టీ బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బూపెళ్ళి రాజు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బండి రణధీర్ రావు మండల యూత్ అధ్యక్షుడు నారా రవి కుమార్ ఆధ్వర్యంలో మల్లారం బహుజన ఐక్య వేదిక గ్రామ కమిటీనీ ఏకగ్రవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం తెలిపారు. అధ్యకుడిగా మేకల రజుకుమార్,ఉపాధ్యక్షుడిగా పరిటాల రవి, ప్రధాన కార్యదర్శిగా బత్తుల కోటేష్, సంయుక్త కార్యదర్శిగా మహంకాళి,కోశాధికారిగా మధు, యూత్ అధ్యక్షుడిగా బొంతలసంతోష్, ఉపాధ్యక్షుడిగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోబహుజనులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వాడగూడెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో శుక్రవారం వాడగూడెంగ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యమున మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం, శుభ్రమైన ఆహారం మాత్రమే తీసుకోవాలన్నారు. 46 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శైలజ, హెచ్ వీ ముత్తమ్మ ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

272450 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మి(మేడిగడ్డ) బ్యారేజీ గేట్లను అధికారులు ఎత్తారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు రావడంతో జలకళ సంతరించుకుంది.శుక్రవారం బ్యారేజీలో 85 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి గేట్లను ఎత్తి 272450 క్యూసెకుల నీటిని వదులుతున్నారు. బ్యారెజికి ఎగువ నుంచి 272450 క్యూసెక్కుల వరద వస్తుంది. ప్రస్తుతం 100 మీటర్ల గాను 92.60 మీటర్ల నీటి నిల్వ ఉంది. అటు అన్నారం (సరస్వతీ) బ్యారేజీ వద్ద 24 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీ ఇన్ ఫ్లో 106275 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 106275 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 5.207 టీఎంసీలుగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కుడుస్తున్న వర్షాలకు గోదావరి కి వరద ప్రవాహం పెరుగుతుంది. దిగువన ఉన్న గోదావరి తీర ప్రాంత ప్రజలను, చేపల వేటగాళ్లను వెళ్ల వద్దని అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అనుక్షణం పరిస్థితిని సమీక్షించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎంపీపీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తొర్రూరు ఎంపీపీ చిన్న అంజయ్య అన్నారు. మండలంలోని పెద్ద మంగ్యా తండా గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్థానిక సర్పంచ్ జాటోత్ శారద రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా వస్తువులు, ఫ్యాడ్లు,పెన్నులను ఎంపీడీవో సింగారపు కుమార్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజయ్య మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాలుగా అభివద్ధి జరిగి నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండి విద్య పట్ల శ్రద్ధ వహించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.విద్యార్థులకు విద్య,క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచ్ శారదా రమేష్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ యుగేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ జాటోత్ టికు నాయక్, బిఆర్ఎస్ నాయకులు బత్తుల యాకయ్య,పంచాయతీ కార్యదర్శి నీరజ, ఉపసర్పంచ్ తుకారాం,పార్టీ గ్రామ అధ్యక్షుడు లచ్చిరాం,పాఠశాల హెచ్ఎం మాలతి, అంగన్వాడి టీచర్లు శాంతి, సుజాత, స్థానికులు కిషన్,నారాయణ, బుండ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు రూ.20 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ యూత్ నాయకులు బుడిగ సతీష్ గౌడ్ శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు 20వేల చెక్కులు అందజేశారు పాఠశాలలో విద్యా వాలంటీర్ల చే విద్యాబోధన అందిస్తున్నందున పాఠశాల నిర్వహణ కోసమే 20 వేల రూపాయలను అందజేస్తున్నట్లు సతీష్ తెలిపారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్య , గ్రామ పెద్దలు సతీష్ ను అభినందించారు చెక్కు అందజేసే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్య , గ్రామ పెద్దలు బత్తుల రామయ్య, సమ్మెట శ్రీనివాస్, దోనికెల కుమారస్వామి, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పత్తి వరి చేనులకు ప్రాణం పోసిన వర్షం..రైతుల్లో ఆనందం

నవతెలంగాణ-నరసింహులపేట



బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన వర్షం పంటలకు జీవం పోసింది. గత నెల రోజులుగా అధిక మండలాల్లో లోటు వర్షం నమోదు కావడంతో పత్తి, వరి ఇతర పంటలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. భూగర్భ జలాలు కూడా అడుగంటి బోరు బావుల్లో కూడా నీరు తగ్గింది. ఈ నేపథ్యంలో గత మూడు రోజులు ఉండిరాత్రి నుంచి ఉదయం వరకుపలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో పత్తి చేనులకు ప్రాణం పోసినట్లయింది. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పలపాడు నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మాలోత్ బావుసింగ్ ను శుక్రవారం పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా పద్మ, ఎస్ఎంసి చైర్మన్ కాపరబోయిన రాంబాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...గత 20 సంవత్సరాలుగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు హిందీ భాషను బోధిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు, పాఠశాలలో అకాడమిక్ కార్యక్రమాలతో పాటు క్షేత్ర పర్యటనలు, విజ్ఞాన విహారయాత్రలు విజయవంతం చేయడంలో, విద్యార్థుల మానసిక శారీరక సర్వతోముఖ అభివద్ధికి కషి చేసినందుకు వారి సేవలను గుర్తించి జిల్లా విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసినందుకు వారిని అభినందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేస్తూ భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని సేవలు అందించి రాష్ట్రస్థాయి అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రమాదేవి, ఉప్పలయ్య, శ్రీనివాసచారి, దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచే బబ్బురి శ్రీకాంత్ గౌడ్ మతుల కుటుంబాలకు,సామాజిక సేవలకు,అధ్యత్మికతలకు అర్థికసాయం అందజేస్తూ తన దాతత్వాన్ని చాటుకున్నాడు .మండలంలోని నల్లకుంట తండా గ్రామానికి చెందిన నునావత్ దస్రు ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులకు శ్రీకాంత్ గౌడ్ తన ప్రగాఢ సంతాపం తెలిపి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపత్కాల సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న శ్రీకాంత్ గౌడ్ ను పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు రాజన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు సంతోష్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు బానోతు బొజ్యా, వార్డు మెంబర్ లు బానోతు సుందర్, బానోతు రాజు, ఎక్స్ ఎంపీటీసీ బానోతు సీతారాం, బానోతు సోమ్లు, బానోతు రమేష్, బారాస పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో చిట్టీల దందా

అనుమతులు లేకున్నా అక్రమ ఫైనాన్స్, చిట్టీల వ్యాపారం

రూ.లక్షల్లో అక్రమ లావాదేవీలు

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలో ప్రైవేటు వ్యాపారుల చిట్టి దందా మితిమీరిపోతుంది. ప్రైవేట్ ఫైనాన్స్‌లు ఇవ్వడమే కాకుండా అనధికార చిట్టీ వ్యాపారాలు కూడా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకపోయినా ప్రైవేటు చిట్టిల దందా కొనసాగిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండవలసిన కొందరు వ్యక్తులు ముసుగులో అక్రమ సంపాదన ధ్యేయంగా చిట్టీల దందా జోరుగా కొనసాగిస్తున్నారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనలను తుంగలో తొక్కి చిట్స్ ద్వారా ఫైనాన్స్‌కు రిజిస్ట్రేషన్ చేయించకుండానే గుట్టుగా జీరో దందా నడిపిస్తున్నారు. నమ్మకం అనే ముసుగులో ప్రజల నుండి లక్షల రూపాయలను జమ చేసుకుంటున్నారు. నరసింహుల పేట మండలంలో జోరుగా జీరో దందా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. డబ్బు అవసరమున్న వారికి అవసరాన్ని దష్టిలో ఉంచుకొని రూ.5 నుండి రూ.8 వరకు ముక్కు పిండి వడ్డీ వసూలు చేస్తున్న పరిస్థితి. కొంత మంది ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలను పక్కన పెట్టి జీరో దందాలు నడిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో ఉన్న చిట్స్ రిజిస్ట్రార్ వద్ద అనుమతి పొందిన వారు మాత్రమే రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం వ్యాపారాన్ని కొనసాగించాలి. కానీ మండలంలో అనుమతి లేని చిట్టీ వ్యాపార కేంద్రాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. కొందరు ప్రైవేటు వ్యక్తులు తమకు తెలిసిన వారితో చిట్టీలు వేయించి డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిట్స్, రిజిస్ట్రేషన్ అనుమతి లేని చిట్టీలు నడిపిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు ప్రజలకే అందాలి

నవతెలంగాణగాణ-కేసముద్రం రూరల్



శుక్రవారం కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామంలో దళిత బంధు గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక అమలులో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అధికారులు అంతర్గత ఒప్పందలతో బయట నుండి లిస్టు తయారు చేసుకుని వచ్చి సభలో చదవడానీ సిపిఎం పార్టీ మండల నాయకులు గోడిశాల వెంకన్న పలువురు లబ్ధిదారులు ఖండించారు. గ్రామసభను ఉద్దేశించి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గ్రామసభ ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆందోళన కు నిరసనకు దిగినారు. పలువురు గ్రామస్తులు అర్హులైన పేదలు అధికారులు ప్రజాప్రతినిధులు తయారుచేసిన లబ్ధిదారుల ఎంపిక లిస్టును రద్దు పరచాలని నినాదాలు చేసినారు. అక్రమంగా తయారు చేసిన లిస్టును రద్దు పరచాలని డిమాండ్ చేసినారు. పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని ఆందోళన చేస్తున్న పలువురు లబ్ధిదారులను సిపిఎం పార్టీ నాయకులను సభ నుండి లాక్కొని నిర్బంధించారు. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు ప్రజాప్రతినిధుల చర్యలు ఖండించాలని, అర్హులైన పేదలకు దళిత బంధు గహలక్ష్మి పథకాలు అమలు చేయాలని, బిఆర్ఎస్ నాయకుల సొంత ఆస్తులు పథకాల పేరుతో పంచుతలేరని, ప్రజలు కులమతాలకు అతీతంగా ప్రభుత్వానికి చెల్లించిన పనుల ద్వారా పథకాలు అమలు చేస్తున్నారని నిలదీశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పారదర్శకంగా పథకాలు అర్హులైన పేదలకు వర్తింపజేయాలని లేనియెడల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, మండల ఆఫీసును ముట్టడి చేస్తామని గోడిశాల వెంకన్న హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాల ఎలేంద్ర ధర్మారం ఉపేంద్ర కొమిరి చిన్న సైదయ్య కొమరు ఉపేంద్ర సట్ల ఉప్పలమ్మ కందుకూరి అనిత ఉమా కందుకూరు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలి

మంత్రి మల్లారెడ్డిని కలిసిన సీఐటీయూ నేతలు

నవతెలంగాణ-మరిపెడ



భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిల్ పంపిణీ చేయాలని కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని సిఐటియు నేతలు కలిశారు. శుక్రవారం హైదరాబాదులోని రాష్ట్ర మంత్రి మల్లరెడ్డి నివాసంలోని కలుసుకొని భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అధికారులతో చర్చించి త్వరలోనే మోటార్ సైకిళ్ళు పంపిణీకి శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.మంత్రులను కలిసిన వారిలో సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరు రాములు, మహబూబాద్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కొండ ఉప్పలయ్య , జిల్లా సహాయ కార్యదర్శి కాగితపు రాంబాబు, వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న, జిల్లా కార్యదర్శి శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్తు.

నవతెలంగాణ-తొర్రూరూరల్

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలోని అమ్మాపురం క్లస్టర్ గ్రామాల రైతులతో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ మాట్లాడుతూ సాంప్రదాయ నూనగింజల ఆయిల్ ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన తర్వాత 4 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో నిరంతర ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. చేరుకొని రైతు మాత్రమే కాకుండా రైతుల భావితరాలు కూడా ఆయిల్ ఫామ్ తో లబ్ధి పొందే అవకాశం ఉందని ఇతర పంటలతో పోలిస్తే ఖర్చులు పోను ఆయిల్ ఫాం సాగు వలన ఏడాదికి ఎకరాకు నికరంగా లక్ష రూపాయలు ఆదాయం మిగులుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ రాకేష్, మండల వ్యవసాయ అధికారి కుమార్, గుర్తురు గ్రామ సర్పంచ్ రవీంద్ర చారి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు తమ్మెర వీరభద్ర రావు, వ్యవసాయ విస్తరణాధికారులు దీపిక, జమున, అమ్మపురం గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య, రైతులు తీగల సంజీవరెడ్డి,గట్టు వెంకన్న, ముడుపు రాజిరెడ్డి,పుల్లారెడ్డి, చీకటి వెంకన్న, బానోత్ సోమల నాయక్, గుగులోతు రమేష్ నాయక్, టి ఎస్ ఆయిల్ పేడ్ సంస్థ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా కేసముద్రం మండలంలో గల36 కుంట లకు గాను 35-40 ఎంఎం సైజ్ గల 13.33.800 లక్షల చేప పిల్లలు , 100 శాతం రాయితీపై ఆయా గ్రామాల సొసైటీ వారి ముందు స్కేల్ పై కొలత ప్రకారం లెక్కించి, కౌంటింగ్ ప్రకారం బొచ్చే,రవ్వ, బంగారు తీగ మూడు రకాలు చేప పిల్లలు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎ.నాగమణి, జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా సంఘం డైరెక్టర్ లింగాల పిచ్చయ్య , ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షులు దుండి మధుకర్, జిల్లా సంఘం డైరెక్టర్ జలక వీరయ్య , రమణ చంద్రమూర్తి, అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు మత్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యదాఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-మరిపెడ

విద్యుదాఘతంతో పాడి గేద మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి శివారులో గురువారం రాత్రి జరిగింది. రైతు తెలిపిన కథనం ప్రకారం నీలికుర్తి గ్రామానికి చెందిన దళితుడు అనపర్తి వీరన్న తన గేదెలను గడ్డిమేపడానికి గ్రామ శివారులోని పచ్చిక బైళ్లకు తోలుకొని వెళ్ళాడు. అక్కడ గడ్డిమేస్తున్న క్రమంలో సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైరు తగిలి ఓ గేద అక్కడికక్కడే మతి చెందిందనీ తెలిపారు. గత ఐదు నెలల క్రితం లక్ష రూపాయలు వెచ్చించి పాడి గేదను కొనుగోలు చేసుకున్నట్లు తెలిపారు. రోజుకు పది లీటర్లు పాలిచ్చే పాడీగేద మతి చెందడంతో తన కుటుంబ పోషణ కోల్పోయానని బాధిత రైతు వీరన్న ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్నివేడుకుంటున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్లలోని సూర్యాపేట రోడ్డులో కె.బి.ఆర్. ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం మండలం లోని వడ్డీచర్ల గ్రామానికి చెందిన జినుక యాకమ్మ-ఎల్లయ్య కూతురు చి.ల.సౌ.మౌనిక - చి.శ్రీకాంత్ వివాహ కార్యక్రమంలో పాల్గొనీ నూతన వధూవరులనుతెలంగాణ రాష్ట్ర తొలిమాజీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య ఆశీర్వదించారు .వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ గండి మంగమ్మ యాదగిరి, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దేవరుప్పుల

ఈ నెల 10 ఆదివారం మండలంలోని రామరాజు పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించే ఇంటింటి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నారని , కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం కష్ణ, గ్రామ యూత్ అధ్యక్షుడు ఉప్పునూతల సురేష్ శుక్రవారం పిలుపునిచ్చారు.



మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-పర్వతగిరి

మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కషి చేస్తానని ఏనుగల్లు సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి అన్నారు. గ్రామంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏనుగల్లు పెద్ద చెరువులో చేప పిల్లలను ఆమె వదిలారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోల మల్లయ్య, ముదిరాజ్ సంఘం సొసైటీ చైర్మన్ ధోని దేవేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోషకాహార లోపం లేకుండా చూడాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని భీమదేవరపల్లి సిడిపిఓ స్వరూప అన్నారు . మండలంలోని ముల్కనూర్‌లో పోషణ మాసంలో భాగంగా అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ చిన్నారుల్లో పోషకార లోపం వల్ల పెరుగుదల మానసిక అవగాహనలో ఇబ్బందులు ఉంటాయన్నారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, ఉప సర్పంచ్ సుద్దాల రఘు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-ఆత్మకూర్

పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని మండల అంగన్వాడి టీచర్లు అన్నారు. శుక్రవారం మండలంలో తెలంగాణ పోషణ మాసం సందర్భంగా అక్కం పేట,పెద్దాపూర్, నాగయ్యపల్లి,లింగమడుగుపల్లి, కామారం, చౌళ్లపల్లి, అగ్రంపహాడ్, పలు గ్రామాలలో అంగన్వా డీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పోషణ లోపం ఏ ఊరిలోనూ ఉండకూడదని తెలియజేస్తూ ప్రతిజ్ఞ నిర్వహించి తల్లి,పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హైమావతి,బొల్లోజు రాజకుమారి, అనిత, కల్పన, పోగుల అనొద, రజిత, స్వరూపరాణి, జమున, విజయ, సుమలత, శ్రీలత,అనురాధ తదితర అంగన్వాడి టీచర్లు, కార్యదర్శులు, ఆయాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, పండ్ల పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్



పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన సందర్భంగా టీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రవీణ్ రెడ్డి,పొగాకుల సంతోష్, భాషబోయిన పైడి, సదానందం ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులకు పండ్లను స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిం చు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి అంకుస్, మండల నాయకులు జిన్న రామకష్టారెడ్డి, బీసీనాయకులు రామరాజు, బిఆర్ఎస్ శ్రేణు లు తదితరులు పాల్గొన్నారు.

చల్లా స్వగ్రామంలో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగ్రామం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో చల్ల ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డిజె సౌండ్స్ నడుమ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సొంత గ్రామ అభివద్ధి కోసం సీఎం కేసీఆర్ నుండి 6 కోట్లు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, నాయకులు పెంట తిరుపతి, దూలం నాగరాజు, సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజిరెడ్డి, వేణుమాధవ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సమ్మిరెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ప్రైవేట్ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుదాం



చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ మాజీ రాష్ట్ర కన్వీనర్ కే.వెంకటయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర ప్రభుత్వంచేస్తున్నవిద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటం నిర్వహించాలని చేతివత్తిదారుల సమన్వయ కమిటీ మాజీ రాష్ట్ర కన్వీనర్ కే.వెంకటయ్య వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ కే.లింగయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యమంలోఅశువులు బాసిన సత్తెనపల్లి రామకృష్ణ 23వ వర్ధంతి సభ రజక వృత్తి దారులసంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి బాబు అధ్యక్ష తన శుక్రవారం వృత్తి సంఘాల జిల్లా కార్యాలయం రాంనగర్లో విద్యుత్తు అమరవీరుడు సత్తెనపల్లిరామకృష్ణ చిత్ర పటానికి పూలమాలవేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కే.వెంకటయ్య మాట్లాడుతూ 2000ఆగస్టు28న ఆనాటి సమైక్యాంధ్ర సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు ఏజెంట్ గా మారి విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై బారాలు వేసింది అని దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యుత్తు ప్రజలను ఐక్యం చేసి పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ పెద్ద ఎత్తున చలో అసెంబ్లీకి తరలి వెళ్లిన ప్రజలపై ఆరోజు టిడిపి ప్రభుత్వం బషీర్ బాగ్ చౌరస్తాలో ఆందోళన కారులపై నాటి చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం పాలనలో కాల్పులు జరగడంతో అక్కడికక్కడే ముగ్గురు మరణించడం జరిగిందన్నారు. తుపాకి తూటాలకు లాటి చార్జీలకు గాయపడిన ఆనాటి రజక వత్తిదారు రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి రామకష్ణ హాస్పిటల్లో చేరి పది రోజుల తర్వాత తన తుది శ్వాస విడ్చారు అన్నారు.విద్యుత్ చార్జీలు తగ్గించాలని జరిగిన పోరాటంలో నరాంతక చంద్రబాబు ప్రభుత్వా%శీ% కాల్చి చంపింది అన్నారు నాటి నుండి నేటి వరకు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు సాహసం చేయలేదు కానీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ప్రవేటు బిల్లు పెట్టి విద్యుత్ చార్జీలను డిస్కౌంట్ ప్రైవేటు పరం చేయడం కోసం కషి చేస్తుందని దీనికి వ్యతిరేకంగా బషీర్బాగ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు ఐక్యమై బిజెపి చేస్తున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పొట్లపల్లి రాజ్ చిట్యాల మహేష్ సవిత సంపత్ రోజా జోంతి కోమల్ స్వప్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్



పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నేతలు ప్రజాప్రతినిధులు భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభకు మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బొకేలు నందించి శాలువతో గజమాలతో ఘనంగా సత్కరించారు. భారీ కేకును ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కట్ చేసి ప్రజా ప్రతినిధులకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మీ అభిమానానికి నేను రుణపడిఉంటానని మీ అందరికీ అందుబాటులో ఉండి సాహసహకారులు అందించి మీరు రుణం తీర్చుకుంటానన్నారు. అందరూ విందు ఆరగించిన తర్వాతనే వెళ్లాలని జన్మదిన వేడుకలకు హాజరైన అందరిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో దుంపలపల్లి బుచ్చిరెడ్డి,ఎన్కతాళ్ళ రవీందర్,వంగాల భగవాన్ రెడ్డి,ఎంపీపీ మార్క సుమలత రజనీకర్,జడ్పీటీసీ కక్కర్ల రాధికార రాజు, ఏఎంసి చైర్మన్ బొల్ల బోయిన రాధారవి యాదవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,కేశవరెడ్డి సర్పంచ్లు సావురే కమల రాజేశ్వర్,బలరాం,బోళ్ల నరేష్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వర్షం వరుణ్ గాంధీ, మండల నాయకులు చిలువేరు రఘుపతి, ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి,అర్షం మధుకర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామెర మండలంలో...

దామెర : మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో మండల బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్‌కట్ చేశారు. జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, జెడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, ఎంపీటీసీ గండు రామకష్ణ ,ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పని చేసే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుంది

నవతెలంగాణ-ఆత్మకూర్



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేదికాంగ్రెస్ పార్టీ యేని పార్టీ కోసం పని చేసే వారికి బంగారు భవిష్యత్తు ఉం టుందని విశ్రాంతి ఐపిఎస్ అధికా రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు లు కేఆర్ నాగరాజుఅన్నారు. శుక్రవారం హనుమకొండ లోని ఆయన నివాసంలో ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు, సీనియర్ అడ్వకేట్ విష్ణువర్ధన్‌తో మర్యాదపూర్వకంగా కలిసి భోకేనందించి శుభాకాంక్షలు తెలిపారు. జరుగుతున్న పలు అంశాలపై సర్పంచ్ పర్వతగిరి రాజు చర్చించారు. నీకు నేను అండగా ఉంటానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని విశ్రాంతి ఐపిఎస్ అధికారి నాగరాజు భరోసా ఇచ్చారు.

బీజేపీ ఆధ్వర్యంలో నా మట్టి -నా దేశం

నవతెలంగాణ-డెస్క్

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం దేశం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థం కోసం ఢిల్లీలో నిర్మిస్తున్న అమత వాటిక నిర్మాణం కోసం నా మట్టి...నా దేశం చేపట్టడం కొరకు శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నామట్టి నా దేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈనెల 15వరకు పట్టణంలోని దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతిఅమరుని కోసం ఇంటింటామట్టిని సేకరించి ఢిల్లీలోని అమృత వాటికకు చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి జయంతి లాల్, నిరంజన్, మేఘనాథ్, గురు ప్రసాద్,రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-కాజీపేట



ఫార్మసీ రంగంలో విద్యార్థులకు విస్తతంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలంగాణ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రొడక్షన్ సీనియర్ మేనేజర్ రాకేష్‌కుమార్ అన్నారు. కాజీపేట సోమిడి శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను తెలంగాణ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించగా కళాశాల చైర్మన్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ రాకేష్‌రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.బాబురావు ప్రారంభించారు. ఉద్యోగ మేళాలో వివిధ కళాశాలల నుంచి సుమారు రెండు వందల మందికి పైగా బి.ఫార్మసీ, బిఎస్సి విద్యార్థులు పాల్గొని జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ గా ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రొడక్షన్ సీనియర్ మేనేజర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసీరంగంలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు విస్తతంగా ఉన్నాయని, విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. అనంతరం కంపెనీ ప్రతినిధి సిహెచ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కంపెనీలో తయారయ్యే ఔషధాల పై క్షుణ్ణంగా వివరించడం జరిగింది.కళాశాల చైర్మన్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ రాకేష్ రెడ్డి లు మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్మెంట్లో భాగంగా నిర్వహించిన ఉద్యోగమేళలో ఫార్మసీ రంగానికి చెందిన 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందారని, సుమారు 20మంది విద్యార్థులకు ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ గా ఆఫర్ లెటర్ అందించి 10 రోజులలో ఉద్యోగంలో చేరాలని తెలపడం జరిగింది.ముమ్ముందు మరికొన్ని ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ ని ఆహ్వానించి మరిన్ని జాబ్ మేళా లు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బందం కంపెనీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ బిజినెస్ పార్టనర్ వెంకట్ రెడ్డి,కట్క్యూరి నవీన్ కుమార్, టాలెంట్ అక్విషన్ అండ్ ప్రొడక్షన్ కిరణ్, హెచ్ఆర్ డాక్యుమెంటేషన్ లీడ్ అది రెడ్డి, కళాశాల ప్లేసెమెంట్ సెల్ ఇంచార్జి డాక్టర్. టి. శ్రీకాంత్, డాక్టర్ మహమ్మద్ రవూఫ్, అధ్యాపకులు డాక్టర్ పావని, డాక్టర్ భార్గవి లతా, డాక్టర్ సుష్మిత, సునీల్, అనిల్ కుమార్, రవళి, పల్లవి, శ్వేత, అర్చన, శశాంక, రచన తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ

నవతెలంగాణ- హన్మకొండ



ఈనెల 19న సాయంత్రం 5 గంటలకు ఖిలా వరంగల్ (పడమర కోట) చమన్‌సెంటర్‌లో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభ ఏర్పాటు చేశా మని గద్దర్ మిత్రులు అభిమానులు తెలిపారు. శుక్రవారం వారు వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత విప్లవ సాంస్కతిక ఉద్యమ సేనాని నక్సల్ బరి వసంత మేఘ గర్జనకు పూసిన ఎర్ర మందారం, ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆగస్టు 6న నిమ్స్ హాస్పిటల్లో తుది శ్వాస విడిచారని గద్దర్ మరణం విప్లవ శక్తులకు పీడత ప్రజలకు ప్రజాస్వామ్య శక్తులకు తీరని బాధను మిగిల్చిందని గద్దర్‌కు వరంగల్ ముద్దుబిడ్డలుగా ఘనంగా నివాళులర్పించాలని గద్దర్ మిత్రులు అభిమానులు కోరారు. గద్దర్ రంగారెడ్డి జిల్లా తూప్రాన్ మండలం వెంకటాపురం గ్రామంలో పేద కుటుంబంలో జన్మించాడని గద్దర్ విప్లవ సంస్కతిక ఉద్యమానికి నాయకత్వం వహించడమే ప్రధానంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గద్దర్ తన పాట ఆటతో ప్రభావితమైన లక్షలాది మంది ప్రజలు ప్రజా పోరాటాలలో మమేకమయ్యారని శత్రువు సైతం గద్దర్ పాటకు సలాం చేయాల్సిందేనని కష్టజీవుల పక్షాన పీడిత ప్రజల పక్షాన నిరంతరం శ్వాస ఆగే వరకు ఆయన గొంతు పాటగా మోగిందని అన్నారు. ఈ సభకు సభాధ్యక్షులుగా మైదం శ్యాంసుందర్ వ్యవహరిస్తారని వక్తలుగా ప్రొఫెసర్ హరి గోపాల్ ,ఖాసీం, వెన్నెల, పాశం యాదగిరి, వెంగల్ రెడ్డి, సామాజిక ఉద్యమకారులు గాజర్ల అశోక్, ఓయూ జాక్ మాజీ చైర్మన్ విజయ్ రచయిత గాయకులు యస్ పాల్, సుద్దాల నాగరాజు ,ఐత అనిల్ తదితరులు హాజరవుతారని మాదిగ, సింధు, గొల్ల, బైండ్ల గంగిరెద్దుల కోలాటాలతో కళాకారులచే ప్రదర్శనలు ఆటపాటలు ఉంటాయని వరంగల్ ప్రజలు వేలాదిగా హాజరై గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోషకాహారంపై అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బంజర గ్రామంలో అంగన్వాడీ టీచర్ వినోద సెంటర్లో పౌష్టికాహారం పోషకాహారాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూపర్వైజర్ ఉషారాణి తెలిపారు మండలంలోని బంజర గ్రామంలో మిల్లెట్ ఎగ్జిబిషన్ అన్న ప్రసన్న కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా బంజర అంగన్వాడికేంద్రం నందు తల్లులకు పోషకాహారం పై మరియు తల్లిపాలపై అవగాహన నిర్వహించామని అన్నారు బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని ఆహారంలో అన్ని పోషకాలు ఇమిడి ఉండేలా పిల్లలకు తినిపించాలని చెప్పనైనది పిల్లలకు ఎంత పరిమాణం తినిపించాలి ఎన్నిసార్లు తినిపించాలి ఏమి తినిపించాలి అన్న విషయాలన్నీ తల్లుల లకు వివరంగా సమాచారాన్ని తెలిపినట్లు చెప్పారు అంగన్వాడీ కేంద్రంలో అందించే ఒక్క పూట సంపూర్ణ పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని బాలింతలకు గర్భిణీలకు తెలిపారు సమావేశం అనంతరం పోషకాహార వారోత్సవాల సందర్భంగా బిడ్డకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించ మన్నారు ఈ కార్యక్రమానికి గర్భిణీలు బాలింతలు మరియు పిల్లల తల్లితండ్రులు అంగన్వాడీ టీచర్స్ జి.వినోద, జి.మహిమ మ్మ, జి.అరుణ, ఎం. వరాలమ్మ ఆయా గ్రామాల అంగన్వాడీటీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి

శుక్రవారం మీట్యా తండా గ్రామ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు వర్షాకాలంలో వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వ్యక్తులకు ఇంటి ఆవరణలో ఎలాంటి నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించాలి. అని అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో గుగులోత్ రవినాయక్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గ్రామ సర్పంచ్ బానోత్ నరేష్, రమేష్ ,డాక్టర్ సంధ్య రాణి ఎంఎల్హెచ్పీ, ఎఎన్ఎం రోజ అలివేలు, గ్రామ కార్యదర్శి లలితా , ఆశా వర్కర్లు అరుణ తదితరులు పాల్గొన్నారు

పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సింహులపేట

గత ఎనిమిది రోజులుగా జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ రెగ్యులరైజేషన్ కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి నిరసనలు మరియు ధర్నాకి పి ఆర్ టి యు,నర్సింహులపేట మండల శాఖ తరపున శుక్రవారం సంఘీభావం తెలపడమే కాకుండా హార్దికంగా మరియు ఆర్థికంగా సపోర్ట్ ఇవ్వడానికి ముందుకు వచ్చి 21, 500 లను మహబూబాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ టి యు మండల శాఖ కు, అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి కొండా సంజీవ పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు మరియు కతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారన్నారు.

అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ ఐసిడిఎస్ ఆఫీసులో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ తొర్రూర్ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కు సెప్టెంబర్ 11వ తేదీ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు పసుల స్వరూప, లక్ష్మీ నరసమ్మ శైలజ, సుకన్య మంజుల రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఖాళీ కుర్చీకి నేతల వినతి పత్రం

నవతెలంగాణ-ఐనవోలు

మండల పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయానికి శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, నాయకులు మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమకొండలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించాలనుకున్నారు. వారు అక్కడికి వెళ్లగా నాయకులకు ఎంపీడిఓ కాలికి కుర్చీ దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి విధులకు డుమ్మా కొట్టి కార్యాలయానికి రాకుండా ఏం చేస్తున్నారని, ఈ విషయమై గతంలో కూడా ఎంపీడీవో పై ఉన్నతాధికారులకు చర్యలు తీసుకోవాలని అనేకమార్లు లిఖితపూర్వకంగా, పత్రికా ముఖంగా ఫిర్యాదు చేసినప్పటికీ పెడచెవిన పెట్టిన ఉన్నాతాధికారులు. ఉన్నతాధికారుల భయం భక్తి లేకుండా ప్రవర్తిస్తున్న ఎంపీడీవో కి చట్టంపై గౌరవం లేదా లేక రాజ్యాంగం ప్రత్యేకమైన హక్కులు ఏమైనా కల్పించిందా? లేక అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయా.అని వారు ప్రశ్నించారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసి, పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని దేవస్థానంలోని సత్రంలో ఏర్పాటుచేసిన ఉన్నతాధికారులు,మరి ఎంపీడీవో కార్యాలయాన్ని ఖాళీగా ఉన్నా దేవస్థానం సత్రంలో ఏర్పాటు చేయడానికి సమయం దొరకడం లేదా లేక మండల పేద నిరుపేద మధ్యతరగతి ప్రజలు ఏం చేస్తారులే అనే చులకన భావంతో ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారా అని వారు వాపోయారు.ధికారులు దేవస్థానం సమీపాన ఖాళీగా ఉన్న సత్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించి పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పారదర్శక పాలన అందించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మండల నాయకులు తాళ్లపల్లి వెంకటరమణ గౌడ్, ఐనవోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బర్గెల భాస్కర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు పై యువతకు అవగాహన

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువతకు ఓటు హక్కు ఏ విధంగా నమోదు చేసుకోవాలని అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తాసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రామ్మూర్తి అధ్యక్షతన కాలేజి నోడల్ ఆఫీసర్ దేశెట్టి యాకన్న , తో కలిసి శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కోడి చింతల రాజు మాట్లాడుతూ ఆ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులకు ఓటరు నమోదు చేసుకోవాలంటే. అక్టోబర్ ఒకటో తారీకు 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు తప్పక ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అన్నారు ఓటు హక్కు వినియోగించుకొని ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఏఎస్ఓ ప్రసన్న కళాశాల అధ్యాపకులు కందికొండ బాబు, పెద్దూరి వెంకటేశ్వర్లు ఎన్ ఎస్ ఎస్ పి ఓ శ్రీనివాస్, సుధాకర్, సతీష్ అనిల్ కుమార్, మహేందర్, ప్రదీప్ కుమార్, సైదా తదిత పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ.. ఆర్థికసాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కుమ్మరి కుంట్ల శంకర్ దేశెట్టి వెంకటయ్య హనుమాన్ నగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ధాన్య తండాలో భూక్యా మాంత్య కుటుంబాలను సందర్శించి ఓదార్చి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు మతి ఈ ప్రాంతాలకు అని అన్నారు వీరు మతి చెందడం బాధాకరమని తెలిపారు మతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని అన్నారు మతి చెందిన కుటుంబాలకు తన వంతు కషి చేస్తానని తెలిపారు రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయక్ బండారు మల్లయ్య దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రాము పోలీస్ శ్రీను పులి వెంకన్న నరేందర్ సుజిత్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ ఎఫెక్ట్'

పెద్ద కిష్టాపురంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-గార్ల: విష జ్వరాలతో విల విలాడుతున్న పెద్ద కిష్టాపురం అనే శీర్షికతో శుక్రవారం నవతెలంగాణ పత్రిక లో ప్రచురితమైన కథనం పై ముల్కనూరు పిహెచ్ సి వైద్య అధికారులు స్పందించి పెద్ద కిష్టాపురం పంచాయతీ లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.పంచాయతీలోని పెద్ద కిష్టాపురం, చంద్రగిరి గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 58 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఏడుగురు జ్వర పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించారు. ఈ వైద్య శిబిరం లో సర్పంచ్ గంగావత్ కుంతీ, వైద్య అధికారి అవినాష్ లు మాట్లాడుతూ వర్షా కాలం నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి వేడిగా ఉన్న ఆహర పదార్థాలు తినాలని, కాచీ చల్లార్చిన వడబోసిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరిగి నిల్వ చేసిన నీటిని తొలగించి శానిటేషన్ చేపట్టారు.ఈ వైద్య శిబిరం లో జిల్లా మలేరియా వైద్య అధికారి సుధీర్ రెడ్డి,వేణు మాధవ్, వైద్య సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ యూనియన్ అధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-గార్ల

అంగన్వాడీ ల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టనున్నట్లు అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు తాళ్లూరి పద్మ తెలిపారు.అంగన్వాడీ వర్కర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీసుల కు ముందస్తుగా సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ లకు సియం కేసీఆర్ ఇచ్చిన హమీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో యూనియన్ నాయకులు కె.వసంత,వి.సుజాత, బి.కష్ణ కుమారి తదితరులు ఉన్నారు.ఌ-

బదిలీపై వెళ్తిన వైద్య అధికారులకు ఘన సన్మానం

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ హాస్పిటల్ లలో ఉద్యోగ భాధ్యత లను సక్రమంగా నిర్వహించి ప్రజలు, రోగుల మన్ననలు పొందిన వైద్యులను రోగులు ఎప్పటికీ గుర్తు ఉంచు కుంటారని జిల్లా వైద్య అధికారులు అంబరీష్, వెంకట్రాములు లు అన్నారు.స్థానిక సివిల్ హాస్పిటల్ లో విధులు నిర్వహించి ఇటీవల బదిలీ పై వెళ్లిన సూపర్ డెంట్ టి.రాజేష్, వైద్యులు నాగేశ్వరరావు, వీనిల్ రెడ్డి, సూర్యకుమారి లకు స్థానిక వర్తక సంఘం భవనంలో శుక్రవారం వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ డెంట్ రమేష్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువగా అందించేందుకు తమ వంతు కషి చేశారని చెప్పారు. అనంతరం బదిలీ పై వెళ్తున్న వైద్యులకు పూల మాలలు అందించి శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో వైద్య అధికారులు, సిబ్బంది చంద్రశేఖర్, హన్మంతరావు, సత్యనారాయణ, జ్యోతి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే బిజెపి లక్ష్యం

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-గూడూరు



ప్రజా సంక్షేమమే బిజెపి లక్ష్యమని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్ర మండలంలో ఐదవరోజు కొనసాగింది మండలంలోని సీతానగరం వివిధ తండా లలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ గారి పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర కు ప్రతి తండాల్లో,గ్రామంలో పాదయాత్ర కు కార్యకర్తలు,ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసుకొని,కేంద్ర ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలు వివరించారు అనంతరం హుస్సేన్ నాయక్ గారు మాట్లాడుతూ గ్రామాలు అభివద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 14, 15 ఫైనాన్స్ నిధుల కింది నేరుగా గ్రామ పంచాయితీ నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు తండాల్లో గిరిజనులు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కెసిఆర్ గిరిజనులను ఓటు బ్యాంకు గా ఉపయోగించుకొని వదిలేస్తున్నాడని ఆరోపించారు ప్రజలు వర్షాకాలంలో ఇండ్లు లేక పూరి గుడిసెలలో, పరదా ఇండ్లలో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మన రాష్ట్రం వస్తే మన బ్రతుకులు మారుతాయని, కొలువులు మెండుగా ఉంటాయని విద్యార్థులు నమ్మించి అధికారంలోకి వచ్చిన భరోసా ప్రభుత్వం, తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ విద్యార్థులను పట్టించుకోకుండా పబ్బం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను పూర్తిగా గాలికి వదిలేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతీలాల్ ,చంద్ర శేకర్ రెడ్డి , వాడ్లకొండ యాకయ్య ,జాటోతు హంజ్యా ,జిల్లా ప్రధాన కార్యదర్శులు,మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న , వల్లబు వెంకన్న ,జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు మెరుగు మల్లయ్య ,శ్రీశైలం ,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు,రేవంత్ రెడ్డి గారు,సిద్దార్థ రెడ్డి ,సురేందర్ , మర్రిమిట్ల సర్పంచ్ సునీత భావు సింగ్ ,మౌల ,అనిల్ కుమార్ ,బాధవత్ శ్రీను ,శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

చెరువులో ఉచిత చేప పిల్లలు వదిలిన మత్స్యకారులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా కేసముద్రం మండలంలో ఉప్పరపల్లి గ్రామంలో సబ్బికుంట ,ఎర్ర కుంట లో లక్ష చేప పిల్లలు 100 శాతం రాయితీపై కౌంటింగ్ ప్రకారం బొచ్చే,రవ్వు, బంగారు తీగ మూడు రకాలు చేప పిల్లలు చెరువులలో పిల్లలను వదిలివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ ఇన్చార్జి సర్పంచ్ ఎలబోన సారయ్య, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు ఎలబోయిన భద్రయ్య ,కార్యదర్శి జనిగల అనిల్ కుమార్, డైరెక్టర్ చాగంటి రాములు, జనిగల చంద్రయ్య ,అరిగే విజేందర్ ,జనగాల రాజేందర్, కొప్పుర్ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల

ఆటో,ట్రాలీ, క్యాబ్ డ్రైవర్లు ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని గార్ల-బయ్యారం సిఐ బాబూరావు అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆటో,ట్రాలీ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పట్ల శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై బానోత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో సిఐ బాబూరావు మాట్లాడుతూ డ్రైవర్ లు ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని, ఆటో, ట్రాలీ, క్యాబ్ డ్రైవర్లు ప్రయాణికులతో సత్ ప్రవర్తనతో మెలగాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ వాడవద్దని, భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చ వద్దని సూచించారు.ఈ సదస్సులో పోలీస్ సిబ్బంది, ఆటో, ట్రాలీ, డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.

. దాడికి పాల్పడిన ఏబీవీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కురవి

సంగారెడ్డిలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) అధ్యక్ష ,కార్యదర్శులు మహేష్, సందీప్ లపై అర్ధరాత్రి దాడులకు పాల్పడిన ఏబీవీపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధసిరి జ్యోతి బసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు దాడులకు నిరసనగా మండల కేంద్రంలోని అలయ సెంటర్లో ఏబీవీపీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలం అధ్యక్షులు కొలిపాక వీరేందర్,నాయకులు తరుణ్,నవీన్, మురళి, వాసు, గని,గణేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని తండాలో రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ మహబూబాద్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు శ్రీ రాజ్యా తండా సర్పంచ్ రాధిక రమేష్ తెలిపారు. శ్రీరాజా తండా నుండి చెరువు ముందు తండా వరకు ఒక కోటి 80 లక్షలతో బీటీ రోడ్డు పనులకు మంజూరు ఇప్పించినందుకు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.